PRAJASAKTI Regd.No. 15795/68
సిటీ
ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu
సంపుటి : 42 సంచిక : 106 | విజయవాడ, గురువారం 17 నవంబర్ 2022 | 6 + 8 పేజీలు వెల : 5.50
Vol No | Vijayawada, Thursday 17 November 2022 | Rs

బలవంతపు చందా!

- 'రైతు భరోసా' మాస పత్రిక కొనాలని హుకుం
- ఒకేసారి సంవత్సరానికి రూ.300
- లబ్ధిదారులు తప్పనిసరి

● లోపలి పేజీలో.. ●

మిస్ యు తాతా



'ఇకపై వారాంతపు భోజనాలు ఇంతకు ముందులా ఉండవు. మీరు నాకెన్నో విలువైన విషయాలు నేర్పించారు. నన్నెప్పుడూ నవ్వించేవారు. ఇప్పటినుంచి అవన్నీ మీ జ్ఞాపకాలుగా నాకు గుర్తుండిపోతాయి. తాత గారు మీరు నా హీరో. ఏదో ఒక రోజు మీరు గర్వపడే స్థాయికి నేను చేరుకుంటాను. మిమ్మల్ని బాగా మిస్ అవుతున్నా..' అంటూ మహేష్‌బాబు కుమార్తె సితార తాతయ్య కృష్ణతో గడిపిన జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టు చేసింది. చాలా స్వల్ప వ్యవధిలోనే తాతయ్య, నాయనమ్మ ఇందిరలు మరణించడం తట్టుకోలేని సితార ఎంతో భావోద్వేగంతో చేసిన ఈ పోస్టు బాగా వైరల్ అవుతోంది. 'బి స్ట్రాంగ్ సీతూ పాప' అంటూ పలువురు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

నటశేఖరా ఇక సెలవు..!

- అశేష అభిమానుల కన్నీటి వీడ్కోలు
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అశేష అభిమానం కదిలివచ్చింది. తమ అభిమాన నటుడి కడసారి చూపుకోసం భాగ్యనగరాన్ని ముంచెత్తింది. గుండెలను చెరువు చేసుకుంటూ అంతిమవీడ్కోలు పలికింది. నటశేఖరా ... ఇక సెలవంటూ కన్నీటి సముద్రమైంది. సూపర్ స్టార్ కృష్ణ అంతిమసంస్కారాల సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో కనిపించిన దృశ్యాలివి! అభిమానుల, కుటుంబసభ్యుల వేదనల మధ్యే రాష్ట్ర ప్రభుత్వం అధికార లాంఛనాలతో తుది గౌరవ వందనం సమర్పించింది. ఆయన కుమారుడు మహేష్‌బాబు అంతిమ క్రియలు నిర్వహించారు. అంతకుముందు మంగళవారం అర్ధరాత్రి నుండే తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు పద్మాలయ స్టూడియోస్ వద్దకు చేరకున్నారు. కుటుంబ సభ్యులు భౌతికకాయాన్ని అక్కడకు తీసుకువచ్చే సమయానికే ఆ ప్రాంతం అభిమానులతో కిక్కిరిసిపోయింది. మధ్యాహ్నం 12.30 గంటల వరకు అభిమానుల దర్శనార్థం భౌతికకాయాన్ని ఉంచుతామని ముందుగానే ప్రకటించినప్పటికీ, ఆ సమయానికి కూడా అంతిమ నివాళులర్పించడానికి వేలాది మంది బారులు తీరి ఉన్నారు. పలువురు అభిమానులు కుటుంబసభ్యులతో సహా తరలివచ్చారు. మరోవైపు విఐపిల రాక కూడా కొనసాగింది. ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ తమిళిసై, ఎపి మంత్రి రోజా, నటులు బాలకృష్ణతో పాటు పలువురు సినీ రాజకీయ రంగ ప్రముఖులు కృష్ణకు నివాళులర్పించారు. విఐపిలు వచ్చినప్పుడల్లా అభిమానులను నిలిపివేశారు. దీంతో ఒక దశలో క్యూ లైన్లలో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఒకటి, రెండు సార్లు పోలీసులు కూడా జోక్యం చేసుకోవాల్సివచ్చింది. అంతిమ నివాళులర్పించే అవకాశం కొందరికి లభించింది. ఏ అభిమాని కూడా ఖాళీ కడుపుతో వెళ్ళకూడదని మహేష్‌బాబు అందరికీ పద్మాలయ స్టూడియోస్‌లో భోజనాలు ఏర్పాటు చేశారు.

కిక్కిరిసిన అంతిమయాత్ర..

పద్మాలయ స్టూడియో నుండి అంత్యక్రియలు నిర్వహించిన మహాప్రస్థానం వరకు రోడ్లన్నీ అభిమానులతో కిక్కిరిసిపోయాయి. సరిగ్గా మధ్యాహ్నం 12.30 గంటలకు మిగతా 5లో

జి20 సారథి భారత్

- ఇండోనేషియా నుంచి అధ్యక్ష బాధ్యతల స్వీకరణ
- అందరినీ కలుపుకొని పోయే కార్యాచరణ : మోడీ

విడొడొ నుంచి బాధ్యతలు స్వీకరించిన మోడీ

బాలి : రాబోయే సంవత్సరానికి జి-20 అధ్యక్ష బాధ్యతలను భారతదేశం స్వీకరించింది. ఇండోనేషియా అధ్యక్షుడు జోకో విడొడొ ఈ బాధ్యతలను ప్రధాని నరేంద్రమోడీకి అప్పగించారు. గత రెండు రోజులుగా ఇక్కడ జరుగుతున్న జి-20 సదస్సు సంయుక్త డిక్లరేషన్‌ను ఖరారుచేసిన అనంతరం బుధవారం బాధ్యతల అప్పగింత జరిగింది. 'ప్రతి ఒక్క దేశం కృషితో అంతర్జాతీయ సంక్షేమానికి ఒక ఉత్ప్రేరకంగా జి-20 సదస్సును రూపొందించాలి." అని మోడీ అన్నారు. జి-20కి భారత్ అధ్యక్షత వహించే పదవీకాలంలో అందరినీ కలుపుకుని పోయేలా, బృహత్తరంగా, నిర్ణయాత్మకంగా, కార్యాచరణతో కూడి వుంటుందని మోడీ ప్రకటించారు. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలతో, ఆర్థిక మాంద్యంతో, పెరుగుతున్న ఆహార, ఇంధన ధరలతో ప్రపంచదేశాలు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ బాధ్యతలను చేపట్టామని మోడీ పేర్కొన్నారు. ఈ బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడికి గర్వకారణమని, వివిధ నగరాలు, రాష్ట్రాల్లో జి-20 సమావేశాలను నిర్వహిస్తామని తెలిపారు. భారతదేశం యొక్క అద్భుతమైన వైవిధ్యం, సాంప్రదాయాలు, సాంస్కృతిక సుసంపన్నతలను అతిథులకు అనుభవంలోకి తెస్తామన్నారు. ప్రజాస్వామ్యానికి మాతృక వంటి భారతదేశంలో విశిష్టంగా జరిగే ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని ఆకాంక్షించారు. నూతన ఆలోచనలతో, సమిష్టి కార్యాచరణను మరింత వేగవంతం చేసేందుకు జి-20 కృషి చేస్తుందని తెలిపారు. వచ్చే ఏడాది భారత్‌లో జరగబోయే జి-20 సదస్సుకు అనుసరించబోయే థీమ్‌లో 'అభివృద్ధి కోసం డేటా' అన్న సిద్ధాంతం అంతర్భాగంగా వుంటుందని మోడీ చెప్పారు. బాలి సదస్సు సందర్భంగా డిజిటల్ పరివర్తనపై వర్కింగ్ సెషన్‌లో ప్రధాని మోడీ, ఇండోనేషియా అధ్యక్షుడు జోకో, ఇతర ప్రపంచ నేతలు పాల్గొన్నారు. "మన శకంలో డిజిటల్ పరివర్తన అనేది అత్యంత గణనీయమైన మార్పు. డిజిటల్ సాంకేతికతలను సక్రమంగా ఉపయోగించుకుంటే రాబోయే దశాబ్దాల కాలంలో పలు రెట్ల శక్తిగా మారగలదు." అని మోడీ వ్యాఖ్యానించారు. వాతావరణ మార్పులపై పోరాడడంలో కూడా డిజిటల్ పరిష్కారమనేది మిగతా 5లో

కూల్చిన ఇళ్లను పరిశీలిస్తున్న శ్రీనివాసరావు, నాయకులు

వందేళ్ల నాటి

ఇళ్లు కూల్చివేత

కడప మాసాపేటలో 129 నేలమట్టం

ప్రజాశక్తి - కడప ప్రతినిధి/అర్బన్

వందేళ్ల కిందట పారిశుధ్య కార్మికులు నిర్మించుకున్న ఇళ్లను కడప కార్పొరేషన్ అధికారులు బుధవారం కూల్చివేశారు. బాధితులకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా 129 ఇళ్లను నేలమట్టం చేశారు. ప్రత్యామ్నాయం చూపకుండా ఉన్నఫళంగా ఇళ్లను కూల్చివేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. ఇంటిలోని సామాను కూడా తెచ్చుకునే సమయం ఇవ్వకపోవడంతో వారంతా రోడ్డునపడ్డారు. పన్నులు, విద్యుత్తు మీటర్లు, నీటి పన్ను కడుతూ ఉన్నా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కార్పొరేషన్ స్థలం అంటూ ఉన్నఫలంగా కూల్చివేశారని బాధితులు వాపోతున్నారు. ఇది అన్యాయమని అధికారులను అడిగితే కార్పొరేషన్ స్థలంలో ఉన్నారంటూ బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మగదిక్కు లేని తమ ఇంటిని కూల్చివేశారని, సామాన్లు తీసుకుపోవాలంటే ఎలా అని 70 సంవత్సరాల ఓ వృద్ధురాలు బోరున విలపిస్తున్న దృశ్యం పలువురిని కలిచివేస్తుంది.ఆక్రమణ స్థలాల్లో నిర్మించుకున్న ఇళ్లకు నోటీసులు ఇచ్చి కూల్చేస్తున్నామని డిప్యూటీ చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ నాగేంద్ర తెలిపారు. పట్టాలు ఉన్న వారి ఇళ్లకు మాత్రం పరిహారం చెల్లిస్తామన్నారు. కడప కార్పొరేషన్‌లోని వైజంక్షన్, మాసాపేట, కృష్ణా సర్కిల్, అన్నమయ్య సర్కిల్ ప్రాంతాల్లోని పేదల ఇళ్ల కూల్చివేతకు కార్పొరేషన్ అధికారులు రంగం సిద్ధం చేశారు.

48 గంటల్లో న్యాయం చేయకపోతే పోరాటం :వి. శ్రీనివాసరావు

రెక్కల కష్టంతో పారిశుధ్య కార్మికులు మాసాపేటలో నిర్మించుకున్న ఇళ్లను కూల్చివేయడం దుర్మార్గమని, ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. ఇళ్ల కూల్చివేత ప్రాంతంలో ఆయన పర్యటించిన సందర్భంగా పారిశుధ్య కార్మికులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికుల ఇళ్లకు పట్టాలు ఇస్తామని 2004-05 సంవత్సరంలో ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారని..ఆ హామీ నేటికీ నెరవేరలేదన్నారు. సిఎం జగన్‌కు తెలియకుండా దళితుల ఇళ్లు కూల్చివేస్తూ ఉంటే ఆపమని చెప్పాలని, తెలిసి చేస్తూ ఉంటే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. కరోనా సమయంలో పారిశుధ్య కార్మికులపై పూలు చల్లిన ప్రభుత్వం, ఇప్పుడు నిలువు నీడ లేకుండా చేస్తుందని విమర్శించారు. ఇకనైనా బుల్డోజర్ రాజకీయాలను ఆపాలని కోరారు. 48 గంటల సమయం ఇస్తున్నామని, న్యాయం చేయాలని పక్షంలో ఇక్కడే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ క్లబ్స్

- పర్యవేక్షణకు జిల్లాలకు నోడల్ అధికారులు

● లోపలి పేజీలో.. ●

కథువా హత్యాచార నిందితుడిని బాల నేరస్తుడిగా పరిగణించొద్దు : సుప్రీం

● లోపలి పేజీలో.. ●

ఎయిర్‌ఫోర్స్ మాజీ మహిళా అధికారులకు పూర్తి పెన్షను

- ఢిల్లీ హైకోర్టులో చారిత్రాత్మక విజయం

● లోపలి పేజీలో.. ●

కోడుమూరు బహిరంగసభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

ముఖ్యమంత్రిగా మళ్లీ ఆశీర్వదించకపోతే ఇవే నా చివరి ఎన్నికలు

- కర్నూలు పర్యటనలో చంద్రబాబు

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

'అసెంబ్లీలో నన్నూ, చివరకు నా భార్యనూ అవమానించారు. అప్పటి నుంచి నేను అసెంబ్లీకి వెళ్లడం లేదు. వచ్చే ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా నన్ను ఆశీర్వదిస్తే మళ్లీ అసెంబ్లీకి వెళ్తాను. లేకుంటే ఇవే నా చివరి ఎన్నికలు' అని ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మూడ్రోజుల పర్యటన నిమిత్తం కర్నూలు జిల్లాకు బుధవారం ఆయన వచ్చారు. పత్తికొండలో బాదుడే బాదుడు కార్యక్రమంలోనూ, కోడుమూరు సెంటర్‌లో రోడ్ షోలోనూ చంద్రబాబు ప్రసంగించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మన రాష్ట్రంలోనే రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా ఉన్నాయని, దీనికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డే కారణమని విమర్శించారు. రోడ్లకుపడిన గుంతలను పూడ్చలేని ముఖ్యమంత్రి మూడు రాజధానులను కడతాడా? అంటూ ఎద్దేవా చేశారు. టిటిపి మళ్లీ అధికారంలోకి వస్తే పారిశ్రామిక విప్లవం తెస్తామన్నారు. చెత్తమీద పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్ అని విమర్శించారు. డోన్‌లో అప్పుల మంత్రి తమ కార్యకర్త కాంపౌండ్ వాల్ కూల్చాడని, తాను అనుకుంటే ఆ హరికథల మంత్రి ఏమవుతాడని ప్రశ్నించారు. తొలుత ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న చంద్రబాబునాయుడు విమానాశ్రయం బయట విద్యార్థులు, నిరుద్యోగులతో ముఖాముఖి నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఇబ్బందులను విద్యార్థులు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రాభివృద్ధి రివర్స్ గేరులో వెళ్తోందని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని హామీ ఇచ్చారు. మార్కాపురంలో నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి కోల్పోయిన పత్తి పంటను చంద్రబాబు పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయామని, ప్రజాప్రతినిధులు కూడా కంపెనీల వారితో కుమ్మక్కై తమను దగా చేశారని పత్తి రైతులు చంద్రబాబు ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ కోసం పది వేల ఎకరాలు ఇచ్చామని తెలిపారు. దీనిపై ఆయన స్పందిస్తూ కర్నూలు జిల్లాకు సీడ్ పార్క్ తెచ్చామని, సోలార్ పార్క్ తెస్తే కమీషన్ల కోసం జగన్ నిలిపివేశారని, అది సెట్ చేసుకుని మళ్లీ ప్రారంభించారని అన్నారు. ఈ పర్యటనలో కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ మంత్రులు అమరనాథ్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, కర్నూలు, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు సోమిసెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వైసిపి నిరసన

కర్నూలు జిల్లా పత్తికొండలో చంద్రబాబు వచ్చే కాన్వాయ్ రూట్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వికేంద్రీకరణకు, కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు చంద్రబాబు మద్దతు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పత్తికొండ, గుంతకల్లు రహదారిపై బైఠాయించారు. దీంతో, పోలీసులు వారిని అక్కడి నుంచి పంపేశారు.

మార్చిలో చలో అసెంబ్లీ

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గఫూర్

ప్రజాశక్తి - పాలకొల్లు (పశ్చిమగోదావరి)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తోన్న కార్మిక, కర్షక, ఉద్యోగుల వ్యతిరేక విధానాలకు నిరసనగా మార్చిలో చలో అసెంబ్లీ, ఏప్రిల్‌లో చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ.గఫూర్ తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో సిఐటియు జిల్లా మహాసభకు విచ్చేసిన ఆయన స్థానిక అంబేద్కర్ భవనంలో బుధవారం విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం అవలంభించిన కార్మిక వ్యతిరేక విధానాలనే ప్రస్తుత ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. కార్మికులకు 20 సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదన్నారు. ఆక్వా పరిశ్రమ వల్ల వ్యాపారులు, ఫ్యాక్టరీ యాజమాన్యం, ప్రభుత్వాలు లాభాలు ఆర్జిస్తోన్న కార్మికులు మాత్రం చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలపై జనవరి 2, 3, 4 తేదీల్లో భీమవరంలో జరగనున్న రాష్ట్ర మహాసభలో చర్చిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు జెఎన్‌వి.గోపాలన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్ రాయ్, జిల్లా కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్‌టిఐ చీఫ్ కమిషనర్‌గా ఆర్‌ఎం బాషా

- కమిషనర్‌గా శామ్యూల్ జొనాథన్

● లోపలి పేజీలో.. ●

పాదయాత్రలో 600 మందే

- హైకోర్టు పునరుద్ఘాటన

ప్రజాశక్తి, అమరావతి

అమరావతినే ఏకైక రాజధానిగా కొనసాగించాలని కోరుతూ అమరావతి నుంచి అరసవెల్లి వరకు రాజధాని రైతులు చేస్తున్న మహాపాద యాత్ర విషయంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను ద్విసభ్య ధర్మాసనం సమర్థించింది. పాదయాత్రలో 600 మందే ఉండాలని, సంఘీభావం పేరుతో ఇతరులు యాత్రలో పాల్గొనరాదని సెప్టెంబర్ 9న ఇచ్చిన సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవరించాలని అభ్యర్థిస్తూ రాజధాని రైతు పరిరక్షణ సమితి, అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్యలు వేసిన అప్పీల్ పిటిషన్లను డిస్మిస్ చేసింది. ఈ మేరకు వేసిన అనుబంధ పిటిషన్లను కూడా కొట్టేసింది. ఈ మేరకు చీఫ్ జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులుతో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. ప్రధాన అప్పీళ్లను కొట్టేసిన హైకోర్టు పూర్తి ఉత్తర్వులను తర్వాత జారీ చేస్తామని పేర్కొంది.

కళాకారుల కుటుంబాల్లో విషాదం

- ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన టాటా మ్యాజిక్ వ్యాన్
- నలుగురు కళాకారులు మృతి, తొమ్మిది మందికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి- గండేపల్లి(కాకినాడ జిల్లా)

దుబాకుల ప్రసాద్

పెనుమాక మంగమ్మ

గారపాటి మహేష్

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం మల్లేపల్లి వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని టాటా మ్యాజిక్ వాహనం ఢీకొట్టడంతో నలుగురు మృతి చెందారు. తొమ్మిదిమందికి తీవ్రగాయాలయ్యాయి. మృతులు, గాయపడిన వారు అందరూ కళాకారులే. పోలీసుల కథనం ప్రకారం... తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం, నల్లజర్ల, ఏలూరు జిల్లా ఉంగుటూరుకు చెందిన కాళికాదేవి వేషాలు వేసే కళాకారులు అనకాపల్లి జిల్లా కశింకోటలో జరిగే పరమటమ్మ దేవత ఉత్సవాల్లో పాల్గొనేందుకు టాటా మ్యాజిక్ వ్యాన్‌లో ఏలూరు జిల్లా తాడేపల్లిగూడెం నుంచి మంగళవారం రాత్రి బయలుదేరారు. వారి వాహనం గండేపల్లి మండలం మల్లేపల్లికి చేరుకునే సరికి ముందుగా వెళుతున్న లారీని తప్పించే క్రమంలో ఎడమవైపు నుంచి వెళ్లేందుకు ప్రయత్నించగా, రోడ్డు పక్కనే ఆగి ఉన్న లారీని వేగంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురానికి చెందిన దుబాకుల ప్రసాద్ (47) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం చివటం గ్రామానికి చెందిన గారపాటి మహేష్ (20), నల్లజర్ల మండలం నబాపేటకు చెందిన పెనుమాక మంగమ్మ (30), నల్లజర్లకు చెందిన వ్యాను డ్రైవర్, కళాకారుడు నల్లకాసుల వెంకట్రావు (30) రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. నల్లజర్లకు చెందిన బాజీన రాజు, చేబ్రోలు కైకారం గ్రామానికి చెందిన చింతకింద మహేష్, చిట్టినపాడుకు చెందిన పూర్ణనాగరాజు, దేవదాసు ఆశీర్వాదం, కుమారదేవం గ్రామానికి చెందిన చిడిపి నాగేంద్రబాబు, నర్సంపేటకు చెందిన గణిపాక హారతి, భీమడోలుకు చెందిన ఏసుపోగుల మణికంఠ తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదం నుంచి గొల్లపల్లి విష్ణు, ఎం.పండు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనా స్థలాన్ని పెద్దాపురం డిఎస్‌పి సుంకర మురళీమోహన్ తన సిబ్బందితో పరిశీలించారు. గండేపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

భారతీయులకు 3000 వీసాలు

- యుకె ప్రధాని సునాక్ ప్రకటన

లండన్ : భారత్‌కి చెందిన యువ నిపుణుల్లో మూడు వేల మందికి వీసాలు ఇవ్వడానికి బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ అంగీకరించారు. బ్రిటన్-భారత్ యువ వృత్తినిపుణుల పథకానికి ఆమోద ముద్ర లభించిందని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ కార్యాలయం బుధవారం వెల్లడించింది. 18 నుంచి 30 ఏళ్ల వయసు కలిగిన భారత వృత్తి నిపుణులు బ్రిటన్‌కు వచ్చి, రెండేళ్ల వరకు పనిచేసుకునేందుకు దీంతో అవకాశం కలుగుతుందని ప్రధాని కార్యాలయం ట్వీట్ చేసింది. ఇటువంటి పథకంతో లబ్ధి పొందుతున్న మొదటి వీసా జాతీయ దేశం భారతదేశమని బ్రిటన్ ప్రభుత్వం పేర్కొంది. గతేడాది కుదిరిన బ్రిటన్-భారత్ మైగ్రేషన్, మొబిలిటీ పార్టనర్‌షిప్‌ను ఈ చర్య మరింత బలోపేతం చేస్తుందని వ్యాఖ్యానించింది. బాలి సదస్సు సందర్భంగా ప్రధాని మోడీతో భేటీ అయిన కొద్ది గంటల వ్యవధిలోనే సునాక్ ఈ ప్రకటన చేయడం విశేషం. అంతకుముందు వాణిజ్యం, మొబిలిటీ, రక్షణ, భద్రత వంటి కీలక రంగాల్లో సహకారంపై మోడీ, సునాక్‌లు చర్చలు జరిపారు. భారత్, బ్రిటన్ సంబంధాలకు చాలా ప్రాధాన్యత ఇస్తామని సమావేశం అనంతరం మోడీ వ్యాఖ్యానించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ క్లబ్స్

- పర్యవేక్షణకు జిల్లాలకు నోడల్ అధికారులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి విద్యార్థుల వరకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించేందుకు క్లబ్‌లు ఏర్పాటు చేయాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో ఇవి ఉండాలని రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ (ఎస్‌సిఇఆర్‌టి) డైరెక్టర్ బి ప్రతాప్ రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థులు నిర్భయంగా ఇంగ్లీష్ మాట్లాడేలా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వీటిని నవంబర్ నుంచి మార్చి వరకు ఐదు నెలల పాటు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఉస్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ క్లబ్‌లు పర్యవేక్షించేందుకు 26 జిల్లాలకు జిల్లాకొక్క స్కూల్ అసిస్టెంట్‌ను నియమించారు. ఈ కార్యక్రమం అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించాలని ఆదేశించారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

టమోటా ధరపై జగన్ జవాబు చెప్పాలి : లోకేష్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రైతులు పండించే టమోటాకు ధర పడిపోవడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమాధానం చెప్పాలని టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిలదీశారు. 'అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి'లా టమోటా పరిస్థితి మారిందన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మార్కెట్‌లో కిలో రూ.20 పైనే టమోటా అమ్ముతున్నారని, కానీ రైతు దగ్గర కిలో రూ.1కే కొంటున్నారని వాపోయారు. మద్దతు ధర కల్పించి కొనుగోలు చేస్తాయని ముఖ్యమంత్రి చెప్పిన రైతు భరోసా కేంద్రాలు ఇప్పుడు ఏం చేస్తున్నాయని లోకేష్ ప్రశ్నించారు. రైతు రాజ్యమంటే 'విత్తనం నుంచి విక్రయం వరకూ అన్నదాతకు అన్యాయం చేయడమేనా?' అని ఆయన నిలదీశారు. పంట నిల్వ కోసం ఏర్పాటు చేస్తామన్న కోల్డ్ స్టోరేజీలు ఏవీ అని వరుస ప్రశ్నలు సంధించారు. టమోటా ఎక్కువగా పండే ప్రాంతాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా టమోటా పేస్ట్, సాస్, కెచప్ తయారీ అంటూ ఊదరగొట్టిన వైసిపి ప్రభుత్వం ఇప్పుడు మద్దతు ధర కూడా దక్కని టమోటా రైతులకు ఏం సమాధానం చెబుతుందని నిలదీశారు.

హైకోర్టులో ఉద్యోగం పేరుతో మహిళను మోసం చేసిన వ్యక్తుల అరెస్ట్

ప్రజాశక్తి - తుళ్లూరు (గుంటూరు జిల్లా)

హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామంటూ యువతిని మోసం చేసిన ఇద్దరు వ్యక్తులను గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. తుళ్లూరు సిఐ ఎం ఆనందరావు తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన అంజన అనే యువతి ఇటీవల హైకోర్టు అసిస్టెంట్ ఎగ్జామినర్ పోస్టుకు పరీక్షలు రాశారు. పరీక్షలో ఫెయిల్ అయ్యారు. ఆమె ఇంటికి సమీపంలో నివాసముంటున్న ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం బి చెర్లపాలెం గ్రామానికి చెందిన సాల్మన్ రాజు, ఆయన స్నేహితుడు దూదేకుల ఖాసీం వలీ ఆ యువతి ఉద్యోగానికి ఎంపిక అయినట్లు తప్పుడు పత్రాలతో అపాయింట్మెంట్ లెటర్ సృష్టించారు. దానిపై హైకోర్టు రిజిస్ట్రార్ సంతకాన్ని ఫోర్జరీ చేసి ఆ నకిలీ పత్రాలను ఇచ్చి, ఆమెను మోసం చేశారు. అంజన హైకోర్టుకు వెళ్లి నియామక పత్రాన్ని చూపగా మోసపోయినట్లు తెలుసుకుంది. అపాయింట్మెంట్ ఆర్డర్ నకిలీదని, ఉద్యోగం ఇప్పిస్తామని యువతిని మోసం చేశారని హైకోర్టు సెక్షన్ ఆఫీసర్ ఆర్ శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేసిన పోలీసులు సాల్మన్ రాజు, ఖాసీం వలీని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచగా రిమాండ్ విధించారని సిఐ తెలిపారు.

శరత్ చంద్రారెడ్డి భార్య సంస్థ వివరాలు కోరిన ఇడి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఢిల్లీ మద్యం కుంభకోణంలో ఇడి అరెస్టు చేసిన శరత్ చంద్రారెడ్డి భార్య కనికా టేక్రివాల్‌కు చెందిన 'జెట్ సెట్ గో' విమానయాన సంస్థ వివరాలను ఇడి కోరింది. ఈ మేరకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు లేఖ రాసింది. గత నెల 17న ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్‌కు ఇడి డిప్యూటీ డైరెక్టర్ రాబిన్ గుప్తా రాసిన లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శరత్ చంద్రారెడ్డి భార్య కనికా టేక్రివాల్ సిఇఒగా 'జెట్ సెట్ గో' విమానయాన సంస్థ ఏర్పాటైన నాటి నుంచి ఇప్పటివరకూ నడిపిన ప్రత్యేక విమాన సర్వీసుల రాకపోకలపై వివరాలు ఇవ్వాలని లేఖలో పేర్కొంది. ఢిల్లీ మద్యం కుంభకోణంలో చేతులు మారిన కోట్ల రూపాయల నగదు కనికా ఏర్పాటు చేసిన ప్రత్యేక విమానాల్లోనే తరలించినట్లు ఇడి అధికారులు అనుమానిస్తున్నారు.

బలవంతపు చందా!

- 'రైతు భరోసా' మాస పత్రిక కొనాలని హుకుం
- ఒకేసారి సంవత్సరానికి రూ.300
- లబ్ధిదారులు తప్పనిసరి

'రైతు భరోసా' నవంబరు సంచిక ముఖచిత్రం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రైతులకు సాగులో మెళకువలను, యాజమాన్య పద్ధతులను, సలహాలు, సూచనలను ఉచితంగా అందించడం వ్యవసాయశాఖ ప్రధాన విధి. కాగా సదరు విస్తరణ సేవలను మేగ్జయిన్ రూపంలో కొనుక్కొని చదువుకొని తెలుసుకోవాలంటోంది వ్యవసాయశాఖ. అంతేనా, ప్రభుత్వం నుంచి ఏడాదిలో మూడు కిస్తుల్లో రైతు భరోసా పేరిట అందించే నగదు సహాయం పొందుతున్న లబ్ధిదారులు విధిగా వ్యవసాయశాఖ ప్రతి నెలా ప్రచురించే 'డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా' మాస పత్రికకు రూ.25 వంతున చందా కట్టాలని బలవంతం చేస్తోంది. నెలకోసారి కాకుండా సంవత్సరం మొత్తానికీ ఒకేసారి రూ.300 తప్పనిసరిగా చెల్లించాలని హుకుం జారీ చేసింది.

రెండేళ్ల నుంచి..

వ్యవసాయశాఖ 'డాక్టర్ వైఎస్ఆర్ రైతు భరోసా' పేరిట వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రికను ప్రచురిస్తోంది. అందులో ముఖ్యమంత్రి వ్యవసాయ సంబంధిత కార్యక్రమాలు, అధికారిక సమీక్షలు, పంటల యాజమాన్య పద్ధతులపై రైతులకు నిపుణుల నుంచి సూచనలు, సమీకృత రైతు సమాచార కేంద్రం వివరాలు, మార్కెట్ ఇంటెలిజెన్స్ వివరాలను ప్రచురిస్తోంది. సంచికకు ప్రధాన సంపాదకులుగా వ్యవసాయశాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ హరి కిరణ్, సంపాదకులుగా ఆర్‌బికెల జాయింట్ డైరెక్టర్ వల్లూరి శ్రీధర్ వ్యవహరిస్తున్నారు. కోవిడ్ సమయంలో కేవలం డిజిటల్ ఎడిషన్‌కే పరిమితం కాగా ప్రస్తుతం ప్రింట్ ఎడిషన్ వస్తోంది. వ్యవసాయశాఖ కార్యాలయాలకు పంపుతున్నారు.

ఆర్‌బికె యూనిట్

సంచికల అమ్మకానికి వ్యవసాయశాఖ పక్కా ప్రణాళిక రచించింది. గ్రామాల్లోని రైతు భరోసా కేంద్రం (ఆర్‌బికె) యూనిట్‌గా టార్గెట్‌లు నిర్ణయించింది. తొలిదశలో ఒక్కో ఆర్‌బికె తరపున కనీసం 15 సంచికలు చేర్పించాలని ఆదేశించింది. ఆర్‌బికె ఇన్‌ఛార్జి రైతుల నుంచి సంవత్సర చందా రూ.300 వసూలు చేసి గుంటూరులోగల పత్రిక హెడ్ ఆఫీస్‌కు పంపాలి. ఒక్కో ఆర్‌బికె పరిధిలో రైతు భరోసా నగదు సహాయం పొందే రైతులు కనీసం వెయ్యి మంది వరకు ఉంటారు, వారిలో 15 మందిని సంచిక చందా దారులుగా చేర్పించాలి. ప్రతి నెలా ఆర్‌బికెలకు సంచికలు పంపుతారు. ఆర్‌బికె ఇన్‌ఛార్జి చందా దారులకు పంపిణీ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా అర్బన్, రూరల్ కలుపుకొని 10,778 ఆర్‌బికెలు ఉన్నాయి. తొలి దశలో ఒక్కో ఆర్‌బికె నుంచి 15 మంది రైతులను సంచిక చందాదారులుగా చేర్పిస్తే సర్క్యులేషన్ 1,61,670 అవుతుంది. ఒక్కో సంచిక సంవత్సర చందా రూ.300 కాగా, వ్యవసాయశాఖకు వచ్చే ఆదాయం సుమారు రూ.4.85 కోట్లు. రానున్న రోజుల్లో రైతు భరోసా సహాయం పొందే 50 లక్షల మంది రైతులూ సంచిక చందా దారులు అయితే వ్యవసాయశాఖ ఖాతాకు వచ్చే చందా రూ.150 కోట్లవుతుంది. ఇదేమీ ఊహాజనితం కాదు. వ్యవసాయశాఖ అందుకు సరిపడా పగడ్బందీ ప్లాన్ సిద్ధం చేసిందని తెలుస్తోంది. రైతులకు ఉచితంగా సలహాలివ్వాల్సిన వ్యవసాయశాఖ, సంచిక రూపంలో ఇచ్చి తెలుసుకోవాలనడం, అందులోనూ రైతు భరోసా సహాయాన్ని చూపించి బలవంతంగా చందా కట్టాలని బ్లాక్ మెయిల్ చేయడం అన్యాయమని రైతులు అభ్యంతరం చెపుతున్నారు. సంచికను ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సంచికల చేర్పింపు, పంపిణీ తమ వల్ల కాదని సిబ్బంది మొత్తుకుంటున్నారు.

దళిత, గిరిజనులపై దాడులు పెరిగాయి

- తమిళనాడు ఎంపి తిరుమా వలవన్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో దళితులు, గిరిజనులపై దాడులు పెరుగుతున్నాయని తమిళనాడుకు చెందిన విసికె పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు తిరుమా వలవన్ అన్నారు. అమలాపురంలో మహిళ ఆత్మహత్య కేసు, పొన్నూరులో బర్ణబాస్ హత్యకేసులో ప్రధాన నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరులోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల నష్టపోతున్న గిరిజనులకు పునరావాసం కల్పించడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదన్నారు. పునరావాసం కల్పించకుండా పోలవరం ఎలా పూర్తి చేస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. దళితులు, గిరిజనులపై జరుగుతున్న దాడులలో నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరులో ఏర్పాటు చేసిన విధంగా తెలంగాణలో కూడా బిపి మండల్ విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. రాహుల్ గాంధీ పాదయాత్రను స్వాగతిస్తున్నామన్నారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల విషయంలో న్యాయపోరాటం చేస్తున్నామని తెలిపారు. సుప్రీంకోర్టులో ఐదు పిటీషన్లు దాఖలు చేశామని చెప్పారు. త్వరలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి పలు విషయాలను చర్చిస్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తుందని ప్రకటించారు. తొలుత ఆయన అమరావతి రోడ్డులోని బిపి మండల్ విగ్రహ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. బిపి మండల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

మాజీ మంత్రి నారాయణ విచారణకు హైకోర్టు అనుమతి

ప్రజాశక్తి అమరావతి

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ డిజైన్ల మార్పు పేరుతో భూదందా జరిగిందని సిఐడి నమోదు చేసిన కేసులో టిడిపికి చెందిన మాజీ మంత్రి పి నారాయణను సిఐడి దర్యాప్తు చేసేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. నారాయణను ఆయన ఇంటి వద్దనే లాయర్ సమక్షంలో విచారించాలని షరతు విధించింది. విచారణ చేసే విషయాన్ని 24 గంటలు ముందుగా నారాయణకు తెలియజేయాలంది. నారాయణ కు అనారోగ్య సమస్యలు ఉన్న కారణంగా ఉత్తర్వులు వెలువరిస్తున్నట్లు చెప్పింది. సిఐడి సిఆర్‌పిసి సెక్షన్ 160 కింద ఇచ్చిన నోటీసును కొట్టేయాలని నారాయణ హైకోర్టుకు వచ్చారు. నారాయణకు ఆపరేషన్ అయ్యిందని, 3 నెలలు విశ్రాంతి కావాలని సీనియర్ లాయర్ డి శ్రీనివాస్ చెప్పారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ రఘునందన్‌రావు బుధవారం పై షరతులతో నారాయణను సిఐడి విచారణకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రజాధనం వృథాపై విచారించాల్సిందే

అమరావతి, ఫైబర్ నెట్‌పై విచారణలో సుప్రీం కోర్టు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల్లో ప్రజాధనం వృథా, దుర్వినియోగం సరైనదేనా? అని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. దీనిపై విచారించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. గత చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న విధాన నిర్ణయాలు (అమరావతి భూ కుంభకోణం, ఫైబర్ నెట్)పై దర్యాప్తు జరిపేందుకు ఏపి ప్రభుత్వం వేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)పై హైకోర్టు స్టే విధించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీం కోర్టును ఏపి ప్రభుత్వం ఆశ్రయించింది. దీనిపై బుధవారం సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్‌తో కూడిన ధర్మాసనం విచారించింది. తొలిత ఏపి ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. రాష్ట్ర మంత్రి వర్గం, మంత్రివర్గ ఉప సంఘం ఆమోదం తరువాతనే సిట్ వేశామని, దీనికి ముందస్తు నోటిఫికేషన్ ఇచ్చామని తెలిపారు. సిట్ వైవిధ్యమైన, విస్తృత ఆధారిత ప్యానెల్‌తో రూపొందించబడిందని వివరించారు. సిట్ నిజ నిర్ధారణను పూర్తి చేశామని, అయితే పక్షపాతం ఉండకూడదనే సిబిఐకి అప్పగించాలని నిర్ణయించామని తెలిపారు.

సిబిఐ దర్యాప్తు కోరినంత మాత్రాన పక్షపాతం లేనట్టా?

సిబిఐ దర్యాప్తుకు అంగీకరించినంత మాత్రాన పక్షపాతానికి అవకాశం లేదా? అని సింఘ్వీని ధర్మాసనం ప్రశ్నించింది. విధాన నిర్ణయాలు, టెండర్, కాంట్రాక్టులకు సంబంధించిన కేసు అని వాటి మధ్య సారూప్యం చూడాలని సింఘ్వీ కోరారు. కోర్టు సమీక్ష అధికారాలను ప్రభుత్వాల సమీక్ష అధికారాలతో పోల్చలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం క్రిమినల్ విచారణ చేయలేదని, కేవలం నిజ నిర్ధారణ మాత్రమే చేస్తున్నామని సింఘ్వీ పేర్కొన్నారు. 'సిట్‌ను నిజ నిర్ధారణ కోసమా? దర్యాప్తు కోసమా?' అని ధర్మాసనం ప్రశ్నించింది. క్రిమినల్ చర్యలు తీసుకున్నారా? లేదా? అని నిర్ణయించడానికి దర్యాప్తు చేసేందుకు ఏర్పాటు చేశారని సింఘ్వీ తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చేస్తున్నారంటూ హైకోర్టు స్టే ఇస్తే ఇక విచారణ అధికారం రాష్ట్రానికి ఎక్కడుంటుందని? ఇలా చేయడం వల్ల దర్యాప్తును ప్రాథమిక దశలోనే నిలిపివేయడమేనని పేర్కొన్నారు. సిబిఐ విచారించాలా? వద్దా? అనే అంశంపై చర్చిద్దామని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

ప్రజాధనం దుర్వినియోగమైతే దర్యాప్తు చేయకూడదా?

టిడిపి నేత వర్ల రామయ్య తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపిస్తూ పాలనా ప్రతీకార కేసుగా అభివర్ణించారు. సిట్ ఉద్దేశం నిజ నిర్ధారణ మాత్రమే కాదని, క్రిమినల్ కేసులతో అనుసంధానం చేసేందుకు మార్గాన్ని కనుగొనడానికని ఆరోపించారు. ప్రజాధనం దుర్వినియోగం, వృథా చేయడానికి సంబంధించిన విచారణ కాదా? అని జస్టిస్ ఎంఆర్ షా ప్రశ్నించారు. ఏదైనా లావాదేవీలు దుర్మార్గపు ఉద్దేశంతో జరిగిందని అనుకుంటే అది విచారించాల్సిందే కదా అని అన్నారు. జీవోకి సంబంధించినంత వరకూ ఎలాంటి విచారణ అవసరం లేదని, సిబిఐ ప్రాథమిక విచారణ కోరుతున్నారని అర్థమైందని దవే పేర్కొన్నారు. ఎంపిలు విజయసాయి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మిథున్ రెడ్డిలు కూడా కేబినెట్ సబ్ కమిటీ సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యేవారని ఆరోపించారు. కొందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలన్న ఉద్దేశంతోనే సిట్ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. అనంతరం ధర్మాసనం విచారణ గురువారానికి వాయిదా వేసింది.

'ప్రత్యేక హోదా' ధర్నాకు సిపిఐ మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 26న ఏపి ప్రత్యేక హోదా, విభజన సమస్యల సాధన సమితి ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే ధర్నాకు సిపిఐ సంపూర్ణ మద్దతును ఇస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. బుధవారం నాడు విజయవాడలోని దాసరి భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి విభజన చట్టంలో వున్న అంశాలన్నింటినీ నరేంద్రమోడి పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ఢిల్లీలో జరిగే ఈ ధర్నాకు సిపిఐ జాతీయనాయకులు కూడా హాజరై సంఘీభావంను తెలుపుతారని తెలిపారు. కేంద్రంలోని నరేంద్రమోడి ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కనీసంగా స్పందించక పోగా రాష్ట్ర నిధులతో ఘనస్వాగతం పలకడం సరైందికాదని విమర్శించారు. రాయలసీమ జిల్లాలకు కీలకమైన ఉక్కు ఫ్యాక్టరీ పునాదిరాళ్లకే పరిమితం అయ్యిందని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ సాధన కోసం డిసెంబర్ 9 నుండి ఐదు రోజుల పాటు సిపిఐ పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. జగనన్న కాలనీలు అన్నీ అసంపూర్తిగా నిలిచిపోయాయని తక్షణం వీటి నిర్మాణాలను చేపట్టి పేదలకు అందించాలని డిమాండ్ చేస్తూ డిశంబర్ 5న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలను చేపట్టనున్నామని అన్నారు. రైతుల సమస్యలపై డిసెంబర్ 12న రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఓబులేసు, జల్లి విల్సన్, జి ఈశ్వరయ్య, కెవివి ప్రసాద్ పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ట్రయల్ రన్ విజయవంతం

- మంత్రి విడదల రజని వెల్లడి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య విధానానికి సంబంధించిన ట్రయల్‌రన్ విజయవంతంగా సాగుతోందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు. మంగళగిరిలోని వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో బుధవారం వైద్యఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. గత నెల 21న ఈ వైద్య విధానం ట్రయల్ రన్‌లో క్షేత్రస్థాయి ఇబ్బందులు, ప్రజల స్పందన, వైద్యుల నుంచి వస్తున్న సూచనలు తదితర వివరాలను అధికారులను అడిగి ఆమె తెలుసుకున్నారు. కొత్త ఎంఎంయు వాహనాలను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి కార్యాలయాల కోసం డ్యాష్ బోర్డును కూడా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. డిప్యూటీ సివిల్ సర్జన్లను సివిల్ సర్జన్లుగా, సిఎఎస్‌లను డిసిఎఎస్‌లుగా వెంటనే ప్రమోషన్లు చేపట్టాలన్నారు. 2020లో విధుల్లో చేరిన సిఎఎస్ స్పెషలిస్టు డాక్టర్లకు పే స్కేలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. పిహెచ్‌సిల్లో ఖాళీగా ఉన్న 572 స్టాఫ్ నర్సులపోస్టులను వెంటనే భర్తీ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.

జగన్ పాలనలో 'ఆక్వా' తిరోగమనం : టిడిపి నేతల విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి జగన్ పాలనలో ఆక్వా రంగం తిరోగమనం పాలైందని టిడిపి నేతలు విమర్శించారు. ఆక్వాకు ఉన్న మద్దతు ధరను రూ.240 నుంచి రూ.210కు కుదించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే ఆక్వా రైతులను ఆదుకోవాలని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కె అచ్చెన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన తమ పార్టీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడాన్ని ఆయన ఖండించారు. పశ్చిమ గోదావరి జిల్లా ఉండిలో నిమ్మల రామానాయుడు, మంతెన రామరాజు, వెంకట శివరామరాజు, పత్తిపాటి పుల్లారావులతో పాటు మరో 400 మందిపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర లభించక ఆక్వా రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. షరతుల పేరుతో సబ్సిడీలు, ఎత్తివేసి, జే ట్యాక్స్‌తో ఆక్వా రైతులను దోచుకుంటున్నారని విమర్శించారు. ఆక్వా రైతుల పాలిట జగన్ విలన్ అని ఆ పార్టీ ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు మరో ప్రకటనలో విమర్శించారు. జగన్ అసమర్థ విధానాల వల్ల మూడున్నరేళ్ల నుంచి ఈ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని తెలిపారు. ఎపి స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ యాక్ట్(29/2020), సీడ్ యాక్ట్ 36/2020లను జే ట్యాక్స్ కోసం తీసుకొచ్చి ఆక్వా రైతులకు వేధింపులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రొయ్య రైతులు విలవిలలాడుతున్నారని మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ విమర్శించారు. 100 కౌంట్ రొయ్యలకు కిలో రూ.240 మద్దతు ధర ప్రకటించిన మంత్రుల కమిటీ, తమ దోపిడీ కోసం మళ్లీ సవరించి రూ.210కు తగ్గించారని టిడిపి కార్యాలయంలో విలేకరుల సమావేశంలో విమర్శించారు. ఈ ధర కూడా రైతులకు దక్కడం లేదని, ప్రస్తుతం రూ.180లోపే ఉందన్నారు. దీంతో కేజీకి రూ.60ల వరకు రైతులు నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు భరోసా రైతు దగాగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బాషా, శామ్యూల్

ఆర్‌టిఐ చీఫ్ కమిషనర్‌గా ఆర్‌ఎం బాషా

- కమిషనర్‌గా శామ్యూల్ జొనాథన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

సమాచార హక్కు కమీషన్ రాష్ట్ర చీఫ్ కమీషనర్‌గా ఆర్ మహబూబ్ బాషా (ఆర్‌ఎం బాషా) బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు. సమాచార హక్కు రాష్ట్ర కమిషనర్‌గా నియమితులైన పి శామ్యూల్ జొనాథన్ కూడా ఈ కార్యక్రమంలోనే ప్రమాణ స్వీకారం చేశారు. స్పెషల్ సిఎస్ కె ప్రవీణ్ కుమార్, రాష్ట్ర సమాచార కమీషనర్లు రేపాల శ్రీనివాసరావు, బివి రమణ కుమార్, కట్టా జనార్ధనరావు, ఐలాపురం రాజా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆర్‌ఎం బాషా, శామ్యూల్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి అభినందనలు తెలిపారు. చీఫ్ కమిషనర్‌గా నియమితులైన ఆర్‌ఎం బాషా కడప జిల్లా ప్రొద్దుటూరులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆర్ అల్లాబక్షు, రాబియాబి దంపతులకు 1960లో జన్మించారు. వామపక్ష, లౌకిక భావాల కల భాష రెవిన్యూశాఖలో కొంతకాలం ఉద్యోగిగా పనిచేసినప్పటికీ జర్నలిజం పట్ల ఆసక్తితో దానిని వదలివేసి గజ్జెల మల్లారెడ్డి సహకారంతో ఆంధ్రభూమిలో ట్రెయినీగా హైదరాబాద్‌లో చేరారు. ఆ తరువాత ఆంధ్రపత్రిక, ఈనాడు, ఆంధ్రజ్యోతి, వార్త, సాక్షి పత్రికల్లో వివిధ జిల్లాల్లో పనిచేశారు. జైపాల్‌రెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి వంటి నాయకులతో సన్నిహిత సంబంధాలు కలిగిన ఆయన క్షేత్రస్థాయిలో ఎన్నో రాజకీయ, పరిశోధనాత్మక కథనాలను వెలుగులోకి తీసుకువచ్చారు. కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శామ్యూల్ జొనాథన్ హిందూ విలేకరిగా గుంటూరు జిల్లాలో పనిచేశారు.

దీక్షలో కూర్చున్న స్టీల్‌ప్లాంట్ డబ్ల్యుఆర్‌ఎం -1, 2 విభాగాల కార్మికులు

పోరాటంతోనే గుణపాఠం

- విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

ప్రజాశక్తి-ఉక్కునగరం, విశాఖ

కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కును అమ్మాలన్న దుర్మార్గపు ఆలోచనలు మానుకోకుంటే పోరాటాల ద్వారానే కేంద్ర ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చ్ వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంనాటికి 643వ రోజుకు చేరాయి. ఈ దీక్షలో స్టీల్‌ప్లాంట్ డబ్ల్యుఆర్‌ఎం-1, 2 విభాగాల కార్మికులు కూర్చున్నారు. దీక్షలనుద్దేశించి పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు జె.రామకృష్ణ, వై.మస్తానప్ప, గుమ్మడి నరేంద్ర మాట్లాడుతూ.. ప్రజల సంపద అయిన విశాఖ ఉక్కును కాపాడుకోవడం కోసం రాష్ట్ర, దేశ వ్యాప్త ఉద్యమాలకు సిద్ధమని తెలిపారు. కొత్తగా ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పాటుచేయలేని కేంద్రానికి ఉన్న పరిశ్రమలను అమ్మే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు శక్తులకు కట్టబెడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్రయివేటీకరణను నిలిపివేస్తున్నట్లు వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లోనైనా కేంద్రం ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. దీక్షల్లో నాయకులు ఎమ్‌డి.బాషా, మురళీ, ఐవి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

అటవీయేతర ప్రాంతాల్లోనూ చెట్ల పెంపకం

- టిఒఎఫ్ఐ వర్క్‌షాప్‌లో మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్లోబల్ వార్మింగ్ వల్ల ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్నామని రాష్ట్ర అటవీ శాఖమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చెప్పారు. దీనిని నియంత్రణలోకి తీసుకురావాలంటే అడవులతో పాటు అటవీయేతర ప్రాంతాల్లోనూ చెట్ల పెంపకాన్ని ఉద్యమంలా చేపట్టాలని కోరారు. అటవీయేతర ప్రాంతాల్లో ఉద్యానవనాలను ప్రోత్సాహిస్తామని తెలిపారు. కేంద్ర అటవీ పర్యావరణ శాఖ, యుఎస్ఎఐడి ఆధ్వర్యంలో అటవీయేతర ప్రాంతాల్లో చెట్ల పెంపకం (టిఒఎఫ్ఐ)పై విజయవాడలో బుధవారం వర్క్‌షాప్ జరిగింది. అటవీయేతర భూముల్లోని వృక్ష సంపద వల్ల దాదాపు 1.31 లక్షల మంది జీవనోపాధి అవకాశాలను పొందుతున్నారని తెలిపారు. జగనన్న పచ్చతోరణం కింద దాదాపు 1.2 కోట్ల మొక్కలు రాష్ట్రంలో నాటామని, నగర వనాల కోసం 28 ప్రాంతాలను గుర్తించామన్నారు. అటవీయేతర ప్రాంతాల్లో పచ్చదనం కోసం సచివాలయాల్లో అగ్రికల్చర్, హార్టీకల్చర్ అసిస్టెంట్ సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, అటవీ దళాల అధిపతి వై మధుసూదన్ రెడ్డి, యుఎస్ఎఐడి మిషన్ డైరెక్టర్ వీణారెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ వర్గీస్ పౌల్, చీఫ్ ఆఫ్ పార్టీ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆక్వా రైతులు నష్టపోకుండా చర్యలు

- సాధికారికత కమిటీ సమావేశంలో మంత్రులు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఆక్వా రైతులు నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సాధికారికత కమిటీ సమావేశంలో మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. విజయవాడలోని మంత్రి పెద్దిరెడ్డి కార్యాలయంలో బుధవారం సాధికారికత కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో ఆక్వా ధరలను పోర్టల్ ద్వారా పర్యవేక్షిస్తున్నామన్నారు. ఆక్వా రైతులు, ప్రాసెసింగ్ యూనిట్లు, సీడ్, ఫీడ్ తయారీదారులు సమన్వయంతో ముందుకు సాగితే ఆక్వా రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇందుకోసం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేకంగా ఆక్వా సమస్యల పరిష్కారం కోసం సాధికారికత కమిటీని నియమించారని మంత్రులు పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్ల కారణంగా రాష్ట్రంలో కొన్ని సార్లు రేట్లు తగ్గిపోతున్నాయని, స్టోరేజీ అవకాశాలను పరిశీలించి అటువంటి సమయాల్లో ధరలను స్థిరీకరించేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో అప్పడా వైస్ ఛైర్మన్ వి రఘురాం, స్పెషల్ చీఫ్‌సెక్రటరీలు పూనం మాలకొండయ్య, నీరబ్‌కుమార్‌ప్రసాద్, విజయానంద్, మత్స్యశాఖ కమిషనరు కన్నబాబు, కాలుష్య నియంత్రణ మండలి చీఫ్ ఇంజనీరు శివారెడ్డి పాల్గొన్నారు.

టిడిపి సిండికేట్‌తోనే ఆక్వా ధరల పతనం

- ప్రభుత్వ చీఫ్ విప్ ఎం ప్రసాదరాజు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం నాయకులు సిండికేట్ కావడంతోనే రాష్ట్రంలో ఆక్వా ధరలు పతనం అయ్యాయని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎం ప్రసాదరాజు విమర్శించారు. బుధవారంనాడు తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కేంద్రకార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆక్వా రైతులకు పెద్దఎత్తున ప్రోత్సహకాలను ఇస్తోందని తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఒడిదుడులతో ఆక్వా ఎగుమతులు బాగా తగ్గిపోయాయని తెలిపారు. వారంలోపు ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అన్నారు.

ఈస్ట్ కోస్ట్ రైల్వే

టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-22-23-WC-27, తేదీ. 15.11.2022

పని పేరు: ఎలక్ట్రిక్ లోకో షెడ్ (ELS)/ విశాఖపట్నం వద్ద ఇన్‌స్పెక్షన్ బే నందు LED ఆధారిత 12V పిట్ లైటింగ్ ఏర్పాటు చేయుట.

టెండరు విలువ: ₹3,96,676/-, బిడ్ సెక్యూరిటీ: ₹ 7,900/-, పూర్తి చేయు కాలం: 60 నెలలు.

టెండరు ముగింపు తేదీ & సమయం: 13.12.2022న 1330 గంటలకు, టెండరు తెరచు తేదీ & సమయం: 13.12.2022న 1600 గంటలకు

ఈ టెండరునకు మాన్యువల్ ఆఫర్లు అనుమతించరు మరియు ఏవైన అట్టి మాన్యువల్ ఆఫర్ అందినచో తిరస్కరిస్తారు.

పూర్తి వివరములు & టెండరు డాక్యుమెంట్లు లభించు వెబ్‌సైట్: http://www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-707/N/22-23

ఈస్ట్ కోస్ట్ రైల్వే

ప్రకటన నెం. eT-West-WAT-17-2022, తేదీ. 09.11.2022

పని పేరు: డివిజనల్ ఇంజనీరు (వెస్ట్)/ఈస్ట్ కోస్ట్ రైల్వే, వాల్తేరు డివిజన్ వారి పరిధి నందు వంతెన నెంబర్లు 777, 817, 848, 860, 873, 735, 742, 776, 799, 815 & 821 యొక్క ORN-3 మైనరు వంతెనలు మెరుగుపరచుటకు బ్యాలన్స్ పనులు.

సుమారు పని విలువ: ₹ 2,75,28,497.90, బయానా: ₹ 2,87,700/-, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 08.12.2022న 1330 గంటలకు

పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా ఇట్టి ఇ-టెండర్లుకు సంబంధించి పంపిన మాన్యువల్ ఆఫర్లు అంగీకరించబడవు.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-696/N/22-23

వ్యవసాయ భూములను కార్పొరేట్లకు అప్పగించే కుట్ర

- కేంద్ర విధానాల్లో భాగమే
- ఇన్‌పుట్ సబ్సిడీల కుదింపు
- ఎపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వి శ్రీనివాసరావు

మాట్లాడుతున్న ఎపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వ్యవసాయ భూములను కార్పొరేట్లకు అప్పగించే కుట్ర జరుగుతోందని ఎపి రైతు సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి వి శ్రీనివాసరావు అన్నారు. కడప జిల్లా పరిషత్ సమావేశ హాలులో రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన రెండ్రోజులపాటు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం 'వ్యవసాయ రంగం సంక్షోభం- పరిష్కార మార్గాలు' అనే అంశంపై జరిగిన సెమినార్‌లో ముఖ్యఅతిథి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభానికి పర్యావరణ మార్పులు ఓ కారణమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ ఇన్‌పుట్ సబ్సిడీలను కుదించడం కోలుకోలేని విధంగా దెబ్బతగిలిందన్నారు. వ్యవసాయ సంక్షోభం నేపథ్యంలో స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయబోర్ల మీటర్లకు ఆటోడెబిట్ చేస్తామనడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానితో రాజకీయాలకు అతీతంగా బంధం ఉందనడంపై సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అంత అనుబంధమే ఉంటే రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలు, కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు సాధన, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదలపై సమాధానం ఇవ్వకుండా వెళ్లడమేమిటని ప్రశ్నించారు. మూడు రాజధానుల పేరుతో సాగుతున్న వికేంద్రీకరణ ఎత్తుగడ నేపథ్యంలో విశాఖ ఏకైక రాజధాని అంటున్న మంత్రుల వ్యాఖ్యలపై ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బి నారాయణ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల్లో 4.50 లక్షల ఎకరాలకు మాత్రమే నికరజలాలు ఉన్నాయన్నారు. తెలుగు గంగ, గాలేరు-నగరి-2, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్-2, వెలిగొండ ప్రాజెక్టులను పూర్తి చేస్తే 27 లక్షల ఎకరాలు, ఉత్తరాంధ్రలోని వంశధార ఫేజ్-2, చింతలపూడి లిఫ్టు, గుండ్లకమ్మ, ఎస్ఆర్‌బిసి తదితర తొమ్మిది ప్రాజెక్టులను పూర్తి చేస్తే ఉత్తరాంధ్ర, రాయలసీమతో పాటు కృష్ణ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో మరో 27 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయని తెలిపారు. ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి. కృష్ణయ్య విద్యుత్తు రంగ సంస్కరణల పేరుతో విద్యుత్తు రంగ ఇంజినీరింగ్ నిపుణులు డాక్టర్ అశోక్‌రావు పంపిన ప్రతిని చదివి వినిపించారు. కెఎస్ఆర్ఎం మేనేజింగ్ డైరెక్టర్ కందుల చంద్రఓబులరెడ్డి, కెసి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, రైతు స్వరాజ్యవేదిక జిల్లా కన్వీనర్ శివారెడ్డి ప్రసంగించారు. ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోపాలకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి దస్తగిరి రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కర్నూలు రాజ్‌విహార్ సెంటర్‌లో విద్యార్థుల వినూత్న ప్రదర్శన

వికేంద్రీకరణతోనే అభివృద్ధి

- రాజ్ విహార్ కూడలిలో విద్యార్థుల మానవహారం
- కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని 26న లక్ష మందితో ప్రదర్శన
- రాయలసీమ జెఎసి నేతలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ రాయలసీమ జెఎసి ఆధ్వర్యంలో కర్నూలు రాజవిహార్ సెంటర్లో విద్యార్థులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు, జెఎసి నాయకులు మాట్లాడుతూ రాయలసీమ అన్ని విధాలుగా అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధిని పాలకులు విస్మరించారన్నారు. శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు ఏర్పాటు చేసే వరకు ఉద్యమం ఆగదన్నారు. న్యాయ రాజధాని కోసం ఈ నెల 26న లక్ష మందితో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అన్ని పక్షాల మద్దతు తెలపాలని కోరారు. రాజకీయాలకతీతంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు సాగే ఉద్యమంలో ప్రతి ఒక్కరు సంఘీభావం తెలపాలన్నారు. ఆందోళనకు కర్నూలు ఎంపి డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎం.ఎ.హఫీజ్‌ఖాన్, నగర మేయర్ బివై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.మోహన్‌రెడ్డి మద్దతు తెలిపారు. జెఎసి నేతలు జి.పుల్లయ్య, నక్కల మిట్ట శ్రీనివాసులు, జనార్దన్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఆర్ కృష్ణ, సువర్ణ రెడ్డి నారాయణ విద్యాసంస్థల డీన్ లింగేశ్వర్ రెడ్డి, ఎపి ఎన్‌జిఒ సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నేతలు పాల్గొన్నారు.

ది కరూర్ వైశ్యాబ్యాంకు లిమిటెడ్

Karur Vysya Bank — Smart way to bank

డోర్ నెం.23-22-60, శివాలయం వీధి, సత్యనారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520011.

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారుడు బంగారు నగలపై మా శాఖలో అప్పు తీసుకొని సకాలంలో తమ బకాయిలు చెల్లించని కారణంగా బ్యాంక్ నిబంధనలు ప్రకారం **తేది. 28.11.2022 అనగా సోమవారం మధ్యాహ్నం 3.00 గం॥ల నుండి** మా బ్రాంచి ఆవరణలో వేలం వేసి బాకీలు వసూలు చేసుకుందామని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

<u>షరతులు నిబంధనలు</u> : 1) వేలంలో పాల్గొనదలచినవారు ఋణ మొత్తమునకు **రూ.10,000/-** ధరావత్తు కట్టి వేలంలో పాల్గొనవలెను. 2) హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 3) నగలు బరువునకు, నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 4) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ, వేలం ఆపుటకు గానీ, రద్దు చేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 5) అడ్రస్ నిర్ధారించు ఆధార్ కార్డు కాపీని గాని, పాన్‌కార్డు కాపీని జతచేయవలెను. 6) ఈ ఖాతాదారులలో ఎవరైననూ మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లుగా భావించవలెను. 7) అప్పు వసూలు నోటీసు అందనివారు మరియు నోటీసులు తిరస్కరించినవారు ఈ ప్రకటన తుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 8) జి.ఎస్.టి. వర్తించబడును. 9) వేలం ద్వారా వచ్చు సొమ్ము బాకీ మొత్తానికి సరిపోనియెడల మరి ఎటువంటి నోటీసు ఇవ్వకనే మీ పైన తీసుకొను చట్టపరమైన చర్యలన్నింటికీ మీ సొంత ఖర్చులపై తీసుకొనగలమని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఖాతా నెం.	ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	ఋణ మొత్తం	బంగారం బరువు గ్రా॥లో
485794600 0001285	శ్రీమతి కుసుమ కుమారి ఎమ్మనేని, డి.నెం.42-2/1-221/బి, డిఆర్‌డబ్ల్యూఎ నెం.787, 7వరోడ్డు, దేవి నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్	రూ. 3,67,000/-	120 గ్రా॥లు

తేది : 16.11.2022, ప్రదేశం : విజయవాడ   అధీకృత అధికారి, ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ

కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

మీ కుటుంబ బ్యాంక్, భారతదేశం అంతటా

అసెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచి, ఫస్ట్ ఫ్లోర్, ప్లాట్ నెం.50, శ్రీనగర్ కాలనీ, రోడ్డు నెం.3, బంజారాహిల్స్, హైదరాబాద్-500073.

ఫోన్ : 040-23755686/23745686
ఇ-మెయిల్ : hyd.arm@ktkbank.com
వెబ్‌సైట్ : www.karnatakabank.com
CIN : L85110KA1924PLC001128

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి రూల్ 9తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్** వారి అధీకృత అధికారి తేది: **20.04.2022**న జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు / తనఖాదారు/ కో-ఆబ్లిగెంట్స్ / హామీదారులైన: (1) శ్రీమతి బొమ్మిడి ఈశ్వరమ్మ, భర్త: శ్రీ ఈశ్వర్‌రాజు, (2) శ్రీ చెక్కా పాపారావు** మరియు **(3) శ్రీమతి చెక్కా వనిత జ్యోతి, భర్త: పాపారావు.** వ.నెం. (1) మరియు (3) వారి నివాసం: డోర్ నెం.424-3, SBI బ్రాంచ్ రోడ్డు దగ్గర, పోరంకి గ్రామము, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా, ఎపి-521137 మరియు వ.నెం. (2) వారి నివాసం: డోర్ నెం.30-950-2, పెద ఉల్లిగిపాలెం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, ఎపి-521001 వారిని నోటీసులో తెలిపిన **T.L.ACCOUNT NO. 5787001600006401** క్రింద **రూ.8,06,097.53/- (అక్షరాల ఎనిమిది లక్షల ఆరు వేల తొంభై ఏడు రూపాయలు మరియు యాభైమూడు పైసలు మాత్రమే) + 08.04.2022 తేదీనుండి** వడ్డీ సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

కాని రుణగ్రహీత, తనఖాదారులు మరియు కో-ఆబ్లిగెంట్స్/హామీదారులు రుణబకాయి తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్ యొక్క రూల్-8 & 9తో చదవబడే సదరు యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచు ఈ క్రింది సంతకందారు క్రింద తెలిపిన ఆస్తిని **16 నవంబర్, 2022**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతకు, తనఖాదారుకు, కో-ఆబ్లిగెంట్స్‌కు/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను, తనఖాదారులను మరియు కో-ఆబ్లిగెంట్స్‌ను/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియూ, ఒకవేళ జరిపినట్లయితే **కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్, మచిలీపట్నం బ్రాంచ్** వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం **T.L.ACCOUNT NO. 5787001600006401 క్రింద రూ.8,74,030.53/- (అక్షరాల ఎనిమిది లక్షల డెబ్బైనాలుగు వేల ముప్పై రూపాయలు మరియు యాభైమూడు పైసలు మాత్రమే) ప్లస్ 08.11.2022 తేదీనుండి వడ్డీ ప్లస్ వ్యయాలు బ్యాంకు యొక్క ఛార్జికి లోబడి ఉండునని తెలియజేయడమైనది.**

(సదరు చట్టములోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) సదుపాయములను వినియోగించుకొనుచూ మీ సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతల అప్రమత్తతను ఆహ్వానిస్తున్నాము).

<u>స్థిరాస్తుల వివరములు</u>

ఆంధ్రప్రదేశ్-521137, కృష్ణా జిల్లా, పెనమలూరు మండలం, యస్‌బిఐ & ముత్తూట్ ఫైనాన్స్ రోడ్డు ప్రక్కన, పోరంకి గ్రామము, ఆర్.యస్.నెం.424-3 నందు **శ్రీ బొమ్మిడి ఈశ్వరమ్మకి చెందిన** 271.44 చ॥గ॥ విస్తీర్ణము గల స్థలము మరియు అందులో 705.37 చ॥అ॥ ప్లింత్ ఏరియాలో నిర్మించిన డోర్ నెం.14-53 కలిగిన రెసిడెన్షియల్ ఇంటికి సంబంధించిన యావత్తు. **దీనికి హద్దులు: తూర్పు:** కోనేరు రంగారావుకు చెందిన స్థలము; **పడమర:** షెడ్యూలు ఆస్తిని చేరుకోవడానికి 33'వెడల్పుగల పంచాయతీ రోడ్డు; **ఉత్తరం:** షెడ్యూలు ఆస్తిని చేరుకోవడానికి 40'వెడల్పుగల పంచాయతీ రోడ్డు; మరియు **దక్షిణం:** కె.రామమోహనరావు మరియు 2 ఇతరులకు అమ్మిన స్థలము.

తేది : 16.11.2022
ప్రదేశం : పోరంకి గ్రామము, కృష్ణా జిల్లా.

సం/- ఛీఫ్ మేనేజర్/అధీకృత అధికారి
కర్ణాటక బ్యాంక్ లిమిటెడ్

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

HDB FINANCIAL SERVICES

రిజిస్టర్డ్ ఆఫీస్: 2వ ఫ్లోర్, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పురా అహ్మదాబాద్ -09

బ్రాంచ్: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీటవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ 520012

అనుబంధం 4 (రూల్ 8(1))

స్థిరాస్థి స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(12)(3) తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8,9 ప్రకారం సంక్రమించిన అధికారాలతో దిగువ సంతకందారైన మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ అధీకృత అధికారి రుణఖాతా నెం.14680670, 7584221 తో సంస్థ నుండి రుణం పొందిన దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/ సహదరఖాస్తుదారులు/ హామీదారులైన 1. మర్రిబోయిన శ్రీదేవి ఫ్లాట్ నెం.4బి, విజయా రెసిడెన్సీ, హేమగ్యాస్ కంపెనీ వీధి, విజయవాడ 520012, 2. గోగులమూడి విజయకుమార్, కెఎల్ యూనివర్శిటీ, డిపార్ట్‌మెంట్ సిఎస్‌ఇ, కుంచనపల్లి గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ 522502 లు పొందిన రుణ సహాయానికి సంబంధించి 14-07-2022 నాటికి ఉన్న బకాయి మొత్తం రు.29,91,420.38/- (ఇరవై తొమ్మిది లక్షల తొంభై ఒక్క వెయ్యి ఐదు వందల ఇరవై రూపాయల ముప్ఫయ్ ఎనిమిది పైసలు మాత్రము)ను ఈ నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించవలసిందిగా కోరుతూ ది.20-7-2022 వతేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

అయితే దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులు నిర్దేశిత గడువులోపుగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును చెల్లించటంలో విఫలం కావటంతో పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(4), రూల్ 8,9 తో సంక్రమించిన అధికారాలతో దిగువసంతకందారైన అధీకృత అధికారి వారు రుణం కోసం తనఖా పెట్టిన స్థిరాస్తులను 15 నవంబర్, 2022న స్వాధీనం చేసుకున్నారని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులకు తెలియచేయటమైనది.

ఈ స్థిరాస్తులు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు 14-07-2022 నాటికి రావలసిన బకాయి సొమ్ము రు.29,91,420.38/- (ఇరవై తొమ్మిది లక్షల తొంభై ఒక్క వెయ్యి ఐదు వందల ఇరవై రూపాయల ముప్ఫయ్ ఎనిమిది పైసలు మాత్రము)తోపాటు చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే నాటికి జమ అయ్యే వడ్డీ ఇతర ఖర్చులు ఛార్జీలు కలిపిన మొత్తానికి తనఖాలో వున్న ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులకు తెలియచేయటమైనది.

పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(8) ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా బకాయి మొత్తమును పూర్తిగా చెల్లించి తనఖాలో వున్న ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులకు సూచించటమైనది.

స్థిరాస్థి వివరాలు: షెడ్యూలు 1:

కృష్ణా జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రీ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లో విద్యాధరపురం రెవిన్యూ వార్డు నెం.1, బ్లాక్ నెం.1, ఎన్‌టిఎస్ నెం.10, మున్సిపల్ వార్డు నెం.2, పాత అసెస్మెంట్ నెం.610/63ఎ/6, ప్రస్తుత అసెస్మెంట్ నెం.8265, డోర్ నెం.1-4/7, 31/1, ఫ్లాట్ నెం.1, 2లో 681.37 చ.గజాలు లేదా 569.7 చ.మీ విస్తీర్ణంలో వున్న స్థలంలో అవిభక్త వాటా 34.06 చ.గజాలు లేదా 28.47 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన స్థలం. హద్దులు: ఉత్తరం. మునిస్వామికి చెందిన ఆస్థి, దక్షిణం.33 అడుగుల రోడ్డు, తూర్పు. ఫ్లాట్ నెం.3, పశ్చిమం. వడ్డె కుచెందిన ఆస్థి.

పై ఐటెం నెం.1లోని మొత్తం స్థలంలో విజయా రెసిడెన్సీ పేరుతో నిర్మితమైన అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో మూడో ఫ్లోర్‌లో 875 చ.అడుగుల విస్తీర్ణంలో వున్న ఫ్లాట్ నెం.48 తోపాటు 25 చ.అడుగుల కామన్ ఏరియా, 100 అడుగుల కార్ పార్కింగ్ ఏరియాతో పాటు అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి. హద్దులు: ఉత్తరం. ఓపెన్ టు స్కై, దక్షిణం. ఓపెన్ టు స్కై, తూర్పు. కామన్ కారిడార్, పశ్చిమం. ఓపెన్ టు స్కై.

తేదీ: 15-11-2022
స్థలం: విజయవాడ

సం.అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

ఎస్ఎస్‌బిఎన్ విద్యాసంస్థను పరిరక్షించాలి

- ఐక్య విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముట్టడి
- నాయకుల అరెస్టు - విడుదల

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురం నగరంలోని శ్రీ సాయిబాబా నేషనల్ డిగ్రీ (ఎస్ఎస్‌బిఎన్) కాలేజీలో జరిగిన స్కాలర్‌షిప్ అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని ఐక్య విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం కళాశాలను ముట్టడించారు. తీవ్ర ఉద్రిక్తతల నడుమ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర యాదవ్, ఎపిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఎఐఎస్‌బి జిల్లా కార్యదర్శి పృథ్వీ, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేష్, పిడిఎస్‌యు జిల్లా కార్య దర్శి వీరేంద్ర, తెలుగు యువత పార్లమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి బాల హరికృష్ణ యాదవ్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు గుత్తా ధనుంజయ నాయుడు, అనంత హక్కుల వేదిక నాయకులు రాహుల్‌ను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తు పై విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. స్కాలర్‌షిప్‌ల అక్రమాలపై విచారణ జరపాలని కోరితే విద్యార్థి, యువజన సంఘాల నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటన్నారు. 2009 నుంచి 2018 సంవత్సరాల స్కాలర్‌షిప్‌ల మొత్తం కోటి రూపాయలను కళాశాల యాజమాన్యం ఇతర బ్యాంకు ఖాతాలకు మళ్లించిందన్నారు. దీనిపై కేసు నమోదు కావడంతో ఆయా శాఖల సంక్షేమ శాఖ అధికారులు కళాశాలకు నోటీసులు జారీ చేశారని తెలిపారు. దీంతో కళాశాల యాజమాన్యం రూ. 30 లక్షలు వెనక్కు చెల్లించిందన్నారు. అయితే కళాశాలలో జరిగిన అక్రమాలపై మాజీ ట్రస్టు సభ్యులు నాలుగు నెలల క్రితం కలెక్టరుకు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఆ మేరకు కలెక్టర్ విచారణ కమిటీని నియమించారని, ఆ నివేదికను ఇంత వరకూ బయటపెట్టలేదన్నారు. నివేదికను బహిర్గతం చేయాలని, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం తిరిగి సొమ్మును చెల్లించే వరకు ఐక్య విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

శ్రీవారి సేవలో కేంద్రమంత్రి షెకావత్

ప్రజాశక్తి-తిరుమల

తిరుమల శ్రీవారిని బుధవారం ఉదయం కేంద్ర జలశక్తి మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న కేంద్ర మంత్రికి టిటిడి ఇఒ ఎవి.ధర్మారెడ్డి, ఆలయ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు, ఎంపిలు మిథున్ రెడ్డి, రెడ్డెప్ప, టిటిడి మాజీ బోర్డు సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా దళిత బంధు ఇవ్వండి

దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి పద్మారావు

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్ (గుంటూరు జిల్లా)

దేశవ్యాప్తంగా దళిత బంధు పథకాన్ని అమలు చేయడం ద్వారా నూతన భారత నిర్మాణానికి పునాదులు వేయవచ్చని దళిత మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు కత్తి పద్మారావు అన్నారు. గుంటూరు జిల్లా పొన్నూరులోని తన నివాసంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. రాజ్యాంగం దళితులకు కల్పించిన హక్కులను ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో 20 శాతం నిధులను దళితుల కోసం వినియోగించాలని డిమాండ్ చేశారు. దేశ సంపద అంతా బ్యాంకుల్లో మూలుగుతుందని, దేవాలయాలకు, చర్చిలకు వచ్చిన ఆదాయం అంతా వథాగా పడి ఉంటోందన్నారు. దళితుల పారిశ్రామికీకరణ కోసం ఈ నిధులను వెచ్చించాలని కోరారు. దళిత బంధు పథకాన్ని అమలు చేయడం ద్వారా వారు పారిశ్రామికవేత్తలుగా తయారవుతారని, తద్వారా వారిని పన్ను చెల్లింపు దారులుగా చేసి దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయాలని కోరారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్‌ను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో విద్యా వలంటీర్లను నియమించాలని, అన్ని పాఠశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేరళ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాయని, ఎపిలో కూడా సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో అక్కి దాసు జాషువా, దళిత మహాసభ నాయకులు పాల్గొన్నారు.

పులివెందుల విఆర్‌ఓపై దాడికి ఖండన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కడప జిల్లా పులివెందులలో విఆర్‌ఓ కృష్ణమోహన్‌పై జరిగిన దాడిని రాష్ట్ర గ్రామ, రెవెన్యూ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో విఆర్‌లపై పని ఒత్తిడి పెరిగిందన్నారు. భూ వివాదాల్లో విఆర్‌ఓలను బలిచేస్తున్నారన్నారు. విఆర్‌ఓపై దాడి చేసిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఈ వారాంతంలో తిరుపతికి ప్రత్యేక రైళ్లు

- దక్షిణ మధ్య రైల్వే

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వారాంతంలో ప్రయాణీకుల రద్దీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పలు ప్రాంతాల నుంచి తిరుపతికి ఈ నెల 19 నుంచి 22 వరకు ప్రత్యేక రైళ్ల నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే పేర్కొంది. సికిందరాబాద్ -తిరుపతి (ట్రైన్ నెంబరు 02764) 19 రాత్రి 8.05 గంటలు సికిందరాబాద్‌లో బయలుదేరి 20న ఉదయం 9 గంటలకు తిరుపతికి చేరనుంది. ఈ ప్రత్యేక రైలు జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తుంది. 20న తిరుపతి - శ్రీకాకుళం ట్రైన్ నెంబరు 07451 రాత్రి 8.10 గంటలకు బయలుదేరి 21న మధ్యాహ్నం 12.30 గంటలకు గమ్యస్థానం చేరుతుంది. శ్రీకాకుళం- తిరుపతి (ట్రైన్ నెంబరు 07452) రైలు 21న తెల్లవారుజామున 3 గంటలకు బయలుదేరి 22న ఉదయం 8 గంటలకు గమ్యస్థానం చేరుతుంది. ఈ రెండు రైళ్లు రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, అనకాపల్లి, దువ్వాడ, విశాఖపట్టణం, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టేషన్లలో నిలుస్తాయి. తిరుపతి- సికిందరాబాద్ (ట్రైన్ నెంబరు 07455) 22న రాత్రి 8.05 గంటలకు బయలుదేరి 23న ఉదయం 9.45 గంటలకు గమ్యస్థానం చేరుతుంది. రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, విజయవాడ, మధిర, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, కాజీపేట, జనగామ, స్టేషన్లలో ఈ ప్రత్యేక రైలు నిలుస్తుంది.

భారత్‌లో అమెజాన్ తొలగింపులే ఎక్కువ

- ఇతర టెక్ కంపెనీల కంటే అధిక ఉద్వాసనలు

న్యూఢిల్లీ : అమెరికన్ కంపెనీ అమెజాన్ భారత్‌లో అత్యధిక మంది ఉద్యోగులను తొలగించిందని ఓ ఆంగ్ల పత్రిక రిపోర్టు చేసింది. ఇటీవల ట్విట్టర్, మెటా తదితర టెక్ కంపెనీల తొలగింపులతో పోల్చితే భారత్‌లో అమెజాన్ ఉద్వాసనలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 10,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు అమెజాన్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. భారత్‌లో ఈ సంస్థ వందలాది మంది ఉద్యోగులను ఇంటికి పంపించిందని సమాచారం. దేశంలో అమెజాన్‌కు లక్ష మంది ఉద్యోగులు ఉన్నారు. బెంగళూరు కేంద్రంగా ఈ సంస్థ పని చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా 11వేల ఉద్యోగులను తొలగిస్తున్నట్లు మెటా, 3500 పైగా సిబ్బందికి ఉద్వాసన పలుకుతున్నట్లు ట్విట్టర్ ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా.. ప్రపంచ వ్యాప్తంగా అమెజాన్‌లో తొలగింపులు ప్రారంభమయ్యాయని అమెజాన్ ఉద్యోగులు లింక్డిన్‌లో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ బృందం మొత్తాన్ని తొలగించారని అమెజాన్‌లో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ మేనేజర్‌గా పనిచేసిన ఓ ఉద్యోగి వాపోయారు.

ఎఆర్‌సికి రిలయన్స్ కాపిటల్ ఆస్తులు

న్యూఢిల్లీ : ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న అనీల్ అంబానీకి చెందిన రిలయన్స్ కాపిటల్ లిమిటెడ్ (ఆర్‌సిఎల్)కు చెందిన ఆస్తులను అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఎఆర్‌సి)కి విక్రయించాలని ఎల్‌ఐసి నిర్ణయించింది. ఇచ్చిన అప్పులు తిరిగి ఇవ్వకపోవడంతో ప్రభుత్వ రంగ బీమా సంస్థ ఎల్‌ఐసి ఈ నిర్ణయం తీసుకుంది. తనఖాగా పెట్టుకుని అప్పులిచ్చిన ఆర్‌సిఎల్, ఆ సంస్థ సబ్సిడరీలను స్వాధీనం చేసుకుంది. కాగా.. వీటిని ఎఆర్‌సిలకు విక్రయించాలని నిర్ణయించింది. వీటి బిడ్డింగ్‌కు నవంబర్ 28 చివరి రోజుగా ప్రకటించింది. ఆ ఆస్తుల అమ్మకానికి ఎఆర్‌సిల నుంచి బిడ్లను అహ్వానిస్తున్నట్లు తెలిపింది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్

kotak®

రిజిస్టర్డు ఆఫీస్: 27 బికెసి, సి 27, జి బ్లాక్, బాంద్ర కుర్ల కాంప్లెక్స్, బాంద్ర (ఈ), ముంబయి-400051
కార్పొరేట్ ఆఫీసు: కొటక్ ఇన్ఫినిటి, బిల్డింగ్ నెం.21, ఇన్ఫినిటి పార్క్, జనరల్ ఏ.కే వైద్య మార్గ్, మలడ్ (ఈ)), ముంబాయి-400097 www.kotak.com

వేలం-ప్రకటన

దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు దిగువ సూచించినట్లుగా బంగారు ఆభరణాలు/ఐటెంల హామీపై బంగారు రుణ సదుపాయం పొందియున్నారు. బకాయి మొత్తాలు మరియు వాయిదాల బకాయిలను తిరిగిచెల్లించుటలో రుణగ్రహీత/లు డిఫాల్టిచెందినందున, మరియు దాని ఫలితంగా ఏదైతే బ్యాంకు బకాయి మొత్తాలను తిరిగి చెల్లించుటకు రుణగ్రహీతలను ఆహ్వానిస్తూ నోటీసులు జారీచేశారు. అయితే, రుణగ్రహీతలు వారి బకాయిలను తిరిగి చెల్లించుటలో/క్లియర్ చేయుటలో విఫలంచెందినందున, బ్యాంకు పేరున తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాలను వేలం వేయాలని బ్యాంకు భావిస్తుంది.

దిగువ పేర్కొన్న బంగారు ఆభరణాలు దిగువ ఇచ్చిన బ్రాంచి ఆవరణ వద్ద వేలం వేయబడుతుంది:

తేది: 28-నవంబర్-2022, 29-నవంబర్-2022 & 30-నవంబర్-2022 సమయం: ఉ॥11.00గం.లు, ప్రదేశం: సదరు బ్రాంచి ఆవరణలు.

ఎపిపిఎల్/ఎపిఎసి	పార్టి పేరు	రాష్ట్రం	సబ్ లొకేషన్	బ్రాంచి పేరు	స్థూల బరువు	వేలం తేది
GLN2255111	కంచిపల్లి వెంకట లక్ష్మి	ఎపి	విజయవాడ	అమలాపురం	12.40	28-Nov-22
GLN2203579	వడపర్తి వెంకట లక్ష్మి	ఎపి	విజయవాడ	అమలాపురం	23.90	28-Nov-22
GLN2285553	అదారి సతీష్	ఎపి	విజయవాడ	అనకాపల్లె	16.40	28-Nov-22
GLN2263913	సూరిశెట్టి శివ	ఎపి	విజయవాడ	అనకాపల్లె	44.90	28-Nov-22
GLN2280168	వున్నమట్టల జోమె బెనడిక్ట్	ఎపి	విజయవాడ	భీమవరం	11.90	28-Nov-22
GLN2028189	డి. రమేశ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	35.00	29-Nov-22
GLN2061386	డి. రమేశ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	16.20	29-Nov-22
GLN2168836	గోపురం మహ్మద్ యూసుఫ్	ఎపి	విజయవాడ	బుక్కపట్నం	22.30	29-Nov-22
GLN2241689	జి. గోపినాథ్	ఎపి	విజయవాడ	చిత్తూర్	39.90	29-Nov-22
GLN2289373	జి. గోపినాథ్	ఎపి	విజయవాడ	చిత్తూర్	31.60	29-Nov-22
GLN2213943	ఎను. హసీన	ఎపి	విజయవాడ	చిత్తూరు	34.40	29-Nov-22
GLN2275975	పి. ఉదయకుమారు	ఎపి	విజయవాడ	చిత్తూరు	71.30	29-Nov-22
GLN2248072	గుజ్జల వెంకట శివ	ఎపి	విజయవాడ	కడప	24.40	29-Nov-22
GLN2040582	మంద సరిత	ఎపి	విజయవాడ	కడప	19.00	29-Nov-22
GLN2310540	తుమ్మిశెట్టి క్రాంతి	ఎపి	విజయవాడ	కడప	48.40	29-Nov-22
GLN2266858	వీరబోయన వినోదు కుమారు యాదవు	ఎపి	విజయవాడ	కడప	18.70	29-Nov-22
GLN2278741	కుప్పిలి అప్పారావు	ఎపి	విజయవాడ	దనవాయిపేట	45.30	28-Nov-22
GLN2334292	నరాల సాయి నంద కిషోరు	ఎపి	విజయవాడ	దనవాయిపేట	24.30	28-Nov-22
GLN2297712	పొత బోతుల వెంకటేశ్వర రావు	ఎపి	విజయవాడ	దనవాయిపేట	40.80	28-Nov-22
GLN2190185	అరియపల్లి నరేశు కుమారు	ఎపి	విజయవాడ	ద్వారకానగరు	13.80	29-Nov-22
GLN2134029	జంప చిన్నారావు	ఎపి	విజయవాడ	గాజువాక	16.00	29-Nov-22
GLN2288648	పట్ట లక్ష్మణ రావు	ఎపి	విజయవాడ	గాజువాక	36.40	29-Nov-22
GLN1574369	సీతా మహాలక్ష్మి మాసిముక్కు	ఎపి	విజయవాడ	గాజువాక	17.50	29-Nov-22
GLN2150353	అనుపిండి ఫణి కుమారు	ఎపి	విజయవాడ	గాయత్రినగరు	30.10	30-Nov-22
GLN2131489	నామాల కల్పన	ఎపి	విజయవాడ	గాయత్రినగరు	18.00	30-Nov-22
GLN2275416	వాసన రాజశేఖరు	ఎపి	విజయవాడ	గాయత్రినగరు	81.00	30-Nov-22
GLN1757254	షేక్ ఖాదర్‌బాష	ఎపి	విజయవాడ	గిద్దలూరు	23.20	30-Nov-22
GLN2315149	షేక్ అబ్దుల్ మునాఫ్	ఎపి	విజయవాడ	గిద్దలూర్	143.80	30-Nov-22
GLN2315283	షేక్ అబ్దుల్ మునాఫ్	ఎపి	విజయవాడ	గిద్దలూర్	227.60	30-Nov-22
GLN2140553	సుండాల రవికుమార్	ఎపి	విజయవాడ	గిద్దలూర్	21.10	30-Nov-22
GLN2151634	సుండాల రవికుమార్	ఎపి	విజయవాడ	గిద్దలూర్	33.80	30-Nov-22
GLN2292051	జంగం వ్యాలెట్ దినాకర్	ఎపి	విజయవాడ	కాకినాడ	28.00	29-Nov-22
GLN2237118	వర్దిపర్తి లోవ బాబు	ఎపి	విజయవాడ	కాకినాడ	17.20	29-Nov-22
GLN2309878	వర్తిపర్తి లోవ బాబు	ఎపి	విజయవాడ	కాకినాడ	11.46	29-Nov-22
GLN2064543	దొడ్లా హరిష్	ఎపి	విజయవాడ	కర్నూల్	94.40	30-Nov-22
GLN2219991	దొడ్లా హరిష్	ఎపి	విజయవాడ	కర్నూల్	24.90	30-Nov-22
GLN2200687	గుత్తికొండ బాల మురళి క్రుష్ణ	ఎపి	విజయవాడ	లబ్బిపేట్	58.00	30-Nov-22
GLN2200691	గుత్తికొండ బాల మురళి క్రుష్ణ	ఎపి	విజయవాడ	లబ్బిపేట్	86.90	30-Nov-22
GLN2145259	గణపతి రాజు మాధవి	ఎపి	విజయవాడ	లలితనగర్	32.30	29-Nov-22
GLN1762995	కల్లెపల్లి క్రుష్ణారావు	ఎపి	విజయవాడ	లలితనగర్	15.90	29-Nov-22
GLN2285370	పిల్ల పవన్ కుమార్	ఎపి	విజయవాడ	లలిత నగర్	28.50	29-Nov-22
GLN2309357	జూటూరు నాగిరెడ్డి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	73.40	28-Nov-22
GLN2314920	ఎన్. స్వప్న	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	83.60	28-Nov-22
GLN2283904	పి. వంశి కిరణ్	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	48.00	28-Nov-22
GLN2245958	ఎస్. నబిరసూల్	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	87.00	28-Nov-22
GLN2217932	వి. సుధాకర రెడ్డి	ఎపి	విజయవాడ	మెయిన్ రోడ్	30.70	28-Nov-22
GLN2251681	మల్లికార్జున గుమ్మ	ఎపి	విజయవాడ	మార్కాపురం	19.30	28-Nov-22
GLN2240823	వల్లపునేని సౌరి రాజులు	ఎపి	విజయవాడ	మార్కాపురం	6.60	28-Nov-22
GLN2272895	దేవళ్ల అనిల్ కుమార్	ఎపి	విజయవాడ	నర్సారావుపేట్	8.20	30-Nov-22
GLN2229189	సయ్యద్ మనూర్	ఎపి	విజయవాడ	నర్సారావుపేట్	46.80	30-Nov-22
GLN2024504	పెనుమల్లి ప్రవీణ్ కుమార్	ఎపి	విజయవాడ	నెల్లూర్	17.20	30-Nov-22
GLN2226490	సోలింగర్ రామయ్య	ఎపి	విజయవాడ	నెల్లూర్	26.18	30-Nov-22
GLN2323675	యాలవాడి డేవిడ్	ఎపి	విజయవాడ	నెల్లూర్	80.23	30-Nov-22
GLN2212610	వొల్లిపల్లి సత్యనారాయణ	ఎపి	విజయవాడ	పార్వతిపురం	40.90	28-Nov-22
GLN2281790	మేడిబోయిన వీర వెంకట నాగ డి. ప్రసాద్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	61.80	28-Nov-22
GLN2333475	వేనం ఉదయ్ ప్రకాశ్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	30.70	28-Nov-22
GLN2346225	చల్లాకుల శేఖర్ నాయుడు	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	93.40	28-Nov-22
GLN2331937	జి. వెంకటేశ్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	37.90	28-Nov-22
GLN2249483	జుట్టూరు గంగ ప్రసాద్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	118.50	28-Nov-22
GLN2269214	టి. సయ్యద్ హుసేన్	ఎపి	విజయవాడ	రామచంద్రాపురం	79.00	28-Nov-22
GLN2293260	జోగ భాస్కర్ రావు	ఎపి	విజయవాడ	రాంనగర్	112.10	28-Nov-22
GLN2342462	బచ్చు రవి రామ ప్రసన్న కృష్ణ ప్రభు	ఎపి	విజయవాడ	రావుపాలెం	37.00	29-Nov-22
GLN2232392	పలేటి శ్రీనివాస రావు	ఎపి	విజయవాడ	సత్యనారాయణ	34.80	29-Nov-22
GLN2011156	యాకూబ్ దూదేకుల	ఎపి	విజయవాడ	సత్యనారాయణ	58.60	29-Nov-22
GLN2095668	అభిషేక్ ముయిద	ఎపి	విజయవాడ	సీతమ్మడ్	31.80	29-Nov-22
GLN2286410	అభిషేక్ ముయిద	ఎపి	విజయవాడ	సీతమ్మడ్	90.10	29-Nov-22
GLN2232316	గొల్ల పాండురంగారావు	ఎపి	విజయవాడ	సీతమ్మడ్	9.90	29-Nov-22
GLN2248589	సాసుపల్లి రాజ్‌కుమారి	ఎపి	విజయవాడ	సీతమ్మడ్	12.00	29-Nov-22
GLN2334495	సాసుపల్లి రాజ్‌కుమారి	ఎపి	విజయవాడ	సీతమ్మడ్	12.20	29-Nov-22
GLN2220514	గొట్టం గణపతి	ఎపి	విజయవాడ	తాడెపల్లిగూడెం	17.40	30-Nov-22
GLN2318098	ఆకుల ప్రణయ మూర్తి	ఎపి	విజయవాడ	తణుకు	28.70	30-Nov-22
GLN2171200	చిట్టూరి శ్రీనివాస్	ఎపి	విజయవాడ	తణుకు	31.10	30-Nov-22
GLN2194362	చిట్టూరి శ్రీనివాస్	ఎపి	విజయవాడ	తణుకు	51.40	30-Nov-22
GLN2324396	కె. చిన్నబాబు	ఎపి	విజయవాడ	తణుకు	62.10	30-Nov-22
GLN2297987	పులిరెడ్డి దశరథ రామకృష్ణ	ఎపి	విజయవాడ	తణుకు	58.50	30-Nov-22
GLN2235472	తోట రమ్య	ఎపి	విజయవాడ	తెనాలి	42.20	30-Nov-22
GLN2333740	చల్లా గిరిధర్ రెడ్డి	ఎపి	విజయవాడ	విద్యానగర్	72.20	29-Nov-22
GLN1804570	చుక్క కిరణ్ బాబు	ఎపి	విజయవాడ	విద్యానగర్	13.30	29-Nov-22

బిడ్డరుదారులను వారి ఫోటో గుర్తింపు, సంతకం మరియు చిరునామా రుజువుల కాపీలను వెరిఫికేషన్ కొరకు వాటి ఒరిజినల్స్‌తోసహా రెండు ఫోటోగ్రాఫులను వేలం తేదీన దాఖలుచేయవలసిందిగా కోరబడుచున్నది. బ్యాంకు బిడ్డరుదారులకు ఏదేని నోటీసు ఇవ్వకుండానే వేలం వేదిక/తేదీ/వేలం సమయంను మార్చు లేదా రద్దుచేయు అధికారాలను కలిగియుంటారు.

వేలం ప్రక్రియ ఖర్చు కస్టమర్ ఖాతా నుండి డెబిట్‌చేయబడుతుంది. ఖాతాలోకి చెల్లించాల్సిన మొత్తాలు వేలం ద్వారా రాబట్టిన మొత్తాలతో సంతృప్తిచెందనిచో, మిగతా మొత్తాలను కస్టమర్ నుండి రాబట్టు అధికారాలు బ్యాంకు కలిగియుంటుంది.

వేలం యొక్క నియమాలు& నిబంధనలకు సంబంధించి ఏవేని తదుపరి వివరాల కొరకు, దిగువ పేర్కొన్న వ్యక్తులను సంప్రదించాల్సిందిగా మిమ్ములను కోరబడుచున్నది.

కొటక్ మహీంద్రా బ్యాంక్ లిమిటెడ్
Ph - 9160017918

సంపాదకీయం

జన విస్ఫోటనం

ప్రపంచ జనాభా 800 కోట్లకు చేరడం మానవాళి చరిత్రలో ఓ మైలురాయి. భూగోళం మీద జీవం ఉనికి ప్రారంభమైనప్పటి నుండి ఈ స్థాయిలో పురోగతి సాధించిన మరో జీవి లేదనడం అతిశయోక్తి కాదు. జంతువుల్లో జంతువుగా మనుగడ కోసం పోరాడిన స్థితి నుండి బుద్ధిజీవిగా మారేంత వరకు మానవజాతి సాగించిన ఈ ప్రయాణం అనితర సాధ్యం! ఈ క్రమంలోనే భూగోళమంతా మనుషులు విస్తరించారు. భిన్న వాతావరణ పరిస్థితులను, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొని నిలిచారు. అయితే, ఈ విస్తరణ భూగోళమంతా ఒకే మాదిరి జరగలేదు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా జరిగింది. మనుగడ పోరాటంలో భాగంగా మనిషి సాగించిన వలసలూ జనాభా సంఖ్యను ప్రభావితం చేశాయి. నాగరికత పెరిగిన తరువాత, మానవ జీవితంలో లాభ, నష్టాల లెక్కలు అడుగుపెట్టిన తరువాత పేదరికం కూడా కుటుంబాలలో సభ్యుల సంఖ్యను ప్రభావితం చేసింది. సంతానం ఎక్కువుంటే సంపాదించే వారి సంఖ్య పెరుగుతుందని అనుకోవడం ఇప్పటికీ వింటూనే ఉంటాం. ఐక్యరాజ్య సమితి తాజాగా విడుదల చేసిన నివేదిక కూడా ఇదే విషయాన్ని చెబుతోంది. పేద దేశాల్లో జనాభా గరిష్ట స్థాయిలో పెరుగుతూ ఉంటే, ధనిక దేశాల్లో దీనికి భిన్నమైన స్థితి! 800 కోట్ల జనాభాలో ఆసియా, ఆఫ్రికా దేశాలదే సింహభాగం. దానిలోనూ మన దేశానిదే పైచేయి. గడిచిన పన్నెండేళ్లలో భారత్‌లో 17.7 కోట్ల మంది పెరగగా, చైనాలో 7.3 కోట్ల మంది పెరిగారని ఐక్యరాజ్యసమితి పేర్కొంది. ఇదే ఊపులో మరో ఏడాదికి జనాభాలో చైనాను అధిగమించి మన దేశం మొదటి స్థానంలో నిలవనుంది. 2050 నాటికి 170 కోట్ల జనాభాతో భారత్ తొలి స్థానానికి, అదే సమయంలో చైనా జనాభా 130 కోట్లకు పరిమితం కానుందని అంచనా! ప్రపంచ జనాభా 2037 నాటికి 900 కోట్లకు, 2058 నాటికి వెయ్యి కోట్లకు, 2080 నాటికి 1400 కోట్లకు చేరుతుందని భావిస్తున్నారు.

జనాభా ఈ స్థాయికి చేరుకోవడం మానవాళికి వరమా..శాపమా? ప్రభుత్వాలు ఎటువంటి విధానాలు అవలంభించాలన్నది చర్చనీయాంశంగా మారింది. జనాభా విస్ఫోటనం ఒకప్పుడు తీవ్ర ఆందోళన కలిగించే అంశం. ఇప్పుడూ ఆ పరిస్థితి ఉందా అంటే జవాబు చెప్పడం కష్టం. భూగోళాన్ని యూనిట్‌గా తీసుకుని చూస్తే జనాభా పెరుగుతోందన్నది ఒక వాస్తవం! అయితే, అన్ని దేశాలకూ ఇది ఒకేమాదిరి వర్తించదు. పొరుగు దేశమైన చైనానే దీనికి ఉదాహరణ! ఒకప్పుడు వన్ ఆర్ నన్ నినాదం ఇచ్చిన ఆ దేశ ప్రభుత్వం ఇప్పుడు ఒకరు, లేదా ఇద్దరు అంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. కొన్ని దేశాల్లో పిల్లలను ఎక్కువగా కనేవారికి అక్కడి ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్న పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మన దేశంలో యువకుల సంఖ్య అత్యధికంగా ఉంది. మరో యాభై ఏళ్ళ తరువాత ఇదే స్థితి ఉంటుందన్న గ్యారంటీ లేదు. మన దేశంలో ఒకప్పుడు సంతానోత్పత్తి రేటు 5కు పైగా ఉండగా, ఇప్పుడది 2.2కు తగ్గింది. చైనాలో ఇది 1.7గా ఉంది. భారత్, చైనాలలోనే కాదు. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఇదే విధమైన ధోరణి కనపడుతోంది. 1963లో సగటున 5.3గా సంతానోత్పత్తి రేటు ఉండగా 1990కి 3.3కు 2020కి 2.3కు తగ్గింది.

'ప్రపంచం మన అవసరాలకు సరిపడినంతా ఉంది. కానీ, మన అత్యాశకు సరిపడినంత కాదు' అన్న మహాత్మాగాంధీ మాటలు ఇక్కడ ప్రస్తావనార్హం. పెట్టుబడిదారీ విధానం అనివార్యంగా పెంచి పోషించే అసమానతలు పేదరికంలోనే కాదు, జనాభా విస్తరణలోనూ ప్రస్ఫుటమౌతాయి. దేశాల వలస విధానాలు వారి ప్రయోజనాల కోసమే రూపొందుతాయి. పేద దేశాల్లో పెరుగుతున్న జనాభానే పెట్టుబడిదారులు ముడిసరుకుగా మార్చుకుంటారు. సమస్త భూగోళాన్ని, ప్రకృతిని దోచుకుంటూ లాభాల పంట పండిస్తారు. హద్దుల్లేని ఈ దోపిడి మానవాళితో పాటు సమస్త జీవరాశి ఉనికినే ప్రమాదంలో పడేస్తున్నా వారి వైఖరిలో మార్పేమీ ఉండదు. పెట్టుబడిదారీ విధానానికి ప్రత్యామ్నాయంగా వచ్చే సోషలిస్టు సమాజంలో దోపిడి ఉండదు. అంతరాలు మాయమవుతాయి కాబట్టి బతుకు భయం ఉండదు. పిల్లలను కనాలా..వద్దా అన్నది భార్యాభర్తలే నిర్ణయించుకుంటారు. అటువంటి సమాజమే జనాభా సమస్యకు స్థిరమైన పరిష్కారాన్ని చూపుతుంది.

మహనీయుల మాట

ఈ దేశం, సమాజం మగవాళ్ల గుత్త సొత్తుగా భావిస్తున్నారు. అది తప్పు. మగవాళ్లు ఇప్పటి దాకా స్త్రీలకు చెందాల్సినదంతా హరించి వేస్తూనే వచ్చారు.

- ముజఫర్ అహ్మద్,
తొలి తరం కమ్యూనిస్టు

రిజర్వేషన్లు .. పాలకుల పన్నాగాలు ...

విశ్లేషణ

"రాజకీయాలలో మనిషికి ఒక ఓటు, ఓటుకు ఒక విలువ అనే సూత్రాన్ని గుర్తించబోతున్నాము. కానీ మన సామాజిక, ఆర్థిక జీవితాలలో మనుషులందరిదీ ఒకే విలువ అనే సూత్రాన్ని అంగీకరిస్తున్నామా? ఎంత కాలం ఈ వైరుధ్యాల జీవితం? ఈ అసమానతలను వీలైనంత త్వరగా అంతం చేయాలి."

- డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, 1950 జనవరి 26.

మనుధర్మం ఆధారంగా చాతుర్వర్ణ వ్యవస్థ భావజాలంతో దేశాన్ని పాలిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలకు సామాజిక ప్రాతిపదికన రిజర్వేషన్లు వుండడం మొదటి నుండి ఇష్టం లేదు. సామాజిక అసమానతలు గుర్తిస్తే అసమానతలకు కారణాలను విశ్లేషించాలి. అప్పుడు హిందూత్వ నగ్నరూపాన్ని ప్రజలు గుర్తిస్తారు. అందుకే కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండకూడదనేది హిందూత్వ శక్తుల వాదన. అనాగరిక భావజాలంతో ఆధునిక పరిజ్ఞానాన్ని మేళవించి, అనేక ద్వంద్వ ప్రమాణాలతో ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న ఆర్ఎస్ఎస్ ...కుల వ్యవస్థను కొనసాగిస్తూనే మత రాజ్యాన్ని స్థాపించాలనుకుంటుంది. ఒకే మతం, ఒకే దేశం, ఒకే జాతి లాంటి నినాదాలతో ప్రజల మద్దతును పొందాలనుకుంటుంది.

వి. రాంభూపాల్

ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించడం సమంజసమే అని అత్యున్నత న్యాయస్థానం గత సోమవారం తీర్పు ఇచ్చింది. ఐదుగురు న్యాయమూర్తుల్లో ముగ్గురు అనుకూలంగాను, మరో ఇద్దరు భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ ఇద్దరిలో అప్పటి ప్రధాన న్యాయమూర్తి కూడా వున్నారు. ఈ రిజర్వేషన్లు పొందడానికి ప్రభుత్వం నిర్ణయించిన ఆర్థిక ప్రాతిపదిక సమంజసమేనా? ఇది నిజంగా అగ్రకులాల్లోని అర్హులకా? అనర్హులకా? ప్రభుత్వ రంగం పెద్దఎత్తున ప్రైవేటీకరించబడుతున్న ఈ స్థితిలో రిజర్వేషన్ల వల్ల ప్రయోజనం ఎంత? అగ్ర కులాల్లో కాని, మొత్తం సమాజంలో కాని ఆర్థిక, సామాజిక అణచివేతకు కారణాలు ఏమిటి? అనే ప్రశ్నలు సహజంగానే చర్చనీయాంశం అయ్యాయి. 2019 నుండి పెండింగ్‌లో వున్న ఈ సమస్యపై కొద్ది రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా తీర్పు రావడం వెనుక రాజకీయ ప్రయోజనాలు ఏమీలేవు అనుకోగలమా?

బిజెపి నాయకత్వం లోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత 2019 జనవరిలో 103వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్థిక వెనుకబాటు తరగతులకు 10 శాతం రిజర్వేషన్లు ప్రకటించింది. విద్యా, ఉద్యోగ నియామకాల్లో ఈ పది శాతం కోటాను అమలు చేయాలని నిర్ణయించింది. సామాజిక అసమానత ప్రాతిపదికగా వున్న రిజర్వేషన్లను, ఆర్థిక అసమానత ప్రాతిపదికగా కూడా అమలు చేయవచ్చు అని ఈ తీర్పు ప్రకటించింది. అగ్రకులాల్లో వుండే పేదలకు ప్రత్యేక సదుపాయం కల్పించడం సరైందే. నిజంగానే ఆ ఆర్థిక వెనుకబాటును రూపుమాపాలనుకుంటే ప్రస్తుతం పాలకులు అమలు చేస్తున్న అనేక విషయాల్లో మౌలిక మార్పులు రావాలి. అది చేయకుండా కేవలం రిజర్వేషన్ల ద్వారా మాత్రమే ఏదో పరిష్కరిస్తున్నామంటే అది పేదలను చీల్చడానికి, వారి ఐక్యతను దెబ్బ తీసి మరింత కాలం ఆర్థిక, సామాజిక అణచివేతను కొనసాగించడానికి పాలక వర్గాలు చేస్తున్న కుట్రగా భావించాలి. కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలు అమలు చేస్తున్న కేంద్ర పాలకులు నిత్యం ప్రజల ఐక్యతకు విఘాతం కలిగించే ఎత్తులు వేస్తూనే వున్నారు.

హిందూత్వ శక్తులు - రిజర్వేషన్లు

మనుధర్మం ఆధారంగా చాతుర్వర్ణ వ్యవస్థ భావజాలంతో దేశాన్ని పాలిస్తున్న ఆర్ఎస్ఎస్, బిజెపి నేతలకు సామాజిక ప్రాతిపదికన రిజర్వేషన్లు వుండడం మొదటి నుండి ఇష్టం లేదు. సామాజిక అసమానతలు గుర్తిస్తే అసమానతలకు కారణాలను విశ్లేషించాలి. అప్పుడు హిందూత్వ నగ్నరూపాన్ని ప్రజలు గుర్తిస్తారు. అందుకే కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు ఉండకూడదనేది హిందూత్వ శక్తుల వాదన. అనాగరిక భావజాలంతో ఆధునిక పరిజ్ఞానాన్ని మేళవించి, అనేక ద్వంద్వ ప్రమాణాలతో ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న ఆర్ఎస్ఎస్... కుల వ్యవస్థను కొనసాగిస్తూనే మత రాజ్యాన్ని స్థాపించాలనుకుంటుంది. ఒకే మతం, ఒకే దేశం, ఒకే జాతి లాంటి నినాదాలతో ప్రజల మద్దతును పొందాలనుకుంటుంది. మరోవైపు భారత రాజ్యాంగం వారి భావజాల విస్తరణకు ఆటంకంగా వుంది. అందుకే వారు రాజ్యాంగంపై, అందులోని కీలక అంశాలైన లౌకికతత్వం, ఫెడరల్ వ్యవస్థ, సామాజిక న్యాయం, శాస్త్ర విజ్ఞాన పరిశోధన లాంటి వాటిపై అనేక రూపాల్లో దాడులు చేస్తున్నారు. అనేక తరాలుగా హిందూత్వ భావజాలంతో తీవ్రమైన సామాజిక అణచివేతకు గురైన దళితులు, ఉపశమనం కోసం మతం మారితే వారికి దళిత రిజర్వేషన్లు అమలు చేయరాదని మత కోణం నుండే బిజెపి వాదిస్తున్నది.

'మానవులంతా సమానంగా గుర్తించబడలేదు' అని మనుధర్మశాస్త్రం 1వ స్మృతి- 31వ శ్లోకం చెబుతుంది. అలాగే 'అగ్రవర్ణాలకు సేవ చేయడం శూద్రుల బాధ్యత, శూద్ర కులాలు చదవకూడదు, శూద్రులు వేదం వింటే చెవుల్లో సీసం కాసి పోయాలి, వేదం పలికితే నాలుక కత్తిరించాలి' ఇలాంటి అనేక భాష్యాలతో శూద్ర, అతి శూద్ర కులాలను బానిసలుగా చేసుకొని ఆర్థికంగా దోచుకుంటూ, సామాజికంగా అణచివేసి, చదువుకు, విజ్ఞానానికి శ్రమజీవులను దూరం చేసింది అగ్రవర్ణ బ్రాహ్మణాధిపత్యం.

వందేళ్ళకు పైబడ్డ రిజర్వేషన్ల చరిత్ర

దేశాన్ని బ్రిటీష్ వారు పరిపాలించే క్రమంలో వారి వ్యాపార ప్రయోజనాల కోసమైనా ప్రజలకు చదువు చెప్పాల్సి వచ్చింది. పరిమిత విజ్ఞానాన్నయినా శ్రామిక జనం పొందే అవకాశం వచ్చింది. ఈ క్రమంలోనే సమాజం నుండి సాంఘిక సమానత్వ అంశం ముందుకు వచ్చింది. 1882లో హంటర్ కమిషన్ ముందు జ్యోతిరావ్ పూలే హాజరై శూద్ర, పంచమ కులాలకు విద్యా, ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్లు ఉండాలని వాదించారు. 1902లో మహారాష్ట్ర లోని కొల్హాపూర్ సాహు మహారాజ ఆస్థానంలో బ్రాహ్మణేతరులకు విద్యా, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు ఆధారాలు వున్నాయి. దక్షిణ భారతదేశంలో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న క్రమంలోనే విద్యా, ఉపాధి కోసం పోరాటాలు జరిగాయి. గురజాడ, కందుకూరి, ముఖ్యంగా పెరియార్ ఇ.వి. రామస్వామి నాయర్ నడిపిన అనేక పోరాటాల వల్ల నాటి మద్రాసు రాష్ట్రంలో ఎస్.సి, ఎస్.టి, క్రిస్టియన్లతో సహా వెనుకబడిన కులాలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించబడ్డాయి. బి.సి ల సమస్యలపై దేశంలో మొదటి సారిగా 1921లో నియమించిన మిల్లర్ కమిటీ మైసూర్ సంస్థానంలో, 1935లో కేరళ ప్రాంతంలోని ట్రావెన్‌కోర్ సంస్థానంలో ఈ రకమైన రిజర్వేషన్ సదుపాయాలు కల్పించాల్సి వచ్చింది.

స్వాతంత్ర్యానంతరం...

జాతీయోద్యమంలో భాగంగా ప్రజలు ఒకవైపు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే, మరోవైపు దేశంలోని కులవివక్ష, వెట్టిచాకిరి, ఆర్థిక దోపిడి లాంటి రుగ్మతలకు వ్యతిరేకంగా సామాజిక ఉద్యమాలు సాగించారు. సహజంగానే వీటిలో కమ్యూనిస్టులు, మానవతావాదుల చొరవ కీలకంగా వుంది. తరతరాలుగా అణచివేతకు, సాంఘిక వివక్షకు గురైన అత్యధికమంది ప్రజలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడం ద్వారానే దేశం అభివృద్ధి సాధించగలదని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. ఈ నేపథ్యం నుండే స్వాతంత్ర్యానంతరం సామాజిక రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా కల్పించారు. ఇలా పది సంవత్సరాలు ప్రత్యేక అవకాశాలు కల్పించడం ద్వారా సాంఘిక సమానత్వం సాధించడానికి తోడ్పడుతుందని రాజ్యాంగ నిర్మాతలు భావించారు. భూస్వామ్య భావజాలం, మనువాద సిద్ధాంతం బలంగా తలలో నింపుకున్న శక్తులు ప్రారంభం నుండే రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ వచ్చారు. రిజర్వేషన్లు రాజ్యాంగం లోని ఆర్టికల్ 15(1)కి వ్యతిరేకమని 70 ఏళ్ళ క్రితమే కోర్టుకు వెళ్లారు. రాజ్యాంగం లోని సమాన సూత్రాలకు రిజర్వేషన్లు విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దీంతో రిజర్వేషన్ల అమలు కోసం రాజ్యాంగానికి మొట్టమొదటి సవరణ చేయాల్సి వచ్చింది. భూ సమస్యను పరిష్కరించి, ప్రభుత్వ రంగాన్ని విస్తరింపచేయాల్సిన పాలకులు గ్రామీణ భూస్వామ్య వర్గంతో పెట్టుబడిదారులు రాజీపడి సామాజిక, ఆర్థిక అణచివేతను కొనసాగించారు.

రిజర్వేషన్లు అవసరం లేదా?

సాంఘిక, ఆర్థిక సమానత్వం సాధించేవరకు రిజర్వేషన్లు అవసరం. 75 ఏళ్ళ స్వాతంత్ర్యం తరువాత కూడా కులం పేరుతో దాడులు, అసమానతలు ఎదుర్కొంటున్న దళిత, గిరిజనులు అనేక రంగాల్లో వెనుకబడ్డారు. విద్య, ఉపాధిలో తీవ్ర అసమానతలకు గురౌతున్నారు. ఏదో ధర్మం చేసినట్లు జన సంఖ్యతో సంబంధం లేకుండా ఈ వర్గాలకు శాతాల లెక్కన రిజర్వేషన్లు ఇస్తున్నారు. చేతివృత్తులు, బలహీన కులాలకు చెందిన అత్యధిక మంది సామాజిక సేవారంగాల్లో పనిచేసేవారు. సాంకేతిక మార్పులు, ప్రభుత్వాల విధానాలు వీరి పరిస్థితిని తీవ్రంగా దిగజార్చాయి. బి.సి రిజర్వేషన్లకు కూడా రాజ్యాంగబద్ధంగా హక్కు కల్పించాలని అనేక పోరాటాలు జరిగాయి. 1976లో జనతా ప్రభుత్వం బి.పి.మండల్ అధ్యక్షతన వేసిన కమిషన్ సిఫార్సుల ఆధారంగా జనతాదళ్ ప్రభుత్వం 1990 ఆగస్టు 17న బి.సి కులాలకు విద్యా, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు ప్రకటించింది. దీన్ని సహించలేని ఆర్ఎస్ఎస్, సంఘపరివార్ సంస్థలు మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా కమండల్ ను లేవదీశారు. రథయాత్రలు, ఏక్తా యాత్ర, అయోధ్య రామమందిరం పేర్లతో మతోన్మాద చర్యలు చేపట్టారు. దేశమంతటా ముఖ్యంగా విద్యాలయాల్లో హింసను రెచ్చగొట్టారు.

ఓబిసి రిజర్వేషన్లు

వైద్య కళాశాలల్లో ప్రవేశానికి దేశవ్యాప్తంగా ఒకే ప్రవేశ పరీక్ష (నీట్) అమలు చేయాలని 2016లో సుప్రీంకోర్టు చెప్పింది. ఈ అడ్మిషన్లల్లో 15 శాతం అండర్ గ్రాడ్యుయేట్ సీట్లు, 50 శాతం పోస్ట్ గ్రాడ్యుయేట్ సీట్లు అఖిల భారత కోటాకు ఇవ్వాలని ఈ తీర్పు ప్రకటించింది. ఇది నేరుగా రాష్ట్రాల హక్కులను కాలరాయడమే. ఈ విధానం రాజ్యాంగంలోని ఫెడరల్ విధానానికే వ్యతిరేకం.

ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు

విద్యా, ఉపాధి రంగాల్లో ప్రభుత్వ రంగానిది కీలక పాత్ర వున్న కాలంలో రిజర్వేషన్ల ప్రయోజనం కొద్దిమేరకైనా వుండేది. ప్రైవేటీకరణ ఒక ప్రళయంలాగా సాగుతున్న ఈ పరిస్థితుల్లో రిజర్వేషన్లు ఎంత మేరకు ఒడ్డుకు ఎక్కించగలవు? ప్రభుత్వ పెట్టుబడి, ప్రభుత్వ రాయితీలు, పన్ను మినహాయింపులు, ప్రభుత్వ రక్షణ లాంటి అనేక సదుపాయాలు పొందుతున్న కార్పొరేట్ సంస్థలు రిజర్వేషన్లు కలిపిస్తే ప్రతిభ దెబ్బ తింటుందనే చిలుక పలుకులు పలుకుతున్నాయి. బయటకు కనిపించే నాగరికత అంతా సామాజిక, ఆర్థిక అసమానతల ముందు దిష్టిబొమ్మ లాగా మారుతుంది. దీని నుండి బయట పడడానికి ఒక ఉపశమనంగా రిజర్వేషన్లను వివిధ తరగతులు కోరుకుంటున్నాయి. పాలకుల విధానాల వల్ల ఏర్పడి, కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక అణచివేతకు ఈ రిజర్వేషన్లు మాత్రమే పరిష్కారం కాదు. అసమానతలకు, దోపిడికి గురౌతున్న శక్తుల మధ్య ఐక్యత పెంచడం, సర్వ సమస్యలకు మూలమైన వ్యవస్థ సమూల మార్పుకోసం పోరాడడం ద్వారానే విముక్తి సాధించగలం. అందుకు ప్రగతిశీల శక్తులు కృషి చేయడమే పరిష్కారం.

/వ్యాసకర్త : సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు/

అంతర్జాతీయం

లూలా గెలుపు ప్రాముఖ్యత

ఎం.వి.ఎస్. శర్మ

గత దశాబ్దంలో ప్రపంచంలో పలు దేశాల్లో మితవాద, అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలు అధికారంలోకి రావడం ఒక ధోరణిగా కనిపించింది. అమెరికాలో ట్రంప్, ఇండియాలో మోడీ, ఫిలిప్పీన్స్‌లో డుటార్టె, బ్రెజిల్ లో బోల్సనారో ఆ విధంగా వచ్చినవారే. ఇప్పుడు బ్రెజిల్ లో మళ్ళీ అభ్యుదయ, వామపక్ష, మధ్యేవాద శక్తులు అధికారం లోకి రావడం చూస్తే గత దశాబ్దపు ట్రెండ్ మారబోతోందనిపిస్తోంది. ఐతే మళ్ళీ మితవాద శక్తులు బ్రెజిల్ లో పుంజుకోకుండా ఉండాలంటే విశాల ప్రాతిపదికన పేద తరగతులను, మధ్యతరగతి లోని అభ్యుదయ శక్తులను సమీకరించి వారిని ఐక్యంగా నిలబెట్టవలసి వుంటుంది. జెండర్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయవలసి వుంటుంది. సాంస్కృతికంగా అభ్యుదయ భావాలు గల బ్రెజిల్ సమాజంలో ఆధిక్యత సాధించేలా గట్టి కృషి చేయవలసి వుంటుంది.

బ్రెజిల్ లో ప్రజాస్వామ్యం పైచేయి సాధించింది. అక్టోబర్ 30న జరిగిన రెండో రౌండ్ ఎన్నికలలో ప్రస్తుత అధ్యక్షుడు, నియంత అయిన బోల్సనారో ఓటమి పాలయ్యాడు. గతంలో రెండు సార్లు బ్రెజిల్ అధ్యక్షుడిగా వ్యవహరించిన లూలా విజయం సాధించాడు. వామపక్ష పార్టీ అయిన 'వర్కర్స్ పార్టీ' (పి.టి) నాయకుడు లూలా పూర్తి పేరు లూయిజ్ ఇనాసియో లూలా డ సిల్వా.

బోల్సనారో హయాంలో బ్రెజిల్ ప్రజానీకం పచ్చి మితవాద రాజకీయాలతో నలిగిపోయారు. ప్రజాస్వామ్య వ్యవస్థల్ని నాశనం చేయడానికి నిరంతరం ప్రయత్నించాడు బోల్సనారో. స్త్రీల పట్ల అమిత ద్వేషాన్ని, మానవత్వ విలువల యెడల తీవ్ర వ్యతిరేకతను ప్రదర్శించాడు. తుపాకి సంస్కృతి రాజ్యం ఏలింది. బ్రెజిల్ లోని మురికివాడలలో నివసించే పేదలను నేరస్తులుగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులుగా చిత్రీకరిస్తూ వారిపై దమనకాండ ప్రయోగించాడు బోల్సనారో. పర్యావరణ పరిరక్షణ పట్ల ఏ మాత్రమూ బాధ్యత లేకుండా అమెజాన్ అడవుల విధ్వంసానికి పూనుకున్నాడు. ఈ మారు బోల్సనారో గనుక గెలిచి వుంటే దేశాన్ని పూర్తి మిలిటరీ పాలన కిందకు తీసుకువచ్చేవాడు. ఒకప్పుడు బలంగా ఉండిన ఫెడరల్ వ్యవస్థను పూర్తిగా కేంద్రీకృత పాలనగా దిగజార్చి వుండేవాడు. సుప్రీం కోర్టును కూడా తన తాబేదారులతో నింపి పౌర హక్కులను పూర్తిగా కాలరాసి వుండేవాడు. కాని బ్రెజిల్ ప్రజానీకం ప్రదర్శించిన చైతన్యం బోల్సనారోను ఓడించింది. ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చింది.

లూలా నాయకత్వంలో 2003-2014 మధ్య కాలంలో వామపక్ష-మధ్యేవాద ప్రభుత్వం పేదరికాన్ని గణనీయంగా తగ్గించగలిగింది. సామాజిక, పౌర హక్కుల్ని విస్తరించింది. మళ్ళీ ఇప్పుడు లూలా అధ్యక్షుడు కావడం అంటే నల్లజాతి ప్రజలు అధికశాతంగా ఉన్న బ్రెజిల్ కార్మికవర్గానికి తోడు దొరికినట్లు అవుతుంది. పురుషాధిక్యత ప్రభావం ఎక్కువగా ఉన్న బ్రెజిల్ లో మహిళలకు పెద్ద దిక్కుగా వ్యవహరించే ప్రభుత్వం ఏర్పడుతుంది. పౌరహక్కుల విస్తరణ, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు ప్రజాసంక్షేమంతోబాటు ప్రాధాన్యత పొందుతాయి. అభ్యుదయ భావాలుగల మధ్యతరగతి ఆలోచనలకు విలువ పెరుగుతుంది. సామాన్య ప్రజల భాగస్వామ్యాన్ని గణనీయంగా పెంచే విధంగా ప్రజాస్వామ్య సంస్కరణలను చాలా పెద్ద ఎత్తున ప్రవేశపెట్టిన ఘనత లూలా నాయకత్వంలోని గత ప్రభుత్వానికి ఉంది.

బోల్సనారో ప్రభుత్వం కోవిడ్ ముప్పు నుండి ప్రజలను కాపాడడంలో ఘోరంగా విఫలమైంది. ప్రజాస్వామ్యం మీద, శాస్త్ర విజ్ఞానం మీద, ప్రజాస్వామిక వ్యవస్థల మీద విపరీతంగా బోల్సనారో దాడి చేశాడు. మంత్రులుగా సైనికాధికారులను నియమించాడు. బోల్సనారో ప్రభుత్వం నిత్యమూ ఏదో ఒక అవినీతి కుంభకోణంలో మునిగి తేల్తూ వుండేది. ఈ పాలనను ప్రజానీకం తీవ్రంగా ద్వేషించారు. దాంతో ఈ మారు ఎన్నికల్లో లూలా చాలా భారీ విజయం సాధించగలుగుతాడన్న అంచనాలు ఏర్పడ్డాయి. ఐతే లూలా కు 51.9 శాతం ఓట్లు రాగా బోల్సనారో కు 48.1 శాతం ఓట్లు వచ్చాయి. కేవలం 3.8 శాతం తేడాతో లూలా గెలుపొందాడు. బ్రెజిల్ అధ్యక్ష ఎన్నికల చరిత్రలో ఇది అత్యంత స్వల్ప మెజారిటీ.

బ్రెజిల్ లో మితవాద శక్తులు ఎంత బలంగా వేళ్ళూనుకుని వున్నాయో దీనిని బట్టి తెలుస్తుంది. ప్రజల్లో వ్యతిరేకత తీవ్రంగా ఉన్నప్పటికీ బోల్సనారో దాదాపు సమానమైన ఓట్లు సాధించాడు. క్రైస్తవ మత ప్రచారకులు చాలా వేగంగా విస్తరించి మితవాద భావాల వ్యాప్తికి తోడ్పడ్డారు. సాంప్రదాయ పురుషాధిక్య భావనలను సమర్థిస్తూ అబార్షన్‌ను, గే వివాహాలను వ్యతిరేకిస్తూ, వాటినే ప్రధానమైన అంశాలుగా ఎన్నికల్లో ప్రచారం చేశారు. లూలా సైతానుతో ఒప్పందం కుదుర్చుకున్నాడని, లూలా గనుక గెలిస్తే చర్చిలను మూసివేస్తాడని ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా విపరీతంగా రాజకీయ హింస చెలరేగింది. సోషల్ మీడియాను ఉపయోగించుకుని బోల్సనారో మద్దతుదారులు పుకార్లను ప్రచారం చేశారు. హింసను రెచ్చగొట్టారు. బోల్సనారో స్వయంగా చేసిన విద్వేషపూరిత ప్రసంగాలు దీనికి దోహదం చేశాయి. పోలీసు యంత్రాంగం, మిలిటరీ అధికారులు, కార్పొరేట్లు బోల్సనారో కు అండగా నిలిచారు. ఎన్నికల ఫలితాలు లూలాకు అనుకూలంగా వచ్చినప్పటికీ మొదట్లో ఆ ఫలితాలను గుర్తించడానికి మితవాద శక్తులు నిరాకరించారు. ఐతే, బ్రెజిల్ లోని ప్రజాస్వామ్య వ్యవస్థలు ఇంకా బలంగా ఉన్నందువలన బోల్సనారో ఓటమిని అంగీకరించాల్సి వచ్చింది. లూలా అధ్యక్ష పదవీ కాలం 2023 జనవరి 1 నుండి మొదలు కానుంది.

లూలా ప్రభుత్వం ముందున్న సవాళ్ళు

బోల్సనారో హయాంలో ముందుకొచ్చిన విద్వేషపూరిత ఎజెండా స్థానే సామాజికాభివృద్ధి అంశాలపైన, దేశ ఆర్థిక స్థితిగతులపైన చర్చ జరగాలి. పార్లమెంటు ఉభయ సభల్లోనూ ఇప్పటికీ బలంగా ఉన్న మితవాద శక్తులు సృష్టించే ఆటంకాలను లూలా అధిగమించాల్సి వుంటుంది. విద్య, వైద్యం వంటి రంగాలలో ప్రమాణాలను మెరుగుపరచాల్సి వుంటుంది. పర్యావరణానికి సముచిత ప్రాధాన్యతను ఇవ్వవలసి వుంటుంది. ముఖ్యంగా ప్రస్తుత సంక్షోభ పరిస్థితుల్లో పేద, శ్రామిక ప్రజల కొనుగోలుశక్తిని గణనీయంగా పెంచేవిధంగా సంక్షేమ చర్యలు చేపట్టవలసి వుంటుంది. సంక్షేమం ప్రభుత్వాధినేతల దయాధర్మ భిక్షగా కాకుండా ప్రజల న్యాయమైన హక్కుగా ఉండాలి.

గత దశాబ్దంలో ప్రపంచంలో పలు దేశాల్లో మితవాద, అభివృద్ధి నిరోధక ప్రభుత్వాలు అధికారంలోకి రావడం ఒక ధోరణిగా కనిపించింది. అమెరికాలో ట్రంప్, ఇండియాలో మోడీ, ఫిలిప్పీన్స్‌లో డుటార్టె, బ్రెజిల్ లో బోల్సనారో ఆ విధంగా వచ్చినవారే. ఇప్పుడు బ్రెజిల్ లో మళ్ళీ అభ్యుదయ, వామపక్ష, మధ్యేవాద శక్తులు అధికారం లోకి రావడం చూస్తే గత దశాబ్దపు ట్రెండ్ మారబోతున్నది అనిపిస్తోంది. ఐతే మళ్ళీ మితవాద శక్తులు బ్రెజిల్ లో పుంజుకోకుండా ఉండాలంటే విశాల ప్రాతిపదికన పేద తరగతులను, మధ్యతరగతి లోని అభ్యుదయ శక్తులను సమీకరించి వారిని ఐక్యంగా నిలబెట్టవలసి వుంటుంది. జెండర్ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయవలసి వుంటుంది. సాంస్కృతికంగా అభ్యుదయ భావాలు గల బ్రెజిల్ సమాజంలో ఆధిక్యత సాధించేలా గట్టి కృషి చేయవలసి వుంటుంది.

మన దేశంలో...

ప్రస్తుతం భారతదేశంలో మోడీ నాయకత్వంలో కొనసాగుతున్న పచ్చి మితవాద ప్రభుత్వాన్ని ఓడించాలని కోరుకునేవారందరికీ బ్రెజిల్ ఎన్నికల ఫలితాలు ఉత్సాహాన్నిస్తాయి. మన దేశంలో పురోగామి శక్తులు బ్రెజిల్ ఎన్నికల అనుభవాలను, అక్కడ మితవాద శక్తులు ఆఖరు క్షణం వరకూ సాగించిన దారుణమైన కుట్రలను కూడా పరిశీలించాల్సి వుంటుంది. మితవాద, మతతత్వ శక్తులను ఓడించాలంటే కార్మిక వర్గం సాధించవలసిన ఐక్యతను, చైతన్యాన్ని, ప్రదర్శించాల్సిన చొరవను గుర్తించాలి. అవి అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. వాటితోబాటు సాంస్కృతిక రంగంలో కృషి, సామాజిక తరగతులలో కృషి, పురుషాధిక్యతపై పోరాటం, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలు కూడా ప్రాధాన్యత కలిగివున్నాయి.

మన దేశంలో కూడా గతంలో ఎమర్జెన్సీ వంటి తీవ్ర సవాళ్ళను అధిగమించి ప్రజాస్వామ్య శక్తులు విజయం సాధించిన అనుభవాలు ఉన్నాయి. దేశంలో తిరిగి ప్రజాస్వామ్యం పైచేయి సాధించాలని, మితవాద, మతతత్వ శక్తులను సాగనంపాలని ఆశిద్దాం. బ్రెజిల్ లో ప్రజాస్వామ్య శక్తుల విజయాన్ని స్వాగతిద్దాం. ★

జనవాక్యం

దళారుల ఉచ్చులో పడొద్దు!

రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం పడిగాపులు పడుతున్న నేపథ్యంలో కొంతమంది రాజకీయ దళారులు ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు గుంజుతున్నారు. ప్రభుత్వం కూడా ఇదిగో భర్తీ, అదిగో భర్తీ అంటూ ఊరింపు ప్రకటనలు చేయడం కూడా నిరుద్యోగుల్లో ఆశలు పెంచుతోంది. నిజానికి రాష్ట్రంలో ఉద్యోగ ఖాళీలు భర్తీ చేసే పరిస్థితి లేదు. ఉన్న ఉద్యోగులకు జీతాలు ఇచ్చేందుకు ప్రభుత్వం అప్పులు తీసుకురావడం చూస్తున్నాం. ఇంకా వివిధ శాఖల్లో బకాయిలు పేరుకు పోతున్నాయి. ఉద్యోగుల టి.ఎ., డి.ఎ. ల బకాయిలే ఆరు వేల కోట్ల రూపాయలు దాటిపోయాయి. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఇక ఉద్యోగాల భర్తీ ఎండమావే! నిరుద్యోగులు దళారుల ఉచ్చులో పడి మరిన్ని కష్టాలు కొని తెచ్చుకోవద్దు.

- జి.ఆర్

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

మాస్కులు తప్పనిసరి కాదు

● పౌర విమానయాన శాఖ

న్యూఢిల్లీ : కరోనా వైరస్ కేసులు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో ఇక నుంచి విమాన ప్రయాణంలో మాస్కులు తప్పనిసరికాదని కేంద్ర పౌర విమానయాన శాఖ బుధవారం ప్రకటించింది. అయినప్పటికీ ప్రయాణికులు వాటిని ధరించాలని తెలిపింది.

ఆప్ అభ్యర్థి కిడ్నాప్!

● నామినేషన్ ఉపసంహరణ

గాంధీనగర్ : గుజరాత్‌లో అపహరణకు గురయ్యాడని వార్తలు వచ్చిన ఆప్ అభ్యర్థి చివరికి బిజెపి ఒత్తిడితో తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. సూరత్ (తూర్పు) నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఆప్ అభ్యర్థి కంచన్ జరివాలా మంగళవారం మధ్యాహ్నం నుంచి కనిపించకుండా పోయారు. కంచన్‌ను బిజెపి కిడ్నాప్ చేసిందంటూ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌సహా ఆప్ నేతలు విమర్శించారు. బుధవారం మధ్యాహ్నం రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి బిజెపి నాయకులతో కలిసి వచ్చి కంచన్ తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు.

సాయంత్రంలోగా వివరణ లేదా లక్ష జరిమానా

● మోర్బి మున్సిపాలిటీకి గుజరాత్ హైకోర్టు ఆదేశం

గాంధీనగర్ : మోర్బి బ్రిడ్జి కూలిన ఘటన కేసులో రెండుసార్లు నోటీసులు జారీ చేసినా మోర్బి మున్సిపాలిటీ ఇంకా స్టేటస్ రిపోర్టు దాఖలు చేయకపోవడంతో గుజరాత్ హైకోర్టు బుధవారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సాయంత్రం 4:30లోగా నివేదిక సమర్పించాలని, లేకపోతే రూ.1 లక్ష జరిమానా కట్టాలని ఆదేశించింది. అక్టోబర్ 30న మోర్బి బ్రిడ్జి కూలిన ఘటనలో 135 మంది మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ కేసును హైకోర్టు సుమోటాగా స్వీకరించి విచారిస్తున్న సంగతి తెలిసిందే. వరుసగా రెండో రోజు బుధవారం కూడా విచారణ జరిగింది. సాయంత్రంలోగా నివేదిక ఇవ్వాలని ధర్మాసనం ఆదేశించింది. ఈ నెల 24 వరకూ గడువు ఇవ్వాలన్న మోర్బి మునిసిపాలిటీ తరపున న్యాయవాది అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది.

ఏడుగురిని ఉరి తీసిన కువైట్

కువైట్ సిటీ : కువైట్ ప్రభుత్వం బుధవారం ఏడుగురిని ఉరి తీసింది. వీరిలో ఇద్దరు మహిళలు కూడా వున్నారు. 2017 తర్వాత కువైట్‌లో ఉరిశిక్షలను అమలు చేయడం ఇదే ప్రథమం. ఉరి శిక్షకు గురైన వారిలో ముగ్గురు కువైట్ జాతీయులు, ఒక సిరియన్, ఒక పాకిస్తానీ వుండగా, మహిళల్లో ఇథియోపియన్, కువైట్ జాతీయురాలు వున్నారు.

కార్మిక కుటుంబాల కవాతు

దుర్గాపూర్ : పశ్చిమ బెంగాల్‌లోని దుర్గాపూర్‌లో వేలాదిమంది కార్మికులు భారీ కవాతు నిర్వహించారు. పరిశ్రమల్లో పెట్టుబడులను ఉపసంహరిస్తున్న కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని మమత బెనర్జీ ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పెద్దపెట్టున నినాదాలు చేశారు. దుర్గాపూర్‌లోని ఎస్‌పిఎస్ ఫ్యాక్టరీ నుంచి ప్రారంభమైన ర్యాలీ డిపిఎల్, ఎల్‌పిజి, సిసిబిఎల్ సహా 43 పరిశ్రమల మీదుగా వరేకోహ్ ఉక్కు ఫ్యాక్టరీ వరకూ సాగింది. రాష్ట్రంలో పారిశ్రామికంగా ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, ప్రజాస్వామ్య హక్కులను పునరుద్ధరించాలని నేతలు డిమాండ్ చేశారు. టిఎంసి, బిజెపి ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

ధరల నియంత్రణ పరిధిలోకి

అత్యవసర ఔషధాల జాబితా!

● రిటైలర్ల సగటు ధరల ఆధారంగా నిర్ధారణ

న్యూఢిల్లీ : సెప్టెంబర్‌లో విడుదలైన 'అత్యావశ్యక ఔషధాల జాబితా'ను ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వుల పరిధిలోకి తీసుకొస్తున్నామని కేంద్రం ప్రకటించింది. అత్యావశ్యక ఔషధాల జాతీయ జాబితాను (ఎన్‌ఎల్‌ఇఎం) కేంద్ర ఆరోగ్య శాఖ సెప్టెంబర్‌లో విడుదల చేసింది. ఈ జాబితా లోని ఔషధాలన్నీ ఇకపై ధరల నియంత్రణ ఉత్తర్వుల పరిధిలోకి రాబోతున్నాయి. రిటైలర్స్ సగటు ధర ఆధారంగా ఔషధ నియంత్రణ బోర్డు ధరల్ని నిర్ణయిస్తుంది. వీటి ప్రకారమే వినియోగదార్లకు జాబితాలోని ఔషధాల్ని విక్రయదార్లు అమ్మాల్సి ఉంటుంది. ఈ అంశంపై తాజాగా కేంద్రం ఒక గెజిట్ నోటిఫికేషన్ జారీచేసింది. ఇటీవల కొత్తగా 34 ఔషధాల్ని ఎన్‌ఎల్‌ఇఎం జాబితాలో చేర్చారు. దీంతో జాబితాలో ఔషధాల సంఖ్య 384కు చేరుకుంది. కేంద్రం జారీచేసిన గెజిట్ ప్రకారం, ఇకపై ఈ ఔషధాల్ని కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ధరకే అమ్మాల్సి ఉంటుంది. ఒక్కశాతం కంటే ఎక్కువ మార్కెట్ వాటా కలిగిన అన్నిరకాల జనరిక్ (బ్రాండెడ్ జనరిక్ ఔషధాల రిటైలర్స్‌కు తాజా నిబంధనలు వర్తిస్తాయి. చిన్న రిటైలర్ మార్జిన్‌ను కూడా జోడించి సీలింగ్ ధర నిర్ణయించనున్నారు. దీంతో ఇకపై మధు మేహం, క్యాన్సర్ చికిత్సల్లో ఉపయోగించే ఔషధాల ధరలు కిందికి దిగి వస్తాయని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. గర్భాశయ క్యాన్సర్‌కు ఔషధంగా వాడే హెచ్‌పివి వ్యాక్సిన్‌లను, సార్వత్రిక ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్‌లోనివి కూడా ధరల నియంత్రణ లోకి తీసుకురావాలని 'డిపిసిఒ' (ఔషధ ధరల నియంత్రణ ఉత్తర్వు) నోటిఫికేషన్ సూచించింది.

ఎయిర్‌ఫోర్స్ మాజీ మహిళా అధికారులకు పూర్తి పెన్షను

● ఢిల్లీ హైకోర్టులో చారిత్రాత్మక విజయం

న్యూఢిల్లీ : ఎయిర్ ఫోర్స్‌కు చెందిన 32 మంది మాజీ మహిళా అధికారులకు ఢిల్లీ హైకోర్టులో చారిత్రాత్మక విజయం లభించింది. ఐదేళ్ల షార్ట్ సర్వీస్ కమిషన్ కాలం కంటే ఎక్కువ కాలం ఎయిర్‌ఫోర్స్‌లో బాధ్యతలు నిర్వహించిన మహిళా అధికారులకు పూర్తి పెన్షన్ మంజూరు చేయాలని ఢిల్లీ హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఈ పూర్తి పెన్షన్ 20 ఏళ్ల పాటు సేవలందించిన అధికారులకు సమానం. ఈ 32 మంది మహిళా అధికారులు దాదాపుగా 12 ఏళ్ల పాటు కొనసాగారు. ఈ మహిళా అధికారుల్లో ముగ్గురు దేశ సేవలో తమ భర్తలను కోల్పోయి కారుణ్య ప్రాతిపదికన ఎయిర్‌ఫోర్స్‌లో చేరారు. బుధవారం ఢిల్లీ హైకోర్టు వీరికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఇందుకోసం 2020లో సుప్రీంకోర్టు ఇచ్చిన పూనియా కేసులో ఇచ్చిన తీర్పుపై ఆధారపడింది. సాయుధ బలగాల్లో మహిళా నియామకాల్లో వివక్షతో కూడిన నియమాలను, పద్ధతులను కలిగి ఉన్నాయని తీర్పులో కోర్టు పేర్కొంది. సుప్రీంకోర్టు తీర్పు తరువాత నుంచి సాయుధ బలగాల్లోకి మహిళాధి కారుల సంఖ్య పెరగడానికి మార్గం సుగమమైంది. ఇప్పుడు మహిళా అధికారులు పూర్తి కెరీర్ కాలం పాటు సేవలు అందించే అవకాశం కలిగి ఉన్నారు.

రాజస్థాన్ ఇన్‌ఛార్జి పదవికి మాకెన్ రాజీనామా

జైపూర్ : రాజస్థాన్ సీనియర్ నేత అజయ్ మాకెన్ రాష్ట్ర ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను బుధవారం అధిష్టానానికి పంపినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. గత సెప్టెంబర్‌లో ఎమ్మెల్యేలతో సహ తిరుగుబాటు ప్రకటించిన రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్‌పై అధిష్టానం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అజయ్‌మాకెన్ అసహనానికి గురయ్యారని, దీంతో ఇన్‌ఛార్జి పదవికి రాజీనామా చేశారని ఆ వర్గాలు తెలిపాయి.

2024 ఎన్నికల్లో పోటీ చేస్తున్నా : ట్రంప్

వాషింగ్టన్ : 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్లు అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ బుధవారం ప్రకటించారు. రిపబ్లికన్ల తరపున అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని అధికారికంగా కోరుతూ మార్ ఎ లాగో ఎస్టేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రకటన జారీ చేశారు.

సాంకేతికతతో పేదరిక నిర్మూలన

● టెక్ సమ్మిట్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : భారతదేశంలో పేదరిక నిర్మూలన కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఒక ఆయుధంగా వాడుతున్నామని ప్రధాని మోడీ అన్నారు. బుధవారం 25వ బెంగుళూరు 'టెక్ సమ్మిట్'ను ప్రధాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఇండోనేషియాలోని బాలి నుంచి వర్చువల్ వీడియో ద్వారా ప్రసంగించారు. "మొబైల్, డేటా విప్లవం భారత్‌లో స్మార్ట్‌ఫోన్‌ల విస్తరణకు సహాయపడింది. పట్టణాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో మరింత వృద్ధికి దారితీసింది. ప్రభుత్వ ఆన్‌లైన్ పోర్టల్స్‌లో విద్యార్థుల కోసం అనేక ఆన్‌లైన్ విద్యా కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. కరోనా సంక్షోభ సమయంలో తక్కువ డేటా ఖర్చులతో పేద విద్యార్థులు ఆన్‌లైన్ తరగతులకు హాజరు కావడానికి సహాయపడింది. ఇది కూడా లేకపోతే విద్యార్థులు రెండేళ్లపాటు విద్యకు దూరమయ్యేవారు. భారతదేశం పేదరికంపై సాగిస్తున్న యుద్ధంలో సాంకేతికతను ఒక ఆయుధంగా ఉపయోగిస్తోంది" అని ఆయన వివరించారు.

పోలండ్‌లో క్షిపణి పడి ఇద్దరి మృతి

● ఉక్రెయిన్ పనేనన్న రష్యా

ప్రెజెవొడొ (పోలండ్), బ్రస్సెల్స్ : పోలండ్ భూభాగంపై మంగళవారం రాత్రి పడిన క్షిపణి ఉక్రెయిన్ ప్రయోగించిందని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. సంఘటనా స్థలంలోని చిత్రాలను అధ్యయనం చేసిన తర్వాత ఈ నిర్ధారణకు వచ్చినట్లు మాస్కో తెలిపింది. ప్రెజెవొడొ నగరానికి సమీపంలో క్షిపణి పడిన ఈ ఘటనలో ఇద్దరు మరణించారని పోలిష్ అధికారులు తెలిపారు. క్షిపణి విడిభాగాల ఫోటోలను తమ నిపుణులు విశ్లేషిస్తున్నారని రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఆ విడిభాగాలను ఉక్రెయిన్ వైమానికదళం ఉపయోగించే ఎస్-300 వైమానిక రక్షణ వ్యవస్థ నుంచి ప్రయోగించిన క్షిపణి భాగాలుగా గుర్తించింది. అదే రోజు ఉక్రెయిన్ కమాండ్ సెంటర్లపై, ఇంధన సదుపాయాలపై రష్యా విమానాలు, నౌకలు పెద్ద ఎత్తున దాడులు జరిపా యని మంత్రిత్వశాఖ తెలిపింది. ఉక్రెయిన్ భూభాగంపై లక్ష్యాలను తాకేలానే అత్యంత కచ్చితత్వంతో ఈ దాడులు జరిగాయని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది.

బైడెన్ అత్యవసర సమావేశం

ఈ క్షిపణి దాడి తర్వాత అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, మిత్రపక్షాల నేతలు బుధవారం అత్యవసరంగా చర్చలు జరిపారని వైట్‌హౌస్ తెలిపింది. అత్యంత త్వరగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో యురోపియన్ యూనియన్ నేతలు, జి 7 దేశాల అధినేతలు పాల్గొన్నారు. జర్నలిస్టులను పంపివేసిన తరువాత జరిగిన ఈ సమావేశాన్ని అత్యవసర రౌండ్‌టేబుల్ సమావేశంగా వైట్‌హౌస్ పేర్కొంది. క్షిపణిపై సమాచారం ఇవ్వడం లేదని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు బైడెన్ సమాధానమిచ్చారు.

రష్యానే బాధ్యత వహించాలి : నాటో

ఉక్రెయిన్ విమాన విధ్వంసక క్షిపణి కాల్పుల ఫలితంగా పోలెండ్‌లో క్షిపణి పేలుడు జరిగి వుండవచ్చని నాటో ప్రధాన కార్యదర్శి జేన్స్ స్టోలెన్‌బర్గ్ బుధవారం వ్యాఖ్యానించారు. రష్యా క్రూయిజ్ క్షిపణి దాడుల నుంచి ఉక్రెయిన్ భూభాగాన్ని రక్షించుకునే ప్రయత్నంలో ఉక్రెయిన్ క్షిపణి వ్యవస్థ ప్రయోగించిన క్షిపణి అయి వుండవచ్చునని, అంతిమంగా రష్యానే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

కృష్ణకు నివాళులర్పిస్తున్న సిఎం జగన్

నటశేఖరా ఇక సెలవు..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల సందర్శనను నిలిపివేసి, అంతిమక్రియలకు భౌతిక కాయాన్ని సిద్ధం చేశారు. పూలతో అలంకరించిన వాహనంలో భౌతికకాయాన్ని ఉంచి అంతిమయాత్ర నిర్వహించారు. ఈ వాహనం కదలగానే అభిమానులు కృష్ణకు జోహార్లు చెబుతూ దాని వెంట పరుగులు తీశారు. దాదాపు 1.30 కి.మీ మేర ఇదే పరిస్థితి కనిపించింది. మహా ప్రస్థానంలోకి పరిమితంగానే అనుమతిచ్చారు. పోలీసులు గాలిలోకి కాల్పులు జరిపి తుది వీడ్కోలు సమర్పించారు.

'ఆర్టిమిస్' విజయవంతం

వాషింగ్టన్ : సాంకేతికమైన, ప్రకృతి సిద్ధమైన పలు ఇబ్బందులను అధిగమించిన తర్వాత ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన రాకెట్ ఆర్టిమిస్ 1ను బుధవారం విజయవంతంగా నాసా ప్రయోగించింది. ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి దీన్ని ప్రయోగించారు. మానవుల కోసం ఇప్పటివరకు నిర్మించిన మరే ఇతర అంతరిక్ష వాహనం కన్నా కూడా చాలా వేగంగా ఈ రాకెట్ ప్రయాణిస్తుంది. నాలుగు నుండి ఆరు వారాల ప్రయాణ కాలంలో 2,80,000 మైళ్ల దూరాన్ని ప్రయాణిస్తుంది. మానవ రహిత వ్యోమగామి కేప్స్యూల్ ఆరియన్‌ను భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టి చంద్రునిపై నుండి వేలాది మైళ్ల దూరం ప్రయాణించి 26రోజుల్లో ఈ రాకెట్ తిరిగి భూమిని చేరుకుంటుంది.

జి20 సారథి భారత్

(మొదటి పేజీ తరువాయి)

ఉపయుక్తంగా వుంటుందన్నారు.

ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని జి-20 సదస్సు ఖండించింది. ఈ యుద్ధం కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతిన్నాయని పేర్కొంటూ నేతలు బుధవారం సంయుక్త డిక్లరేషన్‌ను ఆమోదించారు. యుద్ధాన్ని మెజారిటీ సభ్య దేశాలు తీవ్రంగా ఖండించాయని, ఇతరత్రా అభిప్రాయాలు కూడా వ్యక్తమయ్యా యని ఆ డిక్లరేషన్ పేర్కొంది. భద్రతాపరమైన సమస్యలను పరిష్కరించుకునేందుకు జి-20 సరైన వేదిక కాదని డిక్లరేషన్ పేర్కొంది. అంతర్జాతీయ చట్టాలను పరిరక్షించాలని కోరింది. అణ్వా యుధాల వినియోగం ముప్పును ఖండించింది. యుద్ధం కారణంగా ప్రపంచ మార్కెట్లకు తరలి వెళ్లాల్సిన గోధుమలు వంటి ఆహార ధాన్యాల సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో నల్ల సముద్రం ద్వారా తరలించేందుకు చేపట్టిన చొరవను సమావేశం స్వాగతించింది.

జర్మనీతో సహకార విస్తరణపై మోడీ చర్చలు

జర్మనీ ఛాన్సలర్ ఓల్ఫ్ షుల్జ్‌తో ప్రధాని మోడీ భేటీ అయ్యారు. ద్వైపాక్షిక ఆర్థిక కార్యకలాపాలను, రక్షణ రంగ సహకారాన్ని మరింత విస్తరించుకునేందుకు గల అవకాశాలను ఇరువురు నేతలు పరిశీలించారు. జర్మనీ ఛాన్సలర్‌ను కలుసుకోవడం ఆనందంగా వుందని మోడీ ట్వీట్ చేశారు. ఈ చర్చలు ఫలప్రదమయ్యాయని ప్రధాని కార్యాలయం ట్వీట్ చేసింది. రక్షణ, భద్రత, వలసలు, రవాణా, మౌలిక సదుపాయాలు వంటి పలురంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించు కునేందుకు, వాణిజ్య, పెట్టుబడులను మరింతగా అభివృద్ధి చేసుకునేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.

కొచ్చిలో మూడో రోజుకు స్విగ్గీ వర్కర్ల సమ్మె

కొచ్చి : కొచ్చిలో స్విగ్గీ ఉద్యోగులు చేస్తున్న సమ్మె బుధవారంతో మూడోరోజుకు చేరింది. ఫుడ్ డెలివరీకి కనీస వేతనాన్ని సవరించాలని, ప్రోత్సాహకాలు, టిప్పలను సకాలంలో ఇవ్వాలని సుమారు ఐదు వేల మంది ఉద్యోగులు సమ్మె చేస్తున్నారు.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: 2వ ఫ్లోర్, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పురా అహ్మదాబాద్ -09
బ్రాంచ్: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీటవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ 520012

అనుబంధం 4 (రూల్ 8(1))
స్థిరాస్థి స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(12)(3) తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8,9 ప్రకారం సంక్రమించిన అధికారాలతో దిగువ సంతకందారైన మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ అధీకృత అధికారి రుణఖాతా నెం.8340684 తో సంస్థ నుండి రుణం పొందిన దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/ సహదరఖాస్తుదారులు/ హామీదారులైన 1. ఆర్‌కె కట్‌పీసెస్ అండ్ రెడీమేడ్, డోర్ నెం.6-92, మజీద్ వీధి, మంగళగిరి 522503 ఆంధ్రప్రదేశ్, 2. తాటికొండ లక్ష్మీయమున, 3. తాటికొండ లక్ష్మణరావు, 4. తాటికొండ శ్రీనివాసరావు, 5 తాటికొండ అనూరాధ, డోర్ నెం.11-450/ఎం, ఎన్‌సిసి రోడ్, మంగళగిరి, గుంటూరు 522503 పొందిన రుణ సహాయానికి సంబంధించి 12-07-2022 నాటికి ఉన్న బకాయి మొత్తం రు.72,13,031.83/- (డెబ్బయ్ రెండు లక్షల పదమూడు వేల ముప్పయ్ ఒక్క రూపాయి ఎనభై మూడు పైసలు మాత్రము)ను ఈ నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించవలసిందిగా కోరుతూ ది.20-07-2022వ తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

అయితే దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులు నిర్దేశిత గడువులోపుగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును చెల్లించటంలో విఫలం కావటంతో పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(4), రూల్ 8,9 తో సంక్రమించిన అధికారాలతో దిగువసంతకందారైన అధీకృత అధికారి వారు రుణం కోసం తనఖా పెట్టిన స్థిరాస్తులను 15 నవంబర్, 2022న స్వాధీనం చేసుకున్నారని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా దరఖాస్తుదారు/ సహదరఖాస్తుదారు/హామీదారులకు తెలియచేయటమైనది.

ఈ స్థిరాస్తులు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు 12-07-2022 నాటికి రావలసిన బకాయి సొమ్ము రు.72,13,031.83/- (డెబ్బయ్ రెండు లక్షల పదమూడు వేల ముప్పయ్ ఒక్క రూపాయి ఎనభై మూడు పైసలు మాత్రము)తోపాటు చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే నాటికి జమ అయ్యే వడ్డీ ఇతర ఖర్చులు ఛార్జీలు కలిపిన మొత్తానికి తనఖాలో వున్న ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులకు తెలియచేయటమైనది.

పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(8) ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా బకాయి మొత్తమును పూర్తిగా చెల్లించి తనఖాలో వున్న ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/ హామీదారులకు సూచించటమైనది.

స్థిరాస్థి వివరాలు: షెడ్యూలు 1: గుంటూరు జిల్లా మంగళగిరి సబ్ రిజిస్ట్రీ మంగళగిరి మున్సిపల్ లిమిట్స్‌లోని మంగళగిరిలో ఆర్‌ఎస్ నెం.204/ఎ, 204/బి, 205లో అసెస్మెంట్ నెం.1023011219, డోర్ నెం.11-450తో 75.7 చ.గజాలు లేదా 63.29 చ.మీటర్ల విస్తీర్ణంలో వున్న ఆర్‌సిసి భవనం. హద్దులు: ఉత్తరం. ఐటెం నెం.2 (తాటికొండ శ్రీనివాసరావు)కు చెందిన ఆస్థి, దక్షిణం. చెరుకు మల్లయ్య, తూర్పు. మున్సిపల్ రోడ్, పశ్చిమం. చిన్న వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్థి.

షెడ్యూలు 2:
గుంటూరు జిల్లా మంగళగిరి సబ్ రిజిస్ట్రీ మంగళగిరి మున్సిపల్ లిమిట్స్‌లోని మంగళగిరిలో ఆర్‌ఎస్ నెం.204/ఎ, 204/బి, 205లో అసెస్మెంట్ నెం.1023011219, డోర్ నెం.11-450ఎం తో 75 చ.గజాలు లేదా 62.7 చ.మీటర్ల విస్తీర్ణంలో వున్న ఆర్‌సిసి భవనం. హద్దులు: ఉత్తరం. తాటికొండ వరదయ్యకు చెందిన ఆస్థి, దక్షిణం. ఐటెం నెం.1 (తాటికొండ లక్ష్మణరావు)కు చెందిన ఆస్థి, తూర్పు. మున్సిపల్ రోడ్, పశ్చిమం. చిన్న వెంకటేశ్వర్లుకు చెందిన ఆస్థి.

తేదీ: 15-11-2022
స్థలం: మంగళగిరి
సం.అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

MOTILAL OSWAL HOME LOANS
మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టార్ ఆఫీసు: మోతిలాల్ ఓస్వాల్ టవర్, రహిమ్‌తుల్లా సయాని రోడ్, పారెల్ ఎస్‌టి డిపోట్ ఎదురుగా, ప్రభాదేవి, ముంబయి-400025. టెలి: (022) 47189999,
Website: www.motilaloswalhf.com, Email: hfquery@motilaloswal.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి/ల కొరకు)

ఏదైతే అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ యొక్క దిగువ సంతకందారుడైన అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఇన్ కంప్లియన్స్ ఆఫ్ రూల్ 8(1) ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి సదరు నోటీసు/ల స్వీకరణ యొక్క నోటీసు(ల)/ తేది నుండి 60 రోజులలోగా ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న మొత్తం తిరిగిచెల్లించమని సంబంధిత రుణగ్రహీత/లు పిలుస్తూ ప్రతి ఖాతా ఎదురుగా పేర్కొన్న తేదిన డిమాండ్ నోటీసు/లు జారీ చేయబడినాయి.

రుణగ్రహీత/లు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సెక్యురిటీ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తి/లతో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, సదరు ఆస్తి/లతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు అస్పైర్ హోమ్ ఫైనాన్స్ కార్పోరేషన్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత/లు మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది. రుణగ్రహీతలకు గమనించాల్సిందేమనగా ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్ విడిపించుకొనుటకు ఉన్నంత సమయంలో చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) నిబంధనలకు అహ్వానించడమైనది.

క్ర. సం	లోన్ గ్రిమెంట్ నెం./రుణగ్రహీత పేరు/సహ రుణగ్రహీత/హామీదారుడు	డిమాండ్ నోటీసు తేది & మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది	తనఖాపెట్టిన ఆస్తు/ల వివరణ
1	LXVIJ00317-180065228 సురేష్ భూషణం దాసరి మరియు మానస సురేష్ దాసరి	07-12-2020 for Rs. 1602384/-	11-11-2022	డో.నం.185/సి, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రార్, తంగెళ్లమూడి గ్రామ పంచాయతీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522509

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
తేది: 17.11.2022
సం/- అధీకృత అధికారి,
(మోతిలాల్ ఓస్వాల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్)
*అనువాదంలో వ్యత్యాసం ఉన్నట్లయితే, ఇంగ్లీష్ వర్షన్‌ను పరిగణించగలరు.

ఇండియన్ బ్యాంక్
इंडियन बैंक Indian Bank इलाहाबाद ALLAHABAD
BANKING THAT'S # TWICE AS GOOD
అమరావతి రోడ్డు బ్రాంచి, గోరంట్ల, గుంటూరు-522034.

అనుబంధం-IV {రూల్-8(1)} **స్వాధీనతా ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 సెక్షన్ 13(12) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, **ఇండియన్ బ్యాంక్** యొక్క అధీకృత అధికారి నోటీసులో పేర్కొన్న **ది.31.08.2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ. 23,69,749.55/- (అక్షరాల ఇరవైమూడు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు యాభైఐదు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు మొత్తం బకాయి జమయ్యే వరకు జమకూడు భవిష్యవడ్డీతో** నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా **ఇండియన్ బ్యాంక్** వారికి తిరిగి చెల్లించవలసినదిగా **ఋణగ్రహీత, యజమాని, తనఖాదారు మరియు హామీదారు: 1) మెస్సర్స్ కరుణ సిమెంట్ వర్క్స్ యజమాని: శ్రీ దానబోయిన శ్రీ రామకృష్ణ (ఋణగ్రహీత),** డోర్ నెం.20-78, జయశంకర్ థియేటర్ వెనుక, విజయ భాస్కర్‌నగర్, నంబూరు, పెదకాకాని మండలం, గుంటూరు, ఎపి-522508. **శ్రీ దానబోయిన శ్రీరామకృష్ణ, తండ్రి: దానబోయిన పద్మారావు,** డోర్ నెం.21-126, నంబూరు, పెదకాకాని మండలం, గుంటూరు, ఎపి-522508. **2) శ్రీ దానబోయిన పద్మారావు, తండ్రి: శ్రీ రామారావు (హామీదారు & తనఖాదారు),** డోర్ నెం.2-143/1, కొప్పురావూరు (గ్రా), పెదకాకాని మండలం, గుంటూరు, ఎపి-522508 వార్లని కోరుతూ **ది.01.09.2022 న డిమాండ్ నోటీసు జారీ చేసినారు.**

ఋణగ్రహీత మరియు హామీదారులు నోటీసులో పేర్కొన్న బకాయిసొమ్ము తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. ఋణగ్రహీతకు, హామీదారునికి మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్షన్ 13(4) ననుసరించి రూల్ 8 క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన **ఆస్తిని 11 నవంబర్ 2022న ప్రతీకాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు.**

సాధారణ ప్రజానీకాన్ని, ముఖ్యముగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరు ఎట్టిలావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించి ఎట్టి లావాదేవీలైనను **ది.31.08.2022 తేదీనాటికి చెల్లించవలసిన బకాయిసొమ్ము రూ.23,69,749.55/- (అక్షరాల ఇరవైమూడు లక్షల అరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై తొమ్మిది రూపాయలు మరియు యాభైఐదు పైసలు మాత్రమే) + వడ్డీ మరియు మొత్తం బకాయి జమయ్యే వరకు జమకూడు భవిష్యవడ్డీ మరియు ఖర్చులు** మొ॥నవి ఇండియన్ బ్యాంక్ వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

స్థిరాస్తి వివరములు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ సృష్టించిన ఆస్తుల నిర్దిష్ట వివరాలు ఇక్కడ పేర్కొనబడ్డాయి.

తనఖావుంచిన ఆస్తులు: ఆస్తి-1: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామపంచాయతీ, కొప్పురావూరు గ్రామము, డి.నెం.200/1 నందు య॥ 18.90 సెం॥లలో **శ్రీ దానబోయిన పద్మారావు, తండ్రి: శ్రీ రామారావు పేరునగల** 194.50 చ॥గ॥ లేదా 162.66 చ॥మీ॥ ఇంటి స్థలము **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** బజారు 13.34 గ॥; **దక్షిణం:** షేక్ హిమామ్ సాహిబ్ యొఒక్క స్థలము-14 గ॥; **పడమర:** ఐటమ్ నెం.2 స్థలము-14 గ॥; **ఉత్తరం:** బొర్రా సుబ్బాయమ్మ యొక్క స్థలము-14 గ॥.

ఆస్తి-2: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్ జిల్లా, పెదకాకాని మండలం, కొప్పురావూరు గ్రామ పంచాయతీ, కొప్పురావూరు గ్రామము, డి.నెం.200/1 నందు య॥ 18.90 సెం॥లలో **శ్రీ దానబోయిన పద్మారావు, తండ్రి: శ్రీ రామారావు పేరునగల** 27.50 చ॥గ॥ లేదా 25.58 చ॥మీ॥ ఇంటి స్థలము **ఈ దిగువ హద్దులలో: తూర్పు:** ఐటమ్ నెం.1 స్థలము-6 గ॥; **దక్షిణం:** షేక్ హిమామ్ సాహిబ్ యొక్క స్థలము-4.5 గ॥; **పడమర:** ఆల కృష్ణయ్య యొక్క పశువుల షెడ్-6 గ॥; **ఉత్తరం:** బొర్రా సుబ్బాయమ్మ యొక్క స్థలము-14 గ॥.

హైపోథికేటెడ్ ఆస్తులు: హైపోథికేటెడ్ ఆస్తుల వివరణాత్మక వివరణ అనగా, స్టాక్‌లు / ప్లాంట్ & మెషినరీ / చరాస్తులు, వర్తించే చోట తయారీ మరియు తయారీ సంవత్సరం, స్వభావం, స్థానం మొదలైనవి అందించబడతాయి. (హైపోథికేటెడ్ సెక్యూరిటీలను గుర్తించడానికి ఏదైనా మూడవ పక్షాన్ని ఎనేబుల్ చేయడానికి వివరణ సమగ్రంగా ఉండాలి)

తేది: 11-11-2022, ప్రదేశం: గుంటూరు
సం/- అధీకృత అధికారి / ఛీఫ్ మేనేజర్, ఇండియన్ బ్యాంక్

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
HDB FINANCIAL SERVICES
రిజిస్టర్డ్ ఆఫీస్: 2వ ఫ్లోర్, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పురా అహ్మదాబాద్ -09
బ్రాంచ్: 76-8-10/1, ఫ్లాట్ నెం.4, భవానీటవర్స్, స్వాతి థియేటర్ రోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, భవానీపురం, విజయవాడ 520012

అనుబంధం 4 (రూల్ 8(1))
స్థిరాస్థి స్వాధీనతా నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 సెక్షన్ 13(12)(3) తోపాటు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8,9 ప్రకారం సంక్రమించిన అధికారాలతో దిగువ సంతకందారైన మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ అధీకృత అధికారి రుణఖాతా నెం.14680670, 7584221 తో సంస్థ నుండి రుణం పొందిన దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలు/సహరుణగ్రహీతలు/ సహదరఖాస్తుదారులు/ హామీదారులైన 1. సాయి లీలా డ్రెస్సెస్, షాప్ నెం.36, బృందావన కాంప్లెక్స్, బీసెంట్ రోడ్, కృష్ణా జిల్లా, విజయవాడ 520002, ఆంధ్రప్రదేశ్, 2 వల్లంశెట్టి మధుసూధనరావు, 3. వల్లంశెట్టి పద్మ, డోర్ నెం.20-6-67బి రెండవ లేన్, రామలింగేశ్వరపేట, కేదారేశ్వరపేట, విఎంసి రెవిన్యూ వార్డు 51, విజయవాడ 520003 ఆంధ్రప్రదేశ్‌లు పొందిన రుణ సహాయానికి సంబంధించి 12-07-2022 నాటికి ఉన్న బకాయి మొత్తం రు.42,31,063.88/- (నలభై రెండు లక్షల ముప్పయ్ ఒక్క వెయ్యి అరవై మూడు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రము)ను ఈ నోటీసు అందిన 60 రోజుల్లోగా చెల్లించవలసిందిగా కోరుతూ ది.22-7-2022 వతేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.

అయితే దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులు నిర్దేశిత గడువులోపుగా నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును చెల్లించటంలో విఫలం కావటంతో పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(4), రూల్ 8,9 తో సంక్రమించిన అధికారాలతో దిగువసంతకందారైన అధీకృత అధికారి వారు రుణం కోసం తనఖా పెట్టిన స్థిరాస్తులను 15 నవంబర్, 2022న స్వాధీనం చేసుకున్నారని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా దరఖాస్తుదారు/ సహదరఖాస్తుదారు/హామీదారులకు తెలియచేయటమైనది.

ఈ స్థిరాస్తులు మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్‌కు 12-07-2022 నాటికి రావలసిన బకాయి సొమ్ము రు.42,31,063.88/- (నలభై రెండు లక్షల ముప్పయ్ ఒక్క వెయ్యి అరవై మూడు రూపాయల ఎనభై ఎనిమిది పైసలు మాత్రము)తోపాటు చెల్లింపు ప్రక్రియ పూర్తయ్యే నాటికి జమ అయ్యే వడ్డీ ఇతర ఖర్చులు ఛార్జీలు కలిపిన మొత్తానికి తనఖాలో వున్న ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తులపై ఎటువంటి లావాదేవీలకు పాల్పడరాదని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/హామీదారులకు తెలియచేయటమైనది.

పైన పేర్కొనబడిన చట్టం సెక్షన్ 13(8) ప్రకారం ఈ నోటీసు ద్వారా లభించిన గడువులోగా బకాయి మొత్తమును పూర్తిగా చెల్లించి తనఖాలో వున్న ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా దరఖాస్తుదారు/సహదరఖాస్తుదారు/ హామీదారులకు సూచించటమైనది.

స్థిరాస్థి వివరాలు: షెడ్యూలు 1:
కృష్ణా జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రీ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లో కేదారేశ్వరపేట చివరి లేన్, రామలింగేశ్వరపేట లేబర్ కాలనీ, రెవిన్యూ సర్వే నెం.107/2, డోర్ నెం.21-6-67లో 130.97 చ.గజాలు, 109.6 చ.మీటర్ల విస్తీర్ణంలో వున్న ఆస్థి మొత్తం, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి. హద్దులు: ఉత్తరం. వడ్డి మల్లికార్జునరావుకు చెందిన ఆస్థి 52.0 అడుగులు, దక్షిణం. హరివెంకట సుబ్రహ్మణ్యంకు చెందిన ఆస్థి గోడ 50.6 అడుగులు, తూర్పు. దావులూరి శ్రీనివాస్‌కు చెందిన దారి 25.6 అడుగులు, పశ్చిమం. కార్పొరేషన్ రోడ్ 20.6 అడుగులు.

షెడ్యూలు 2: కృష్ణా జిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రీ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ లిమిట్స్‌లో బ్రామరాజు వీధి రెవిన్యూ సర్వే నెం.107/2, డోర్ నెం.21-6-67లో 130.97 చ.గజాల విస్తీర్ణంలో వున్న ఆస్థి మొత్తం, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి. హద్దులు: ఉత్తరం. వడ్డి మల్లికార్జునరావుకు చెందిన ఆస్థి 52.0 అడుగులు, దక్షిణం. హరివెంకట సుబ్రహ్మణ్యంకు చెందిన ఆస్థి గోడ 50.6 అడుగులు, తూర్పు. దావులూరి శ్రీనివాస్‌కు చెందిన దారి 25.6 అడుగులు, పశ్చిమం. కార్పొరేషన్ రోడ్.

తేదీ: 15-11-2022
స్థలం: విజయవాడ
సం.అధీకృత అధికారి
హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

పబ్లిక్ నోటీసు

ICICI Bank
బ్రాంచ్ ఆఫీస్: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్, బమ్మనహళ్లి హోసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు 560068

ఈ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు బ్యాంకు నుండి పొందిన రుణ బకాయిలను సకాలంలో చెల్లించటంలో విఫలం కావటంతో వారి రుణఖాతాలు నిరర్ధక ఆస్తులు(ఎన్‌పిఎ)గా వర్గీకరింపబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ సెక్షన్ 13(2) ప్రకారం చివరిగా తెలిసిన వారి చిరునామాలకు డిమాండ్ నోటీసులు పంపబడ్డాయి. అయితే అవి వారికి అందకుండా తిరిగి వచ్చినందున ఈ బహిరంగ ప్రకటన ద్వారా రుణగ్రహీతలు/సాధారణ ప్రజానీకానికి తెలియచేయటమైనది.

క్ర. సం	రుణగ్రహీత/సహరుణగ్రహీత/ హామీదారు పేరు/రుణఖాతా నెం./ చిరునామా	తనఖా పెట్టిన/ చర్య తీసుకోబోయే స్థిరాస్థి	నోటీసు పంపిన తేదీ/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేదీ:
1.	వీరమళ్ల సుధాకర్/వీరమళ్ల అరుణ/ తండ్రి వి రామకృష్ణారావు, ఫ్లాట్ నెం.407ఎ, జయదుర్గా టవర్స్, ముషీరాబాద్ క్రాస్‌రోడ్స్, హైదరాబాద్-500080/ LBVJW00000816548	విజయవాడ గుణదల శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ లో వున్న సర్వే నెం.386/2ఎలో సాయికళ్యాణ్ రెసిడెన్సీ పేరుతో నిర్మితమైన భవనంలో మొదటి ఫ్లోర్‌లో 850 చ.అడుగుల విస్తీర్ణంలో కామన్ బిల్టప్ ఏరియాతో కలిపి నిర్మితమైన ఫ్లాట్ నెం.202తోపాటు మొత్తం భూమిలో అవిభక్త భాగమైన 30.చ.గజాల స్థలం. హద్దులు: ఉత్తరం. ఓపెన్ టు స్కై, దక్షిణం.ఓపెన్ టు స్కై, తూర్పు. కారిడార్, పశ్చిమం ఓపెన్ టు స్కై	30.09.2022 Rs. 7,31,465.00/-	06.06. 2022
2.	పండి వాసవి/కురగంటి చంద్రశేఖర్/ 1-35, వెంకటరెడ్డిపాలెం, కాజ, కేరాఫ్ వల్లూరి సీతారావమ్మ గుంటూరు, గుంటూరు522503/ LBVJW00004740951/ LBVJW00005517210	లోను డాక్యుమెంట్/మంగళగిరి సబ్ రిజిస్ట్రీ వారి ప్రోపర్టీ డాక్యుమెంట్ ప్రకారం గుంటూరు జిల్లా గుంటూరు డివిజన్, మంగళగిరి సబ్ రిజిస్ట్రీ, మంగళగిరి మండలం/యర్రబాలెం గ్రామం సర్వే నెం.789/ఎ, డోర్ నెం.10352 సమీపంలో వున్న 152 గజాల స్థలం. హద్దులు: ఉత్తరం.సూరగాని అనసూయకు చెందిన ఆస్థిలో కొంత భాగం, 57 అడుగులు, దక్షిణం. ఫ్లాట్ నెం.11 దోనేపూడి నాగేశ్వరరావు, తమ్మిరెడ్డి ప్రమీలకు చెందిన ఆస్థి, 57 అడుగులు, తూర్పు. ఫ్లాట్ నెం.17, మీనాక్షి మెదబాలకు చెందిన ఆస్థి 24 అడుగులు, పశ్చిమం. గవర్నమెంట్ బజారు.	21.09.2022 Rs. 34,21,604.00/-	06.04. 2022

ప్రత్యామ్నాయ మార్గంలో ఈ నోటీసును అందించేందుకు చర్యలు తీసుకోబడుతున్నాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్‌ప ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ 2002 చట్ట నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురితమైన 60రోజుల్లోగా పూర్తి బకాయి సొమ్ము(పూర్తయ్యే వరకూ జమ అయ్యే వడ్డీ, ఇతర వర్తించే ఖర్చులతో కలిపి) చెల్లించి తనఖా ఆస్తులను విడిపించుకోవాల్సిందిగా రుణగ్రహీతలు, వారి హామీదారులకు సూచించటమైనది.

తేదీ: నవంబర్ 17, 2022
స్థలం: విజయవాడ
అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

IKF Home Finance
ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
ప్లాట్ నం.30/ఎ, సర్వే నం.83/1, మై హోం ట్విట్జా, 11వ అంతస్తు, డిమాండ్ హిల్స్, లుంబిని అవెన్యూ, 400/220/132కెవి జిఐఎస్ సబ్‌స్టేషన్, ఎపిఐఐసి హైదరాబాద్ నాలెడ్జ్ సిటీ, రాయ్‌దుర్గ్, హైదరాబాద్-081 ఫోన్: 040-23412083. www.ikfhomefinance.com

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
అనుబంధం-IV-A [రూల్ 8(6)కు నిబంధన చూచుట]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు.

సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత/లు మరియు హామీదారు/లకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమేమనగా ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన/చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తిని, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతిక స్వాధీనం చేసుకోబడి, దిగువ పేర్కొన్న పట్టికలో రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ మిగిలిన బకాయిలు తిరిగిరాబట్టుకొనుటకు ఇ-వేలంలో "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతి ప్రకారం" మరియు "ఏది ఎక్కడ ఉందో ఆ విధంగా" అమ్మబడును. రుణగ్రహీతలు మరియు హామీదారుల వివరాలు, బకాయి ఉన్న మొత్తం, స్థిరాస్తి యొక్క సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన భారాలు, స్వాధీనం రకం, రిజర్వ్ ధర మరియు బయానా, వేలం తేదీ మరియు సమయం కూడా ఇలా ఇవ్వబడ్డాయి:

రుణగ్రహీత/ల పేరు: శ్రీమతి. రమ్య శ్రీ, భర్త. కిలారి రవి, డో.నం.5-6-59/74/5, తమ్మిన కృష్ణ వీధి, లంబాడిపేట, విజయవాడ, శ్రీరాం థీట్రీ, విజయవాడ-520001., ఎ.పి., ఇక్కడ కూడా: ప్లాట్ నం.298, బ్లాక్ నం.13, కొత్త కానూరు ఆటో నగర్, విజయవాడ, కానూరు బి. 01 కృష్ణ-520007, ఎ.పి.
సహ రుణగ్రహీత: శ్రీ. కిలారి రవి, తండ్రి. కిలారి మోహన్‌రావు, డో.నం.5-6-59/74/5, తమ్మిన కృష్ణ వీధి, లంబాడిపేట, విజయవాడ, శ్రీరాం థీట్రీ, విజయవాడ-520001., ఎ.పి.
లోను ఎ/సి నం: LNVJY00317-180000182
లోను మొత్తం: 27.07.2021 నాటికి రూ.51,88,373/- (యాభై ఒక లక్షా ఎనభై ఎనిమిది వేల మూడు వందల డెభై మూడు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు రియలైజేషన్ తేదీ వరకు దానిపిమ్మట ఇతర వ్యయాలు.

ఆస్తుల షెడ్యూల్

కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ పరిధి, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతీ ఏరియా వద్ద ఉన్న మొత్తం పరిధి 48 చ.గజాలు. బయటకు అవిభక్త వాటా మొత్తం పరిధిలో 296.53 చ.గజాలు. లేదా 247.92 చ.మీటర్లు. ఆర్.ఎస్.నం. 26/4సి, డో.నం.20-142 వద్ద ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: శ్రీ. దేవబక్తుని గంగాధరరావు మరియు ఇతరుల ద్వారా విక్రయించబడిన ఆస్తి-43.56 అడుగులు., దక్షిణం: చీపి శోభారాణి యొక్క ఆస్తి-61.38 అడుగులు., పడమర: 33 అడుగుల వెడల్పు పంచాయతీ రోడ్డు-43.4 అడుగులు., ఉత్తరం: గార్లపాటి లీలా మల్లికార్జునరావు యొక్క ఆస్తి-61.38 అడుగులు.
కృష్ణాజిల్లా, పటమట సబ్ రిజిస్ట్రీ పరిధి, పెనమలూరు మండలం, కానూరు గ్రామ పంచాయతీ ఏరియా వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు భాగం ఆర్.ఎస్.నం.26/4 "పద్మ ఎన్‌క్లేవ్" ఫ్లాట్ నం.ఎఫ్‌ఎఫ్1, 1వ అంతస్తు, పరిధిలో 48 చ.గజాలు. బయట యొక్క 296.53 చ.గజాలు. ప్లింత్ ఏరియా 1001 చ.అడుగులు. తో 100 చ.అడుగుల కామన్ ఏరియా మరియు 100 చ.అడుగుల పార్కింగ్ ఏరియా ఉన్న కట్టుదిట్టమైన: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు, లిఫ్ట్ మరియు కామన్ కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

రిజర్వ్ ధర: రూ.33,00,000/-; బయానా: రూ.3,30,000/-; బిడ్ పెంపుదల: రూ.10,000/-;

ఇ-వేలం తేది: 08.12.2022, వేలం సమయం: మ.2.00 గం.ల నుండి మ.3.00 గం.ల వరకు.
(అమ్మకం ముగిసే వరకు బిడ్ కొనసాగితే, ప్రతి బిడ్‌కు ఐదు నిమిషాల అపరిమిత పొడిగింపుతో)

ఏదైనా విచారణకు సంప్రదించుటకు:	అధీకృత అధికారి శ్రీ బళ్లా కరుణాకర్ రెడ్డి, మొబైల్: 7995545355 మరియు శ్రీ భాస్కర్ రెడ్డి, మొబైల్: 7207969385. ఆథరైజ్డ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ మెస్సర్స్ షార్ప్ ప్రొఫెషనల్స్ శ్రీ కె. మధు మొబైల్: 8520082322

కెవైసి డాక్యుమెంట్‌లతో సహా బయానాతో బిడ్ కొరకు దరఖాస్తు దాఖలుకు చివరి తేది: 07.12.2022న సా.5.00 గం.ల వరకు.
ముందస్తు అపాయింట్‌మెంట్‌తో ఏదైనా పని రోజున 02.12.2022న సా.05.00గం.ల లోపు ఆస్థి తనిఖీ చేసుకోవచ్చు.

నిబంధనలు & షరతులు: (1) కాగోరు బిడ్డర్ ఇ-వేలంలో పాల్గొనుటకు రిక్వెస్ట్ లెటర్‌తో సహా యుటిఆర్ నంబర్ వంటి బయానా డిపాజిట్ ఆధారం దాఖలు చేయాలి, సెల్ఫ్ అటెస్టెడ్ కాపీలు (i) గుర్తింపు నిర్ధారణ (కెవైసి) అనగా ఐడి కార్డ్/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా., (i) ప్రస్తుత చిరునామా- సమాచారం నిర్ధారణ, (iii) బిడ్డర్ పాన్‌కార్డ్ (iv) చెల్లుబాటయ్యే ఇ-మెయిల్ ఐడి (V) సంప్రదించాల్సిన నంబర్ (Vi) ఇ-మెయిల్ ఐడి recovery@ikfhomefinance.com కి ఒరిజినల్ డాక్యుమెంట్‌ల స్కాన్‌చేసిన కాపీలు దాఖలు చేయవచ్చు మరియు చిరునామా దాఖలకు ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, కార్పొరేట్ ఆఫీస్: ఐకెఎఫ్ హోం ఫైనాన్స్ లిమిటెడ్, మై హోం ట్విట్జా, 11వ అంతస్తు, హెచ్‌ఐటిఇసి సిటీ మెయిన్ రోడ్డు, బి/ఎస్ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్, రాయ్‌దుర్గ్, హైదరాబాద్, తెలంగాణ-500081.
(2) బయాన వివరాలు(ఇఎండి) వివరాలు: ఇఎండి మొత్తాన్ని ఆర్‌టిజిఎస్/నెఫ్ట్ ద్వారా ఇక్కడ పేర్కొన్న ఖాతా వివరాలకు జమ చేయాలి: ఎ/సి నం.: 11520200014177, IFSC: FDRL0001152, బ్యాంక్ పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, శాఖ: గవర్నర్‌పేట్ విజయవాడ - 520 002.
(3) తదుపరి వివరణలకు బిడ్డర్లు బ్యాంక్ అమోదిత సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్., భవనం 301, ఉద్యోగ్ విహార్, ఫేజ్-2, గల్ఫ్ పెట్రోకామ్ భవనం, గుర్గావ్, హర్యానా-122015, https://www.bankeauctions.com, హెల్ప్ లైన్ +91-124-4302020/21/22/23/24, +91-9700333933, ఇమెయిల్ ఐడి: support@bankeauctions.com మరియు bikkina.gandhi@c1india.com, ఇ-వేలం తేదికి ముందు సంప్రదించవలెను.

తేదీ: 16.11.2022, స్థలం: విజయవాడ.
సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

మీ కోసం

తొడిమలు తీసిన మిరపకాయలను ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో ఉంచితే కుళ్ళి పోతాయి. కనుక తొడిమలు తీయకుండా పెట్టాలి.

జీవన సౌరభం

ఓడిపోతాననే భయంతో ముందుకు సాగని వ్యక్తి జీవితంలో ఎప్పటికీ విజయం సాధించలేడు.

JEEVANA జీవన the family

ఒంటరి చీకటి గదులు

ప్రాజెక్ట్ పనితో తల్లిదండ్రులకు జాగారం!

చదువు చారెడు
బలపాలు దోసెడు
చదివేది ఎల్కేజీ
మోసేది బోలెడు పుస్తకాల బ్యాగేజీ!

తల్లి కడుపులో పడ్డ నాటినుంచే
మంచి పాఠశాలకై వెతుకులాట
ఇంటర్వ్యూకై ఇంటిల్లిపాదీ ప్రిపరేషన్లు
ఇల్లు పీకి పందిరేసే చిన్నారి
ఇంటర్వ్యూలో పెదవి విప్పని వైనం!

మూలిగే నక్కపై తాటికాయలా
ఫీజులతో బాటు డొనేషన్ల భారం
ఆన్లైన్ విద్యతో అదనపు కల్లోలం

ఆటపాటలతో గడిచాయి
ఆనాటి చదువులు
పోటీ ప్రపంచంలో పరిగెత్తుతూ అక్షరాలు,
అంకెల పాలు తాగుతున్నారు నేటి పిల్లలు!

ఒత్తిడితో కూడిన చదువులు
ఒంటరి చీకటి గదుల్లో
బిక్కుబిక్కుమంటూ చిన్నారులు
పుస్తకాల పురుగులై
వ్యక్తిత్వ వికాసానికి,
సర్వతోముఖాభివద్ధికి తావే లేక
వేళ్ళాడే ముఖాలతో
ఆనందం కోల్పోయిన నేటి బాల్యం!

- చంద్రకళ దీకొండ
93813 61384

చుక్కలు కలపండి

చిన్నారులూ , ఇక్కడ అంకెలు, సంఖ్యల దగ్గర చుక్కలను ఒకదాని తర్వాత ఒకటి కలపండి. ఏ బొమ్మ వచ్చిందో చూడండి.

నేను గీసిన బొమ్మ

- యు.ధీరేష్ సాయి,
9వ తరగతి,
డాన్ బాస్కో స్కూలు,
నర్సీపట్నం,
అనకాపల్లి జిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

స్లమ్ యువరాణి

మలీషా మురికివాడలో పుట్టి పెరిగింది. కానీ, ఆమె ఆత్మవిశ్వాసం, పట్టుదల తననొక విజేతగా నిలిపాయి. బాలీవుడ్ తారలు సైతం ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలోవర్లుగా మారారు. ఆశ్చర్యంగా ఉంది కదూ! 14 ఏళ్ల వయసుకే సోషల్ మీడియాలో 60 వేల మంది ఫాలోవర్స్ ఉన్నారంటే ఆమెలో ఏదో ప్రత్యేకత ఉంది. అదే ఆమెను 'స్లమ్ ప్రిన్సెస్ ఆఫ్ ఇండియా' చేసింది.

రోడ్ల వెంట తిరుగుతూ కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు ఏరి, విక్రయించగా వచ్చిన డబ్బుతో మలీషా కుటుంబం జీవిస్తోంది. ఆమె ముంబైలోని బాంద్రాలో ఒక మురికివాడలో తన కుటుంబంతో నివసిస్తోంది. బతుకుదెరువు కోసం గుజరాత్ నుంచి ముంబైకు వలస వచ్చారు ఆమె తల్లిదండ్రులు. కర్రలతో, పరదా పట్టాలతో ఇల్లు నిర్మించుకున్నారు. పెద్ద వర్షం వస్తే ఇల్లంతా కురుస్తుంది. గాలి వస్తే కూలిపోతుంది. మరుసటిరోజు తిరిగి నిర్మించుకుంటారు. నిత్యం దోమలతో నిద్ర ఉండదు. ఇలాంటి పరిస్థితుల్లో కూడా మలీషా స్కూలుకు వెళ్లి చదువుకుంటోంది. బాగా చదువుకుంటూనే భవిష్యత్తు అని పదేళ్ల వయస్సులోనే అర్థం చేసుకుంది. ప్రభుత్వ పాఠశాల్లో ఇంగ్లీషు మీడియం తరగతుల్లో చేరింది. ఇంగ్లీషులో మాట్లాడ్డంపై పట్టు సాధించింది. పేపర్లలో హీరోయిన్లు అందమైన డ్రస్‌లతో కనిపించడం చూసి తానూ మోడలింగ్ రంగంలో రాణించాలనుకునేది. సూపర్ మోడల్‌గా పేరు తెచ్చుకోవాలని, డ్యాన్సు నేర్చుకోవాలని అనుకొంది. మోడలింగ్ రంగంలో మెలకువలు తానే స్వంతంగా నేర్చుకోవడం మొదలు పెట్టింది. ఇంట్లో ఉన్న బట్టలను రకరకాల మోడల్స్‌లో వేసుకుంటూ, కొత్తదనం సృష్టించేది. అద్దం ముందు నిలబడి మోడల్‌గా ఫీలవుతూ మురిసిపోయేది.



నటుడు రాబర్ట్ హాఫ్‌మన్ ద్వారా ...

అవకాశం అందరికీ రాదు. వచ్చిన దాన్ని సద్వినియోగం చేసుకోవడంలో మలీషా ఖర్వా వెనకాడలేదు. తనను తాను నిరూపించుకుంటూ తోటి పిల్లలకు స్ఫూర్తిగా నిలుస్తోంది. కరోనా సమయంలో హాలీవుడ్ నటుడు రాబర్ట్ హోఫ్స్‌మన్ దేశానికి వచ్చారు. లాక్‌డౌన్ విధించడంతో ముంబైలోనే ఉండిపోయారు. తాను తీస్తున్న షార్ట్ ఫిలింకు ఓ బాలిక కోసం స్లమ్ ఏరియాలో తిరిగారు. అప్పుడే మలీషా కనిపించింది. భుజం మీద నీళ్ల డబ్బు పెట్టుకుని మోసుకు వెళుతుంది. ఆమెను పలకరించగా ఇంగ్లీషులో తిరిగి సమాధానం ఇచ్చింది. ఆ వయసులో మలీషాలో ఆత్మవిశ్వాసం ఆయన్ను ఆశ్చర్యపరిచింది. తమ సినిమాకు ఆమెను ఎంపిక చేసుకున్నారు. 'జాస్ సాగు' 'అర్సాలా ఖురేషీల లైవ్ యువర్ ఫెయిరీటేల్' అనే షార్ట్ ఫిల్మ్ ముఖ్య పాత్రలో మలీషా నటించింది. చిత్రీకరణ సమయంలో మలీషా ఖర్వా గురించి మరిన్ని విషయాలు రాబర్టు తెలుసుకున్నారు. ఆమె ముఖంలో ఎప్పుడూ మెరిసిపోతూ ఉండే నవ్వు చూసి 'ప్రిన్సెస్ ఫ్రమ్ ది స్లమ్' అని పేర్కొన్నారు. అదే పేరుతో ఇన్‌స్టాగ్రామ్ ప్రారంభించి ఇచ్చారు. దాంట్లో ఆమె ఫొటోస్, దినచర్య విషయాలను పోస్టు చేస్తూ ఉండేది. మలీషా ఖర్వాను ప్రోత్సహించాలంటూ రాబర్టు పోస్టు చేశారు. దాంతో ఎంతోమంది సెలబ్రెటీలు ఆమెకు విరాళాలు ఇచ్చి మద్దతుగా నిలిచారు. మలీషా స్నేహితుల సాయంతో కొన్ని వీడియోలు చేసి పోస్టు చేసింది. మురికివాడలో ఉండే ప్రజల జీవితాలను, దీనగాథలను వెబ్‌సిరీస్‌లుగా యూట్యూబ్‌లో పెట్టింది. ఆమె నటన, ప్రతిభా చూసి చాలామంది నటీనటులు ఆమెకు ఫాలోవర్స్‌గా మారారు. వారిలో బాలీవుడ్ తారలు దీయామీర్జా, అతిథి రావు, తదితర సినీ ప్రముఖులూ ఉన్నారు. ప్రముఖ ఫొటో ఫ్యాషన్ మ్యాగజైన్‌లో ఆమె ఫొటో పబ్లిష్ అవ్వడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు. అమెజాన్ కంపెనీ మలీషాకు ఓ ల్యాప్‌ట్యాప్ బహుమతిగా ఇచ్చింది. దానిద్వారా మలీషా ఆన్‌లైన్ క్లాసులు వింటోంది.

ఇంత పేరు సంపాదించుకున్న మలీషా రోజులో మూడు పూటలా అన్నం తినడం కష్టం. తండ్రికి ఒక్కోరోజు సరైన పని దొరకదు. దాంతో వారంతా ఖాళీ కడుపుతోనే పడుకున్న రోజులు చాలానే ఉన్నాయి. తల్లిదండ్రులు పనికోసం బయటకు వెళితే... తమ్ముడికి తానే అమ్మ అవుతుంది. రెడీ చేసి తన వెంట స్కూలుకు తీసుకెళుతుంది. చైల్డ్ మోడల్‌గా ఉన్న మలీషా ఇప్పుడు తొమ్మిదో తరగతి చదువుతోంది. సాయంత్రం వేళల్లో తన వీధి పిల్లలకు చదువు చెబుతోంది.

ఈ ఆహారం తీసుకోవాలి!

ఇంటా, బయటా పని చేస్తున్న మహిళలు బలంగా ఉండాలంటే క్రమం తప్పకుండా అవసరమైన విటమిన్లు లభించే పోషకాహారం తీసుకోవాలి. హిమోగ్లోబిన్ ఏర్పడటానికి ఐరన్, ఎముకల నిర్మాణానికి కాల్షియం, రోగనిరోధక శక్తికి జింక్ మొదలైనవి శరీరానికి అవసరం. అందుకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో చెబుతున్నారు పోషకాహార నిపుణులు.

'బి' విటమిన్లు : 40 ఏళ్ల వయస్సులో పడుతున్న ఆడవాళ్లకు రోగనిరోధక శక్తి తగ్గుతూ వుంటుంది. నీరసం, నిస్సత్తువగా లోనవుతారు. అందుకు బి విటమిన్లు అధికంగా లభించే పదార్థాలైన ముదురు ఆకుపచ్చ ఆకూరలు, కూరగాయలు, పాలు, చేపలను తప్పనిసరిగా ఆహారంలో చేర్చుకోవాలి.

కాల్షియం, విటమిన్ డి : వృద్ధాప్యంలో ఎముకల క్షీణత సాధారణం. అందుకే 40 ఏళ్ల పైబడిన మహిళలు ఎముకల్లో పగుళ్లు, గాయాల బారిన పడకుండా ఉండాలంటే.. రోజూ 1200 మి.గ్రా. కాల్షియం, 600 మి.గ్రా. డి విటమిన్ అవసరం అవుతుంది. పాలు, గుడ్డులో పుష్కలంగా ఇవి లభిస్తాయి. ఎముకల బలానికి, కండరాలు, నాడీ వ్యవస్థ అభివృద్ధికి కాల్షియం అవసరం. యుక్తవయస్సులోని ఆడపిల్లలకు ఎముక సాంద్రత పెరగాలంటే, కాల్షియం లభించే ఆహార పదార్థాలు తప్పనిసరిగా తీసుకోవాలి. లేదంటే ఎముకల అభివృద్ధిలో లోపాలు ఏర్పడతాయి. పాల ఉత్పత్తులు, సోయా, చేపలలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. సీ ఫుడ్, పప్పులు, తృణధాన్యాలైన రాగులు, గోధుమ, జొనల్లో విటమిన్ డి ఉంటుంది.

ఐరన్ : పీరియడ్స్ ప్రారంభమయ్యే వయసుకు వచ్చేనాటికి చాలా మంది యువతులు ఐరన్ లోపంతో బాధపడుతుంటారు. గర్భిణీలకు కూడా శరీరంలో ఐరన్ చాలా అవసరం. అయితే ఐరన్ లోపం ఉన్న మహిళలు బలహీనంగా ఉంటారు. ఇది ఇతర అనారోగ్యాలకు దారితీస్తుంది. అందుకే మహిళ శరీరానికి రోజుకు 18మి.గ్రా ఐరన్ అందాలి. మాంసం, చేపలు, బచ్చలికూర, గుమ్మడి గింజలు, దానిమ్మలో ఇది పుష్కలంగా ఉంటుంది.

పెన్షనర్లు పోరాటానికి సిద్ధం కావాలి

పెన్షనర్ల విద్రోహ దినం నుద్దేశించి మాట్లాడుతున్న ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి అజశర్మ

- ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ
- సమస్యలపై పెన్షనర్ల విద్రోహ దినం

ప్రజాశక్తి-కలెక్టరేట్, విశాఖ

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత పెన్షనర్ల సంఘం ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద పెన్షనర్లు విద్రోహ దినం పాటించారు. ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక ప్రధాన కార్యదర్శి ఎ.అజశర్మ ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కనీస పెన్షన్ రూ.9 వేలు, డిఎ చెల్లించాలని కేంద్ర ప్రభుత్వానికి ఎన్ని వినతులు ఇచ్చినా, పోరాటాలు చేస్తున్నా ఖాతరు చేయడం లేదని పేర్కొన్నారు. పెన్షనర్ల ఆందోళనలు, పోరాటాల నేపథ్యంలో ఈ నెల 4న వెలువడిన సుప్రీంకోర్టు తీర్పు పెన్షన్‌దారులను మరింత గందరగోళంలోకి నెట్టిందన్నారు. ఈ పరిస్థితుల్లో పెన్షనర్లు మరోసారి పోరాటానికి సిద్ధంకాక తప్పదని పేర్కొన్నారు. పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షుడు కె.దీనబంధు, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె.హుస్సేన్ మాట్లాడుతూ.. అర్హులందరికీ మొత్తం జీతంపై పెన్షన్ లెక్కించి చెల్లించాలని, వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై ఇపిఎఫ్ఒ అమలుకు ఇచ్చే వివరణలు చూసి, భవిష్యత్తు కార్యాచరణ రూపొందించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో అఖిలభారత పెన్షనర్ల కో-ఆర్డినేషన్ కమిటీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు డిసెంబర్ 7, 8 తేదీలలో ఢిల్లీలో నిర్వహించే సదస్సు, ధర్నా కార్యక్రమాల్లో పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్, యువిఎస్ఎన్.వర్మ, ఆర్.బాబూరావు, తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓయో ఐపిఒను తిరస్కరించాలి

సెబీని కోరిన ఎఫ్‌హెచ్‌ఆర్ఎఐ

న్యూఢిల్లీ : ఓయో ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ) ప్రతిపాదనలను తిరస్కరించాలని ఫెడరేషన్ ఆఫ్ హోటల్ అండ్ రెస్టారెంట్ అసోసియేన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌హెచ్‌ఆర్ఎఐ) డిమాండ్ చేసింది. ఈ విషయమై రెగ్యూలేటరీ సంస్థ సెబీకి ఎఫ్‌హెచ్‌ఆర్ఎఐ లేఖ రాసింది. అనైతిక వ్యాపార పద్ధతులకు పాల్పడుతున్న ఓయో ఐపిఒకు అనుమతులివ్వద్దని కోరింది. ఓయోకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) జరిమానా విధించిన విషయాన్ని గుర్తు చేసింది. పోటీని అణచివేసే పద్ధతులు, అనైతిక వ్యాపారాలకు ఓయో పాల్పడుతోందని తెలిపింది. దీనివల్ల ఈ రంగంలోని చిన్న హోటళ్లు ఆర్థికంగా దెబ్బతింటున్నాయని.. ఈ పరిణామం ఎంత మాత్రం మంచిది కాదని ఎఫ్‌హెచ్‌ఆర్ఎఐ ఆందోళన వ్యక్తం చేసింది.

2024కు నెల్లూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రైల్వే స్టేషన్ ఆధునికీకరణను పనులను 2024 మే 16న నాటికి పూర్తి చేస్తామని దక్షిణ మధ్య రైల్వే శాఖ వివరణ ఇచ్చింది. 'నెల్లూరు రైల్వే స్టేషన్ శంకుస్థాపనకే పరిమితం' అనే శీరిక్షతో ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి దక్షిణ మధ్య రైల్వే పబ్లిక్ రిలేషన్ అధికారి నజ్రత్ ఎం.మంద్రూప్‌కర్ ఓ ప్రకటనలో వివరణ ఇచ్చారు. 2019లో ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యానాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు.

కథువా హత్యాచార నిందితుడిని బాల నేరస్తుడిగా పరిగణించొద్దు: సుప్రీం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో: జమ్ముకాశ్మీర్‌లోని కథువాలో ఎనిమిదేళ్ల బాలికపై సామూహిక అత్యాచారం, హత్య కేసులో నిందితుడు శుభమ్ సంగ్రాను వయోజనుడిగానే విచారించాలని, బాలనేరస్తుడిగా పరిగణించవద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. జమ్ముకాశ్మీర్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై జమ్ముకాశ్మీర్ దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం సుప్రీం కోర్టు ధర్మాసనం విచారించింది. ఈ ఘటన జరిగినప్పుడు సంగ్రాకు 18 ఏళ్లు నిండినట్లు వైద్యపరమైన ఆధారాలు స్పష్టం చేశాయని, మరే ఇతర చట్టబద్ధమైన ఆధారాలు లేనప్పుడు వైద్యపరమైన ఆధారాలనే సాక్ష్యంగా పరిగణిస్తామని ధర్మాసనం తెలిపింది. కథువా చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (సిజెఎం) జారీ చేసిన ఉత్తర్వులను, హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెడుతున్నట్లు పేర్కొంది. బాధితురాలు 2018 జనవరి 17న మరణించింది. ఈ కేసులో నిందితులను క్రైం బ్రాంచ్ అరెస్టు చేయడంతో బిజెపి - పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) ప్రభుత్వంలోని కొంతమంది మంత్రులతో సహా పలువురు నాయకులు, న్యాయవాదులు, జమ్ములోని కొన్ని సంఘాలు నిందితులకు మద్దతుగా నిలిచారు.

వార్మప్ మ్యాచ్‌లు ప్రారంభం

ఫిఫా ప్రపంచకప్

అర్జెంటీనా స్టార్ ఆటగాడు మెస్సీ

దోహా: మరో మూడు రోజుల్లో ఫిఫా ప్రపంచకప్ పోటీలు ప్రారంభం కానుండగా.. మెగా టోర్నీకి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్‌లు ఆడేందుకు సిద్ధమౌతున్నాయి. నవంబర్ 15న సెనెగల్, కజకిస్తాన్ జట్ల మధ్య యుఏఇ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌తో సన్నాహ పోటీలు ప్రారంభమయ్యాయి. 16న యుఏఇ-అర్జెంటీనా, ఒమన్-జర్మనీ, ఇరాన్-ట్యునీషియా, సౌదీ అరేబియా-క్రియేషియా, పోలండ్-చిలీ జట్లు స్నేహపూర్వక మ్యాచ్‌లు ఆడాయి. నేడు, రేపు కూడా ప్రాక్టీస్ మ్యాచ్‌ల అనంతరం 20నుంచి ఫిఫా ప్రపంచకప్ ప్రధాన టోర్నీ ప్రారంభం కానుంది. ఆదివారం ఆతిథ్య ఖతార్-ఈక్వెడార్ జట్ల మధ్య జరిగే తొలి మ్యాచ్‌తో ఫిఫా పోటీలు ప్రారంభమౌతాయి. సోమవారం రెండు మ్యాచ్‌లు జరగనుండగా.. మంగళవారం నుంచి ప్రతిరోజూ నాలుగేసి మ్యాచ్‌లు జరగనున్నాయి. 14, 15న సెమీఫైనల్ పోటీలు జరగనున్నాయి. డిసెంబర్ 18న ఫిఫా ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

నేటి ప్రాక్టీస్ మ్యాచ్‌లు..

మెక్సికో× స్వీడన్(మ.1.00గం॥, గిరోనా)
కెనడా×జపాన్(రా.7.10గం॥కు, యుఏఇ)
జోర్డాన్×స్పెయిన్(రా.9.30గం॥కు, అమన్)
ఇరాన్×కోస్టారికా(రా.7.30గం॥కు, బస్త్రా)
మొరాకో×జార్జియా(రా.9.30గం॥కు, షార్జా)
స్విట్జర్లాండ్×ఘనా(మ.3.30గం॥కు, అబుదాబి)

హార్దిక్ కెప్టెన్సీకి పరీక్ష..

రేపటినుంచి భారత్-న్యూజిలాండ్ టి20 సిరీస్

క్రైస్ట్‌చర్చ్: భారత్-న్యూజిలాండ్ జట్ల మధ్య శుక్రవారం నుంచి మూడు టి20ల సిరీస్ ప్రారంభం కానుంది. భారతజట్టుకు హార్దిక్ పాండ్యా, న్యూజిలాండ్ జట్టుకు కేన్ విలియమ్సన్ కెప్టెన్లుగా వ్యవహరించనున్నారు. వీరిద్దరూ బుధవారం వెల్లింగ్టన్ వీధుల్లో 'క్రొకొడైల్ బైక్'పై చక్కర్లు కొట్టారు. టీమిండియా జట్టు ఇప్పటికే న్యూజిలాండ్‌కు చేరుకుంది. వెల్లింగ్టన్‌లోని స్కై స్టేడియంలో మొదటి మ్యాచ్ జరగనుంది. దీంతో ఇరు దేశాల కెప్టెన్లు పాండ్యా, విలియమ్సన్ ట్రోఫీని ఆవిష్కరించారు.

గప్టిల్, బౌల్ట్ దూరం

ఇక న్యూజిలాండ్ సీనియర్ ప్లేయర్లు మార్టిన్ గప్టిల్, ట్రెంట్ బౌల్ట్‌లకు దూరమయ్యారు. న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు వీరిద్దరికీ విశ్రాంతినిచ్చింది. గప్టిల్ స్థానంలో ఫిన్ అలెన్, ట్రెంట్ బౌల్ట్ స్థానంలో పేసర్ అడమ్ మిల్నేకు అవకాశం దక్కింది.

షెడ్యూల్..

నవంబర్ 18 : తొలి టి20(వెల్లింగ్టన్)
నవంబర్ 20 : రెండో టి20(మౌంట్ మాంగనుయ్)
నవంబర్ 22 : మూడో టి20(నేపియర్)
(మ.12.00గం.లనుంచి, డిడి, స్టార్‌స్పోర్ట్స్‌లో)

'క్రొకొడైల్ బైక్'పై చక్కర్లు కొడుతున్న భారత్, న్యూజిలాండ్ జట్ల కెప్టెన్లు

'పోలవరాని'కి అన్ని అనుమతులు

- ఉమ్మడి అధ్యయనం, సర్వే ఉండదు
- వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి ప్రధాన డ్యామ్ పనులు పూర్తి చేస్తాం
- ఎపి జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్
- పిపిఎ సమావేశానికి హాజరైన ఎపి, తెలంగాణ అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పోలవరం జాతీయ ప్రాజెక్టుకు అన్నిరకాల అనుమతులు వచ్చాయని, ఉమ్మడి అధ్యయనం, సర్వే అంటూ ఏమీ ఉండవని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ స్పష్టంచేశారు. జాతీయ ప్రాజెక్టుకు అనుమతులు రావడం పిల్లచేష్టలు కాదన్నారు. బుధవారం హైదరాబాద్‌లో జరిగిన పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పిపిఎ) సిఇఒ చంద్రశేఖర్ అయ్యర్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఇరిగేషన్ అధికారులు హాజరయ్యారు. పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణలో ముంపు, ముంపు ప్రాంతాల్లో డ్రైనేజీ, ఇతర సమస్యలు, ఆర్అర్‌ప్యాకేజీ, తదితర అంశాలపై అధికారులు చర్చించారు.పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వచ్చే ముంపునకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం రాతపూర్వకంగా కొన్ని వివరాలు సమర్పించింది. బ్యాక్ వాటర్ కారణంగా 892 ఎకరాలు ముంపునకు గురవుతోందని, స్థానిక ప్రవాహాలు, డ్రైనేజీ తదితరాల కారణంగా ముప్పు పొంచి ఉందని పేర్కొంది. పోలవరం డెడ్ స్టోరేజ్ నుంచి నీటిని తరలించేలా ఎపి ప్రభుత్వం అనుమతుల్లేకుండా ఎత్తిపోతల పథకాలు చేపట్టిందని పేర్కొంది. రానున్న వర్కింగ్ సీజన్‌లో పోలవరం ప్రాజెక్టు పనుల లక్ష్యాలు, వనరులపై ప్రణాళిక సిద్ధం చేసి ఆమోదించినట్లు ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు. ప్రధాన డ్యామ్‌కు సంబంధించిన పనుల ప్రారంభం కోసం డయాఫ్రమ్ వాల్ పరిస్థితిని పరీక్షిస్తామని, ప్రధాన డ్యామ్ గ్యాప్ పనులను 2023 డిసెంబరు నాటికి పూర్తి చేస్తామని చెప్పారు.తెలంగాణ ప్రతిపాదించిన ఉమ్మడి సర్వే ప్రతిపాదనపై ఈ సమావేశంలో ఎపి తీవ్రంగా స్పందించింది. నచ్చినట్లు నివేదికలు వచ్చే వరకు అధ్యయనం చేయాలా? అని శశిభూషణ్ ప్రశ్నించారు. అన్ని రాష్ట్రాలతో చర్చించి ఏకాభిప్రాయానికి రావాలని సుప్రీంకోర్టు తెలిపిందని.. అయితే ఇప్పటివరకు జరిగిన రెండు సమావేశాల్లో ఎలాంటి ఫలితం లేదన్నారు. ఏకాభిప్రాయం కోసం త్వరలోనే కేంద్ర జలశక్తి శాఖ మంత్రి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రుల సమావేశం జరుగుతుందన్నారు. రెండో దశ భూసేకరణలో మరో 30 నుంచి 40 వేల ఎకరాలు సేకరించాల్సి ఉందని... ఇందుకోసం షెడ్యూల్ సిద్ధం చేసి ప్రక్రియ పూర్తి చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఎపి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇఎన్‌సి నారాయణరెడ్డి, తెలంగాణ నీటిపారుదలశాఖ ఈఎన్‌సి మురళీధర్, సిఇ మోహన్ కుమార్, ఇఇ సుబ్రమణ్య ప్రసాద్, కేంద్ర జలసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

టాప్‌లో సూర్యకుమార్

ఐసిసి టి20 ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: ఐసిసి తాజా టి20ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్ సత్తా చాటాడు. బుధవారం విడుదల చేసిన టి20 బ్యాటర్స్ జాబితాలో సూర్యకుమార్ మరోసారి అగ్రస్థానానికి ఎగబాకాడు. టి20 ప్రపంచకప్ సూపర్-12లో 5ఇన్నింగ్స్‌లో 3అర్ధసెంచరీలతో రాణించడంతో సూర్యకుమార్ ర్యాంక్ మెరుగైంది. 32ఏళ్ల సూర్యకుమార్ ప్రపంచకప్‌లో 59.75 యావరేట్, 189.68స్ట్రయిక్‌రేట్‌తో 239పరుగులు చేశాడు. మెగా టోర్నీలో భాగంగా సెమీఫైనల్‌కు ముందువరకు 869రేటింగ్ పాయింట్లతో కెరీర్ బెస్ట్‌లో నిలిచినా.. ఇంగ్లండ్‌పై 14పరుగులే చేయడంతో సూర్యకుమార్ పాయింట్ల సంఖ్య 859కు పడిపోయింది. అయినా అగ్రస్థానానికి మరోసారి చేరాడు. ఇక పాకిస్తాన్ ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 836పాయింట్లతో రెండో స్థానంలో నిలువగా.. కెప్టెన్ బాబర్ ఆజం 778పాయింట్లతో మూడో స్థానంలో నిలిచాడు. ఇక డ్వెన్ కాన్వే(న్యూజిలాండ్), మార్క్రమ్(దక్షిణాఫ్రికా) టాప్-5లో నిలిచారు. ఇక బౌలర్ల ర్యాంకింగ్స్ జాబితాలో ఆదిల్ రషీద్, సామ్ కరన్ టాప్-5లో చోటు దక్కించుకున్నారు. సెమీస్‌లో భారత్‌పై, ఫైనల్లో పాకిస్తాన్‌పై రాణించిన రషీద్ ఐదు స్థానాలు ఎగబాకి మూడో స్థానంలో నిలవగా.. ఆల్‌రౌండర్ సామ్ కరన్ రెండు స్థానాలు ఎగబాకి టాప్-5కి చేరుకున్నాడు. శ్రీలంక స్పిన్నర్ హసరంగా 704పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా.. ఆఫ్ఘనిస్తాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ రెండో స్థానంలో ఉన్నాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68